Construction
Design
Development
N.ARIF ALI
CHAIRMAN
RELIABLE INDIA CONSTRUCTIONS AND EARTH MOVERS
RELIABLE
INDIA CONSTRUCTIONS AND EARTH MOVERS
A tradition of superior quality
Home IS THE STARTING PLACE OF LOVE, HOPE & DREAMS
# Water Tank Road, Near Lic Office
Kadiri - 515591, Sathyasai District. AP.
Cell : 98854 04140, 80740 10854, 85004 25111
My new home is the home of my happiest dreams

Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

మంగళవారం, 06 ఆగస్టు 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 59 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

# సైన్యంచేతుల్లోకి బంగ్లాదేశ్

## ప్రధానిని రాజీనామా చేయాలన్న ఆర్మీ చీఫ్

- తప్పించుకుని ప్రవాసంలోకి వెళ్లిన ప్రధాని హసీనా
- బంగ్లా పరిణామాలతో భారత్ అప్రమత్తం
- సరిహద్దుల్లో బలగాల మొహరింపు
- ఢాకాకు విమాన, రైలు సర్వీసుల నిలిపివేత
- హసీనా ఇంటిని దోచేసిన ఆందోళనకారులు



ఢాకా,ఆగస్ట్5(సూర్య వాస్తవం): బంగ్లాదేశ్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలతో పరిస్థితి చేజారింది. దాంతో సైన్యం రంగంలో దిగింది. దేశం మొత్తం దాని నియంత్రణలోకి వచ్చింది. ఆర్మీ చీఫ్ వాకర్–ఉజ్–జమాన్ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. త్వరలో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. నిరసనకారులు హింసామార్గాన్ని విడనాడాలని పిలుపునిచ్చారు. దీనికి ముందు షేక్ హసీనాకు ఆర్మీ అల్టిమేటం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆమె పదవి నుంచి దిగిపోయేందుకు 45 నిమిషాల సమయం ఇచ్చినట్లు పలు వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలోనే రాజీనామా చేసి, సురక్షిత ప్రాంతానికి

మిగతా 2లో..

## భారత్ చేరుకున్న బంగ్లా మాజీ ప్రధాని హసీనా

హసీనాకు రక్షణపై ప్రధాని మోడీ అత్యవసర భేటీ
పరిస్థితులను వివరించిన విదేశాంగ మంత్రి జయశంకర్

న్యూఢిల్లీ,ఆగస్ట్5(సూర్య వాస్తవం): బంగ్లాదేశ్‌లో అల్లర్ల కారణంగా దేశం విడిచిపెట్టి భారత్ చేరుకున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాతో నేషనల్ సెక్యూరిటీ అడ్వయిజర్ అజిత్ దోవల్, భారత మిలటరీ సీనియర్ అధికారులు భేటీ అయ్యారు. హిండన్ ఎయిర్ బేస్‌లో ఉన్న ఆమెకు రక్షణ కల్పించే విషయమై ఆమెతో మాట్లాడారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్, భారత నిఘా ఏజెన్సీ సంస్థలు ఆమెను హిండన్ ఎయిర్ బేస్

మిగతా 2లో..



ముచ్చటగా మూడో సారి కేంద్రంలో కొలువు దీరిన మోడీ సర్కారు.. ముస్లిం 'అంశాలపై' ముప్పేట దాడికి మరో మారు రంగం సిద్ధం చేస్తోంది. ప్రతీ ఎన్నికల వేళ తన రాజకీయ లబ్ధికి 'మైనార్టీ'ల అస్తిత్వంపై వివాదాలు రెచ్చగొడుతున్న 'పరివార్ గణం' .. తాజాగా 'వక్ఫ్' అంశంపై రాద్ధాంతానికి కసరత్తులు ప్రారంభించింది. పరివార్ ఒత్తిడితో గత పార్లమెంటు చివరాఖరులో వక్ఫ్ అంశమై ప్రైవేటు బిల్లుపై..పెద్దల సభలో చర్చకు అనుమతించిన మోడీ సర్కారు.. మూడోసారి మళ్లీ అధికారంలోకి రావడంతో మైనార్టీ అంశాలపై దూకుడును మరింత పెంచింది.

# ముస్లింల 'వక్ఫ్'పై.. మోడీ సర్కార్ ముప్పేట దాడి...!?



## చట్ట సవరణకు బరితెగింపు..

### ప్రైవేటు బిల్లుపై క్యాబినేట్ చర్చ..

- 40 ప్రతిపాదనలతో ముసాయిదా..
- రానున్న సమావేశాల్లో కొత్త బిల్లు..
- భగ్గుమంటున్న ముస్లిం నేతలు
- పర్సనల్ లాబోర్డు మండిపాటు
- హైద్రాబాద్ ఎంపీ ఒవైసీ ఆగ్రహం
- దూకుడు తగ్గని కేంద్ర సర్కారు
- గప్ చుప్‌గా కూటమి పార్టీలు
- కొత్త బిల్లుకు కాంగ్రెస్ నో..
- ససేమిరా అంటున్న రాహుల్

ఎండీ.షఫీ అహ్మద్.. సూర్యవాస్తవం, ప్రత్యేక ప్రతినిధి. ఆంధ్రా, తెలంగాణ.

'పరివార్ ' దర్శకత్వంలో ఈ మారు మోడీ సర్కారు పటిష్టమైన 'వక్ఫ్' చట్టానికి తూట్లు పడేలా చట్ట సవరణకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. 40కు పైగా సవరణలతో 'వక్ఫ్' చట్టంలో సమూల మార్పునకు.. శ్రీకారం చుడుతూ కేంద్ర క్యాబినేట్ ఇటీవలి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో.. రానున్న రోజుల్లో 'వక్ఫ్ యాక్ట్ ' పై మోడీ మార్కు ఎఫెక్టు.. దేశ రాజకీయ అవనికపై వివిధ కోణాల్లో ప్రస్ఫుటం కానుంది. ముస్లిం మైనార్టీల అంశాల చుట్టే.. ఢిల్లీ పీఠం కథ తరుచూ అల్లే సంఘ్ దర్శకత్వంలోనే మోడీషా ద్వయం,. ఈ మారు 'మహారాష్ట్ర' తరహా పలు పెద్ద రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు సమీపిస్తుండటంతో .. పకబ్బందీగానే 'వక్ఫ్' స్క్రిప్ట్ అమలుకు పదును పెట్టారు. వందల ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన దేశీయ వక్ఫ్ చట్టం.. 1995 ప్రాంతంలో, అప్పటి ప్రధాని పి.వి.నర్సింహారావు హయాంలో పలు పకడ్బందీ సవరణలకు తొలిసారి వేదికైంది. ఆపై సమగ్రంగా రూపుదిద్దుకున్న వక్ఫ్ చట్టానికి తూట్లు పడేలా మోడీ సర్కారు.. తాజాగా సరికొత్త సరవణలను ప్రతిపాదిస్తోంది. కేంద్రం తేనున్న సవరణల ప్రతిపాదనలు, దేశ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేకెత్తిస్తున్నాయి.

మిగతా 2లో..

## వ్యవస్థలను ఆటబొమ్మలుగా మార్చిన గత ప్రభుత్వం

గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం
కలెక్టర్లు ప్రభుత్వ ప్రాధాన్యలతో ముందుకు వెళ్లాలి
కలెక్టర్ల సదస్సులో డిప్యూటి సిఎ పవన్ కళ్యాణ్

అమరావతి,ఆగస్ట్5(సూర్య వాస్తవం): బలోపేతమైన వ్యవస్థలను గత ప్రభుత్వం ఆటబొమ్మలాగా మార్చుకుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విమర్శలు గుప్పించారు. పరిపాలన ఎలా ఉండకూడదో గత ఐదేళ్ల పాలనలో చూశామని, జగన్ ప్రభుత్వ పాలనలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నామని, వ్యవస్థను బతికించాలంటే అన్ని తట్టుకొని ఆత్మస్థైర్యంతో నిలబడ్డామని వివరించారు. కలెక్టర్ల సదస్సులో పవన్ ప్రసంగించారు. ప్రజలు ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకానికి ప్రజాప్రతినిధులు న్యాయం చేయాలన్నారు. ప్రజలకు పాలకులు జవాబుదారీగా ఉండాలని పవన్ కళ్యాణ్ సూచించారు. గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ఒకే రోజు ఎపిలో 13, 326 గ్రామ పంచాయతీలను ఉపాధి హామీ గ్రామ సభలు నిర్వహిస్తున్నామని వివరించారు. పైలెట్ ప్రాజెక్టుగా తొలుతగా పిఠాపురం నియోజకవర్గంలో చేపడుతామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మంత్రివర్గం కూర్పునకు ముందు అందరూ పవన్ కళ్యాణ్‌కు హోంశాఖ కేటాయిస్తారంటూ

మిగతా 2లో..

# ఐదేళ్ల విధ్వంస పాలన

## ఐదేళ్ల విధ్వంసం నుంచి అభివృద్ధివైపు అడుగులు

- అందరం కలిసి నడిస్తేనే సాధ్యం
- లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు నడవాలి
- మంచి నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్తు తరాలకు మేలు
- పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం
- వినూత్న ఆలోచనలతో కలెక్టర్లు ముందుకు రావాలి
- కలెక్టర్ల సదస్సు చరిత్ర తిరగ రాయబోతోంది
- ప్రభుత్వంపై దుష్ప్రచారాలు తిప్పికొట్టండి
- అసత్యాలపై దీటుగా సమాధానం ఇవ్వండి
- కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు సూచన
- రూ.3183కోట్ల కేంద్ర నిధులు దారిమళ్లింపు
- రాష్ట్రం ఇవ్వాల్సిన గ్రాంట్ రూ.1603కోట్లు ఎగనామం
- గత ప్రభుత్వ హయాంలో రేషన్ అక్రమాలు
- డోర్‌డెలివరీ పేరుతో భారీదోపిడీ
- జగన్ ప్రభుత్వ తీరును ఎండగట్టిన సిఎం చంద్రబాబు





అమరావతి,ఆగస్ట్5(సూర్య వాస్తవం): గత ప్రభుత్వ ఐదేళ్ల విధ్వంస పాలనతో అందరూ నష్టపోయారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. బ్రాండ్ ఏపీని దెబ్బతీసేలా గత ఐదేళ్ల పాలన సాగింది. ఒకప్పుడు ఆంధ్రా అధికారులంటే దిల్లీలో ఒక గౌరవం ఉండేది. ఇప్పుడు చులకన భావం కలిగే పరిస్థితిని తీసుకొచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి అధికారులంతా అంకితం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. లక్ష్యాలకు అనుగుణంగా అధికారులంతా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. వెలగపూడి సచివాలయంలో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడారు. మనం తీసుకునే నిర్ణయాల వల్ల వ్యవస్థలే మారే పరిస్థితి ఉంటుంది. మంచి నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుంది. మనమంతా కష్టపడితే 2047 నాటికి ప్రపంచంలోనే మనం నంబర్ వన్‌గా ఉంటాం. ఈ కలెక్టర్ల సదస్సు చరిత్ర తిరగరాయబోతోంది. ప్రజావేదికలో ఆనాటి సీఎం కలెక్టర్ల సదస్సు పెట్టి కూలగొట్టేశారు. విధ్వంసంతో పాటు పనిచేసే అధికారులను పక్కనబెట్టారు.. బ్లాక్ మెయిల్ చేశారు. పేదరిక నిర్మూలనకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన 'పేదల సేవలో' కార్యక్రమంలో అధికారులు పాల్గొని ప్రజలతో మమేం కావాలని దిశానిర్దేశర చేశారు. పేదరిక నిర్మూలనకు వినూత్న ఆలోచనలతో కలెక్టర్లు ముందుకు రావాలన్నారు.

మిగతా 3లో..

## డెత్‌సెంటర్లుగా ఢిల్లీ కోచింగ్ సెంటర్లు

ముగ్గురు విద్యార్థుల దుర్మరణం ఘటనపై విచారణ
కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వాలకు సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ,ఆగస్ట్5(సూర్య వాస్తవం): దేశ రాజధాని దిల్లీలో ఓ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్‌లోకి వరద పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటన సంచలనంగా మారింది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించిన సుప్రీం కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. దీనిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన న్యాయస్థానం.. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రం, దిల్లీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది.

మిగతా 3లో..

## స్కిల్‌కేసులో బాబు బెయిల్ పిటిషన్ రద్దు కేసు..

వాయిదావేసిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ,ఆగస్ట్5(సూర్య వాస్తవం): స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ సుప్రీంకోర్టులో మరోసారి వాయిదా పడింది. చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలంటూ ఏపీ సీఐడీ పిటిషన్ దాఖలు చేయగా... సోమవారం విచారణకు వచ్చింది. అయితే ప్రభుత్వం తరపు న్యాయవాది మారినట్లు కోర్టుకు న్యాయవాదులు తెలియజేశారు. ప్రభుత్వం నుంచి తగిన సూచనలు తీసుకోవాల్సి

మిగతా 3లో..

# సైన్యంచేతుల్లోకి బంగ్లాదేశ్



మొదటిపేజీ తరువాయి..

వెళ్లిపోయినట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. త్రిపుర రాజధాని అగర్తలకు హసీనా చేరుకున్నారని తెలుస్తుంది. అక్కడి నుంచి లండన్‌కు వెళ్లనున్నారని సమాచారం. ఈ పరిణామాల వేళ.. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజీద్ వాజెద్ జాయ్ ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టారు. అధికారాన్ని చేజిక్కించుకోవాలని యత్నించే ప్రతిఒక్కరిని అడ్డుకోవాలని సైన్యాన్ని కోరారు. ప్రజలను, ఈ దేశాన్ని సురక్షితంగా ఉంచడం మీ బాధ్యత. ఎన్నిక కాని ప్రభుత్వం అధికారంలో కూర్చోవడానికి ఒక్క నిమిషం కూడా అనుమతించొద్దు. ప్రధానిని గద్దె దించితే మనం సాధించిన అభివృద్ధి అంతా మట్టిలో పోసినట్టవుతుంది. తిరిగిమళ్లీ పుంజుకోలేదు. మనం అలాంటి పరిస్థితిని కోరుకోం అని ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టారు. ఆయన ప్రధానికి ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ అడ్వైజర్‌గా పనిచేస్తున్నారు. బంగ్లాదేశ్ లో రిజర్వేషన్ ఆందోళన పతాక స్థాయికి చేరుకోవడం, ప్రధాని షేక్ హసీనా అధికార నివాసంపై ఉవ్వెత్తున ఆందోళనకారులు దాడి చేయడం, దీనికి కొద్ది క్షణాలకు ముందే ఆమె తన పదవికి రాజీనామా చేసి సి-130 ఆర్మీ ఎయిర్‌క్రాఫ్ట్‌లో దేశం విడిచిపెట్టడం వంటి పరిణామాలు శరవేగంగా చోటుచేసుకున్న క్రమంలో ఆర్మీ చీఫ్ వాకరుజ్జమాన్ దేశంలో సైనికపాలన ప్రకటించారు. విపక్ష పార్టీలతో సంప్రదించి దేశంలో మధ్యంతర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. మరి కాసేపట్లోనే అధ్యక్షుడు మహ్మద్ షహబుద్దీన్‌ను కలుసుకోనట్టు తెలిపారు. ప్రజలంతా హింసకు దూరంగా ఉండాలని టీవీలో దేశ ప్రజలను ఉద్దేశించి పిలుపునిచ్చారు. బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్‌గా జూన్ 23న వాకరుజ్జమాన్ (58) బాధ్యతలు చేపట్టారు. మూడేళ్ల పాటు పదవీకాలంలో ఉంటారు. ఢంకాలో 1966లో ఆయన జన్మించారు. జనరల్ మహమ్మద్ ముస్తఫిజుర్ రెహ్మాన్ కుమార్తెను వివాహమాడారు. ముస్తఫిజుర్ రెహ్మాన్ 1997 నుంచి 2000 వరకూ ఆర్మీ చీఫ్‌గా పనిచేశారు. వాకరుజ్జమాన్ డిఫెన్స్ స్టడీస్‌లో మాస్టర్ డిగ్రీ చేశారు. నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ బంగ్లాదేశ్ పూర్వవిద్యార్థి కూడా. లండన్ కింగ్స్ కాలేజీ డిఫెన్స్ స్టడీస్‌లో ఎంఏ చేశారు. దేశ ఆర్మీ చీఫ్‌గా పగ్గాలు చేపట్టానికి ముందు ఆరు నెలలు చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్‌గా పనిచేశారు. మూడు దశాబ్దాల కెరీర్‌లో ఆయన షేక్ హసీనాతో సన్నిహితంగా పనిచేశారు. పీఎంఓ కింద పనిచేసే ఆర్మ్డ్ ఫోర్సెస్ డివిజన్‌కు ప్రిన్సిపల్ స్టాఫ్ ఆఫీసర్‌గా కూడా ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అంశం బంగ్లాదేశ్ లో తీవ్ర అల్లర్లకు కారణమైంది. ఇప్పటికే ఆ దేశంలో వందల సంఖ్యలో నిరసనకారులు మృతి చెందారు. ఆదివారం ఒక్క రోజే పోలీసులు జరిపిన కాల్పుల్లో 100 మంది నిరసనకారులు చనిపోయారు. దీంతో ఆందోళనలు మరింత తీవ్రమయ్యాయి. షేక్ హసీనా రాజీనామా చేయాలని నిరసనకారులు పిలుపునిచ్చారు.

దేశం అట్టుడుకుతున్న వేళ.. సోమవారం మధ్యాహ్నం ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా సమర్పించారు. అనంతరం రక్షణ నిమిత్తం ఆమె సీ-130 మిలటరీ విమానంలో భారత్‌కి పయనమయ్యారు. ఇకపోతే బంగ్లాదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా గాడితప్పాయి. ప్రధాన మంత్రి అధికారిక నివాసంలో భారీ దోపిడీ జరిగింది. గత నెల రోజులుగా దేశ వ్యాప్తంగా జరుగుతున్న అల్లర్ల వేళ ప్రధాని హసీనా రాజీనామా చేసి దేశం విడిచి భారత్‌కు పారిపోయిన సంగతి తెలిసిందే. దీంతో వేలాది మంది నిరసన కారులు ప్రధాని ఇంటిని ముట్టడించారు. ప్రధాన ద్వారం గేట్లు దూకి వందల మంది ప్రధాని నివాసపు కాంపౌండ్ లోకి ప్రవేశించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. ఇంట్లోకి చొరబడి లోపల మొత్తం లూటీ చేశారు. ఎన్నో రకాల వస్తువులను ఎత్తుకెళ్లారు. విలువైన ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. ప్రధాని నివాసంలో ఉన్న చికెన్, చేపలు, కూరగాయలను కూడా వదలకుండా మొత్తం ఎత్తుకుపోయారు. చాలా మంది విలువైన వస్తువులు తీసుకెళ్తున్నట్లుగా వీడియోలు వైరల్ అయ్యాయి. కాగా పొరుగుదేశంలో ఉద్రికత్తల నడుమ భారత్ కూడా అప్రమత్తం అయింది. షేక్ హసీనా భారత్‌కి వస్తున్నారని తెలుసుకున్న నిరసనకారులు మన దేశంలోకి ప్రవేశించే ప్రమాదం ఉండటంతో భారత్- బంగ్లా సరిహద్దులో బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ హైఅలర్ట్ ప్రకటించింది. దాదాపు 4,096 కిలోమీటర్ల మేర ఉన్న భారత్- బంగ్లా సరిహద్దులో అదనపు బలగాలను వెంటనే మోహరించాలని బీఎస్ఎఫ్ అధికారులను ఆదేశించింది. అందరూ కమాండర్లు బార్డర్లోనే ఉండాలని సూచించింది. బంగ్లాదేశ్‌లో హింస పెచ్చుమీరుతున్న వేళ, సైన్యం ప్రభుత్వ బాధ్యతలు చేపట్టడంతో నిరసనకారులు భారత్‌లోకి వచ్చే అవకాశం ఉందని అందుకే ఈ చర్యలు చేపట్టినట్లు బీఎస్ఎఫ్ తెలిపింది. ఎలాంటి పరిస్థితులైనా తట్టుకునేందుకు సైన్యం సిద్ధంగా ఉందని బీఎస్ఎఫ్ స్పష్టం చేసింది. ఈ క్రమంలో కూచ్‌బెహార్, పెట్రాపోల్ సరిహద్దుల్లో భద్రత భారీగా పెంచారు. పరిస్థితులను సమీక్షించేందుకు బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ దల్జీత్ సింగ్ చౌదరి పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాకు చేరుకున్నారు. ఓ వైపు బంగ్లాదేశ్‌లో నిరసనలు జరుగుతుండగా.. ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల వ్యవహారం చర్చనీయాంశం అయింది. ఉద్యోగులంతా తమ జేబులకు నల్లటి వస్త్రాలను చుట్టుకుని ఆఫీసులకు వచ్చారు. అయితే ఇది బంగ్లాదేశ్‌లో జరిగిన హింసాకాండకు వ్యతిరేకంగా నిరసన తెలపడానికా లేదా నిరసనలకు మద్దతు తెలపడానికా అనేది స్పష్టంగా తెలియరాలేదు. బంగ్లాదేశ్ పరిణామాల నేపథ్యంలో భారత్ నుంచి బంగ్లాదేశ్ వెళ్ళే ఎయిర్ ఇండియా విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్లుఎయిర్ ఇండియా ప్రకటించింది. ప్రయాణికులు సహకరించాలని కోరింది.

## భారత్ చేరుకున్న బంగ్లా మాజీ ప్రధాని హసీనా

మొదటిపేజీ తరువాయి..

నుంచి మరింత సురక్షిత ప్రాంతానికి తరలించాలని నిర్ణయించాయి. షేక్ హసీనా ఆశ్రయం కోరుతూ భారత్‌కు రావడంతో భారత విదేశాంగ మంత్రి ఎస్ జయశంకర్ ప్రధాని మోదీని కలిశారు. బంగ్లాదేశ్‌లో తాజా పరిస్థితులను ప్రధానికి ఆయన వివరించారు. అయితే.. షేక్ హసీనాను భారత ప్రధాని మోదీ కలిసి మాట్లాడతారో, లేదో ప్రస్తుతానికైతే స్పష్టత లేదు. షేక్ హసీనా భారత్‌కు



రావడంతో విపక్ష నేత రాహుల్ గాంధీ విదేశాంగ మంత్రి జయశంకర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రధాని మోదీ నివాసంలో షేక్ హసీనా భద్రతకు సంబంధించి కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి జయశంకర్, అజిత్ దోవల్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రధానితో పాటు ఉన్నారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి సోమవారమే ప్రత్యేక విమానంలో ఢిల్లీలోని హిండన్ ఎయిర్‌బేస్‌కు చేరుకున్నారు.

ఈ క్రమంలో బంగ్లాదేశ్‌లోని ప్రస్తుత పరిస్థితిని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ప్రధాని మోదీకి వివరించారు. బంగ్లాదేశ్‌లోని అశాంతి భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో అస్థిరతకు దారితీస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ దేశంలో అస్థిరత భారత్‌లోని పలు ప్రాంతాలపై ప్రభావం చూపుతుందని మాజీ విదేశాంగ కార్యదర్శి హర్ష్ వర్ధన్ ష్రింగ్లా హెచ్చరించారు. బంగ్లాదేశ్ ప్రయోజనాలను రక్షించడానికి అన్ని పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. ఇక బంగ్లాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నది. బంగ్లాదేశ్‌కు వెళ్లే అన్ని రైళ్లను రద్దు చేసినట్లు భారతీయ రైల్వే అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు. బంగ్లాదేశ్ పరిణామాల నేపథ్యంలో భారత్ నుంచి బంగ్లాదేశ్ వెళ్ళే ఎయిర్ ఇండియా విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్లుఎయిర్ ఇండియా ప్రకటించింది. ప్రయాణికులు సహకరించాలని కోరింది. బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తత పరిస్థితులు ఉండటంతో అక్కడి భారతీయ జీవిత బీమా సంస్థ తమ కార్యాలయాలను మూసేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. ఆగస్టు 7 వరకు తమ కార్యాలయాలు మూసేస్తున్నట్లు వెల్లడించింది. కాగా.. బంగ్లా ప్రభుత్వం సోమవారం నుంచి ఆగస్టు 7 వరకు దేశవ్యాప్త కర్ఫ్యూ విధించిన విషయం తెలిసిందే. రాజీనామా అనంతరం భారత్‌కి వచ్చిన షేక్ హసీనాకు కేంద్ర ప్రభుత్వం షాకిచ్చినట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు తాత్కాలికంగా సహాయం, రక్షణ కల్పించేందుకు భారత్ సిద్ధంగా ఉంది. కానీ షేక్ హసీనాకు పూర్తి స్థాయిలో ఇక్కడే ఆశ్రయం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరాకరించినట్లు సమాచారం. నరేంద్ర మోదీ ప్రభుత్వం హసీనాకు రక్షణ కల్పించి, ఆశ్రయం ఇచ్చేందుకు సిద్ధంగా లేదని జాతీయ మీడియా సంస్థల్లో కథనాలు వస్తున్నాయి. దాంతో షేక్ హసీనా భారత్ నుంచి యూరప్ దేశాలకు వెళ్లున్నారట. ఆమె ఫిన్లాండ్ లేక స్విట్జర్లాండ్‌కి వెళ్తారని వార్తలు వెలువడుతున్నాయి. బంగ్లాదేశ్‌లో పరిస్థితులు అదుపు తప్పడంతో బంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతంలో మేఘాలయ నైట్ కర్ఫ్యూ విధించింది. యూకే నుంచి అనుమతి వచ్చాక భారత్ నుంచి షేక్ హసీనా అక్కడికి వెళ్లి తలదాచుకోనున్నట్లు సమాచారం. బంగ్లాదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగాల్లో స్వాతంత్ర్య సమరయోధుల వారసుల కోటా రిజర్వేషన్లకు వ్యతిరేకంగా అక్కడి విద్యార్థులు చేస్తున్న ఆందోళనలు తీవ్ర ఉద్రిక్తంగా మారాయి. ఈ కోటాను పూర్తిగా రద్దు చేయాలనే డిమాండ్?తో విద్యార్థుల చేస్తున్న ఆందోళనలు హింసాత్మకంగా మారి ఇప్పటివరకూ 300 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. దేశ ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా చేసి దేశం విడిచి వెళ్లిపోయిన పరిస్థితులొచ్చాయి. బంగ్లాదేశ్‌లో పాలన పూర్తిగా సైన్యం చేతుల్లోకి వెళ్లిపోయింది.

# ముస్లింల 'వక్ఫ్'పై.. మోడీ సర్కార్ ముప్పేట దాడి...!?

మొదటిపేజీ తరువాయి..

**మూడో ఎఫెక్ట్ వక్ఫ్ ఉనికికి ముప్పు:**
2013 ప్రధాని మన్మోహన్ హయాం నాటి స్వల్ప.. ఎమెండ్‌మెంట్‌లతో పోలిస్తే .., మోడోసారి మోడీ హయాంలో వక్ఫ్ చట్టం రూపు రేఖలు సమూలంగా మారి పోనున్నాయి. మోడీషా మహత్తుతో కొత్త చట్టం కర్యారూపం దాలిస్తే.. వందల ఏళ్లుగా చెక్కుచెదరని 'వక్ఫ్' స్వరూపం చిందర వందర అయ్యే అవకాశాలు బలంగా కానవస్తున్నాయి. హైద్రాబాద్ ఎంపీ అసదొద్దీన్ ఓవైసీ సహా .. పలువురు జాతీయ స్థాయి ముస్లిం నేతలు ఈ చట్టంలో తాజా సవరణలపై మండి పడుతున్నారు. వక్ఫ్ అంశపై పార్లమెంటులో ధైర్యాంగా చర్చిండానికి వెనుకంజ వేసిన మోడీ సర్కార్.. దొడ్డిదారిన క్యాబినేట్ ఆమోదంతో .. వక్ఫ్‌పై చీకటి దాడికి తెగ బడుతుందని విమర్శించారు. ఇది భారతీయ సెక్కులర్ వ్యవస్థపై అమానుష దాడి అని ఒవైసీ మండిపడ్డారు. ప్రజాస్వామ్యం పట్ల ఏమాత్రం గౌరవం లేని ఎన్డీఏ సర్కారు..మత సామరస్యాన్ని కాపాడే బదులు మత స్వేచ్ఛ హరించి.. లౌకిక పునాదులను కాలరాస్తుందని ఒవైసీ నిరసన వ్యక్తం చేశారు.

**ముస్లిం పర్సనల్ లాబోర్డు ఆగ్రహం:-**
జాతీయ ముస్లిం పర్సపన్ లా బోర్డు అధ్యక్షులు మౌలానా యి.క్యూ. ఇలియాజ్ వక్ఫ్ చట్టంలో ఇసుమంత మార్పును సైతం ఆమోదించేది లేదని.. కేంద్ర సర్కారు నిర్ణయంపై తాజాగా నిప్పులు చెరిగారు. ఈ అంశమై అత్యవసర సమావేశం నిర్వహించిన పర్సనల్ లా బోర్డు..తదుపరి పరిణాలపై వివిధ కోణాల్లో చర్చించింది. వక్ఫ్ చట్టంలో మార్పులను సహించేది లేదని.. సర్కారు వైఖరిని ఎండగడుతూ ప్రజాస్వామ్య యుతంగా కార్యచరణ చేపట్టాలని నిర్ణయించింది. వక్ఫ్‌ను మార్చే అధికారం ఎవ్వరికీ లేదని.. ఏ ప్రభుత్వం కూడా వక్ఫ్ వ్యవహారాల్లో జోక్యం చేసుకోజాలదని దేశ వ్యాప్తంగా ముస్లిం సంఘాలు.. వాటి ప్రతినిధులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. వక్ఫ్ చట్టంలో మార్పులను జాతీయ కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇండియా కూటమిలోని ప్రధాన పార్టీలు సైతం నిరసన గళం ఆరంభించాయి. విపక్ష నేత రాహుల్ గాంధీ.. వక్ఫ్ సవరణల విషయమై పార్లమెంటులో చర్చజరగాలని డిమాండ్ చేశారు. మోడీ సర్కారు...వక్ఫ్ సవరణ యోచనను కూటమి భాగస్వామ్య పార్టీలు నిశితంగా గమనిస్తున్నాయి. ఇటీవల కూటమిలో చేరిన జాతీయ తెలుగుదేశం పార్టీ..కాని అంతకు ముందే అదృశ్య సంబంధాలతో అంటకాగిన వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాలు పెదవి విప్పడం లేదు.

**ముస్లిం పర్సనల్ లా బోర్డు వినతి:**
ఏళ్లుగా సురక్షితంగా ఉన్న వక్ఫ్ యాక్ట్ లో కేంద్ర ప్రభుత్వ జోక్యాన్ని పర్సనల్ లా బోర్డు తీవ్రంగా వ్యతిరేకిస్తూ తదుపరి కార్యాచారణకు సమా యత్తం అవు తోంది. వక్ఫ్ లో కేంద్రం అనవసర జోక్యం చేసు కుంటుందని, ఎన్డీఏ మిత్రపక్షాలు సహా ఇండియా కూటమి ఈ విషయమై ముస్లిం సామాజిక వర్గానికి బాసటగా నిలిచి.. మోడీ సర్కారు దురుద్దేశాన్ని నిలువరించాలని బోర్డు అత్యవసర సమావేశం విజ్ఞప్తి చేసింది.. సమావేశం వివరాలను సోమవారం ఢిల్లీలో మీడియాకు వివరించిన బోర్డు ప్రతినిధి డాక్టర్. ఎస్.క్యూ.ఎస్. ఇలియజ్ మోడీ సర్కారు నిర్ణయాన్ని తనదైన శైలిలో తూర్పారబట్టారు. వక్ఫ్ ఆస్తులు, వక్ఫ్ చట్టం, భారత రాజ్యాం గం, 1937 నాటి షరీయత్ అప్లికేషన్ యాక్ట్ పరిరక్షించ బడుతున్నా యన్నారు. అటువంటి బోర్డు, ఆస్తుల , స్వభావాన్ని, స్థితిని,హోదాని మార్చే ఎలాంటి సవరణలను అంగీకరించ బోమని స్పష్టం చేశారు. ముస్లిం సామాజిక వర్గం కూడా అందుకు ఏమాత్రం సుముఖంగా లేదని.. దేశవ్యాప్తంగా ప్రజా స్వామ్య యుతంగా ఉద్యమం చేపడతారని ఆయన హెచ్చరించారు. మరో వైపు.. ముస్లిం ప్రజా సంఘాలు, వివిధ జమాతులు మోడీ సర్కారు యోచనను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కార్యచరణకు సమాయత్తం అవు తున్నాయి.

**'వక్ఫ్' సవరణపై సర్కారు ఉదుం పట్టు:-**
వక్ఫ్ సవరణ విషయమై మోడీ సర్కారు.. ఏమాత్రం వెనక్కు తగ్గేలా లేదు. గత పార్లమెంటు లో వక్ఫ్ విషయమై ప్రయివేటు బిల్లును తెరపైకి తెచ్చి.. మార్పుల విషయమై బలమైన సంకేతాలు ఇచ్చినా దేశవ్యాప్తంగా ముస్లిం సమాజం ఈ తతంగం వెనుక దాగి ఉన్న రహస్య కుట్రను పసిగట్ట లేక పోయింది. కీలకమైన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లోనూ మోడీకి వత్తాసు పలుకుతున్న ఎన్డీఏ కూటమి పార్టీ లతోను.. దాని రహస్య మిత్రులతోనూ అంట కాగుతూ ముందుచూపు లేకుండా వ్యవ హరించారు. మోడీ సర్కారు ఇప్పుడున్న వాస్తవ పరిస్థితుల నేపథ్యంలో.. దక్షిణాది రాష్ట్రల ఫలితాలే మోడీ మూడో విడత రాకడకు చుక్కానిగా పనిచేశాయి. ఉత్తరాదిలో వన్నె తగ్గిన మోడీ ప్రభ.. దక్షిణాదిలో.., అస్మదీయ ఓటు బ్యాంకుతోనే మూడో మారు అందలం ఎక్కింది. దక్షిణాది మైనార్టీ ఓటు బ్యాంకు అనాలోచిత నిర్ణయాలే 'వక్ఫ్' ఉనికికి ఏకుకు మేకయ్యాయి..

**'వక్ఫ్' అధికారాలకు కత్తెర:-** వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణల దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. అందుకు ఈ మారు పార్లమెంటు సమావేశాల్లో బిల్లు తేవాలనే పట్టుదలతో ఉంది. ఆ మేరకు బోర్డు అధికారాలను తగ్గించే దిశా ప్రణాలికలు సిద్ధం చేస్తోంది.

**సవరణల సారాంశం ఏమిటి:-**
ఈ బిల్లు ప్రకారం ఏదైనా ఆస్తిని వక్ఫ్ బోర్డు స్వంత ఆస్తిగా పిలవడానికి తగిన ఆధారాలు చూపించాల్సి ఉంటుంది. బోర్డు అంతటా మరింత పారదర్శక ప్రక్రియను నిర్ధారించడానికి బిల్లు తప్పనిసరి అని కొందరు భావిస్తోంటే.. మరి కొందరు తమ అధి కారాలకు గండి పడు తుందని వ్యతి రేకిస్తున్నారు. కానీ ఈ రెండు వాదనలను కేంద్రం పట్టించుకోవడం లేదు.. తన పనిలో తాను నిమగ్నమై ముందుకు సాగుతుంది.. కొత్త బిల్లు ఉనికిలోకి వస్తే.. దీని ప్రకారం బోర్డు అధికారాలను తగ్గించవచ్చు.ఈ బిల్లు ప్రకారం ఏదైనా ఆస్తిని స్వంత ఆస్తిగా పిలవడానికి దాని 'నియంత్రిత' అధికా రాలను తగ్గించవచ్చు. మహిళల ప్రాతినిధ్యాన్ని కూడా నిర్ధారించవచ్చు. ఈ బిల్లుకు శుక్రవారం కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని సంబంధిత వర్గాల నుంచి సమాచారం. ఈ బిల్లు చట్టంలోని కొన్ని సెక్షన్లను రద్దు చేయాలని ప్రతిపాదించింది. దీని ప్రధాన లక్ష్యం వక్ఫ్ బోర్డుల ఏకపక్ష అధికారాలను తగ్గించడం.

**బోర్డు ఉద్యోగుల్లోనూ కోత:-** ఈ చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం బోర్డు అధికారులు, ఉద్యో గులను చాలా వరకు తగ్గించాలనుకుంటోంది. బోర్డు అంతటా మరింత పారదర్శక ప్రక్రియను అమలు పర్చనుంది. బోర్డులో మహిళలకు ప్రాతినిధ్యం కల్పిం చేందుకు, వక్ఫ్ బోర్డుల నిర్మాణం, పనితీరులో మార్పులు చేసేందుకు సెక్షన్ 9, సెక్షన్ 14లను సవరించే యోచనలో ఉంది.

**వివాదాలకు శాశ్వత పరిష్కారం:-** వక్ఫ్ భూముల సంబంధిత వివాదాలను పరిష్క రించడానికి, వక్ఫ్ బోర్డులు క్లైయిమ్ చేసిన ఆస్తులపై క్లారిటీ వచ్చేందుకు ఈ సవరణ ఉపయోగపడుతుందని కొందరు అంటున్నారు. వక్ఫ్ ఆస్తుల పర్య వేక్షణలో మేజిస్ట్రేట్‌లు పాల్గొనవచ్చు. కాగా ప్రస్తుత చట్టాలను మార్చాలనే డిమాండ్ ముస్లిం మేధావులు, మహిళలు, షియాలు, బోహ్రాస్ వంటి వివిధ వర్గాల నుండి వచ్చిందని కొందరు చెప్పే మాట.

**బోర్డు పరిధిలో లక్షల కోట్ల ఆస్తులు:-** దేశవ్యాప్తంగా వక్ఫ్ బోర్డుల కింద సుమారు 8 లక్షల 70 వేల ఆస్తులు ఉండగా, ఈ ఆస్తుల కింద మొత్తం భూమి దాదాపు 9 లక్షల 40 వేల ఎకరాలు ఉంది. వక్ఫ్ చట్టం 1995లో వీటన్నిటి నోటిపై జరిగింది. వక్ఫ్ బోర్డుకు విరాళంగా వచ్చినవే గాకుండా నోటిపై చేసిన ఆస్తులను నియంత్రిస్తుంది. తాజా చట్టం నియంత్రించ నుంది.

**గతంలో ఓ చేదు అనుభవం :-**
వక్ఫ్ బోర్డు కొన్నిసార్లు తన ఆస్తుల విషయమై వాదనలు చేసిన క్రమంలో జరిగిన తప్పిదాలు ఆ తరువాత వివాదాలు అయ్యాయి. దానికి బలమైన ఉదాహరణకు సెప్టెంబరు 2022లో తమిళ నాడులో జరిగింది. వక్ఫ్ బోర్డు మొత్తం తిరుచెందురై గ్రామం భూ యాజమాన్యాన్ని తన ఆస్తిగా కోర్టులో క్లైయిమ్ చేసింది. అయితే ఇక్కడ ఏళ్లుగా నివాసముంటున్న ఆ గ్రామ జనాభా అందుకు అభ్యంతరం తెలు పుతోంది. తాజా చట్ట సవరణలు ఈ తరహాలో దేశవ్యాప్తంగా ఉన్న వివాదాస్పద యాజమాన్య హక్కును నిర్ధారించనున్నాయి.

**ఏళ్లుగా ఆక్రమణల చెరలో వక్ఫ్ భూములు:-** వక్ఫ్ పేర వందలు, లక్షల కోట్ల విలువ గల ఆస్తులు ఉన్నప్పటికి వాటిలో సింహభాగం నేటికీ ఆక్రమణ చెరలోనే ఉన్నాయి. బోర్డుల్లోనూ అవినీతి, అక్రమార్కులు పేరుక పోవడం.. పాలకులకు, ఆస్తీ నిర్వాహకులకు, ప్రభుత్వ పాలకులకు , అధికారులకు బోర్డు ఆస్తుల పరిరక్షణ విషయంలో చిత్తశుద్ధి లేక పోవడం, ఆ సామా జిక వర్గం ఉదా సీనత, పట్టనితనం వక్ఫ్ ఉనికికి పాడె కట్టింది. అక్రమార్కులు ఏళ్లుగా బోర్డుకు నయా పైసా చెలించకుండా అప్ప నంగా ఆరగి స్తున్నారు. వాస్తవ లబ్ధిదారుల చైతన్య రాహిత్యం, క్షేత్ర స్థాయి నాయకత్వ లోపం.. వెరసి కలిపి.. పిట్టల మధ్య పోరు పిల్లి తీర్చిన చందంగా కేంద్రంలోని మోడీ సర్కారు వక్ఫ్ సవరణ బిల్లు పేరుతో.. ముస్లిం సమాజానికి దిమ్మతిరిగే షాక్ ఇవ్వనుందని విశ్లేషకులు భావిస్తున్నారు..

### వ్యవస్థలను ఆటబొమ్మలుగా మార్చిన

# గత ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. కానీ తాను ఏరికోరి గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖలను తీసుకోవడం వెనుక ఉద్దేశం ఏమిటో కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో బయటపడింది. గ్రామాల అభివృద్ధి ఎంత అవసరం.. పట్టణాలు, నగరాలతో పాటు గ్రామాలను ఏవిధంగా తీర్చిదిద్దాలనే విషయంలో పవన్ కళ్యాణ్ ఫుల్ క్లారిటీతో ఉన్నట్లు ఈ కాన్ఫరెన్స్ ద్వారా తెలిసింది. అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించి.. రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసుకోవచ్చో పవన్ కళ్యాణ్ పూసగుచ్చినట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో గ్రామాలను ఏ విధంగా ఆదర్శంగా తీర్చిదిద్దాలి.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఎలా బలోపేతం చేయాలనేదానిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. అధికారులు ఏ విధంగా ముందుకెళ్లాలి.. తాను నిర్వర్తిస్తున్న శాఖలకు సంబంధించిన ప్రాధాన్యతలను తెలిపారు. గతంలో అధికారుల పనితీరు, ప్రభుత్వం ఎలా ఉండాలంటే ఆంధ్రప్రదేశ్ ఓ రోల్ మోడల్‌గా ఉండేదని..కానీ గత ఐదేళ్లు ఎలా ఉండకూడదో అనే దానికి ఆంధ్రప్రదేశ్‌ను ఉదాహరణగా తీసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఏపీలో పనిచేయాలంటే గతంలో సివిల్ సర్వెంట్ అధికారులు పోటీపడేవారని, గత ఐదేళ్లలో ఏపీలో పనిచేయాలంటూ కొందరు భయపడే పరిస్థితి వచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పనిచేసే అధికారుల పనితీరుపై తనకు విశ్వాసం ఉందని.. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని పవన్ అధికారులకు చెప్పారు.గ్రామపంచాయతీ వ్యవస్థను బలోపేతం చేసే విషయంలో అధికారులకు కీలక సూచనలు చేశారు. గతంలో ఏ ఒక్కరూ చేయని విధంగా గ్రామాలను అభివృద్ధి చేయాలని, ప్రజల భాగస్వామ్యంతో ముందుకెళ్లాలని తెలిపారు. కలెక్టర్ల సదస్సులో పవన్ కళ్యాణ్ తన మంత్రిత్వ శాఖ పరిధిలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలనేదానిపైనే ఫోకస్ చేశారు. ప్రజలందరికీ సురక్షిత తాగునీరు అందిచడం, గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడం, ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు లభించేలా చర్యలు తీసుకోవడంపై పవన్ కళ్యాణ్ అధికారులకు కీలక ఆదేశాలు జారీచేశారు. తమవైపు నుంచి ఎవైనా తప్పులుంటే వెంటనే సరిదిద్దే ప్రయత్నం చేయాలని చెప్పారు. అదే సమయంలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం చర్యలు తప్పవని చెప్పారు. తనకు పరిపాలనా అనుభవం లేకపోయినప్పటవికీ సుదీర్ఘ పాలనా అనుభవం ఉన్న చంద్రబాబును చూసి ఎన్నో విషయాలు నేర్చుకుంటున్నానని చెప్పడం ద్వారా పరోక్షంగా అధికారులకు పవన్ కళ్యాణ్ కీలక సూచనలు చేసినట్లైంది. అధికారులు తాము ఐఎఎస్, ఐపీఎస్‌లం కాబట్టి.. అన్ని విషయాలు తమకు తెలుసని భావించవద్దని, ఎప్పటికప్పుడు సీనియర్లు, అనుభవజ్ఞుల నుంచి కొత్త విషయాలు నేర్చుకోవాలనే సందేశాన్నిచ్చారు.

## జీవిత, ఆరోగ్యబీమా ప్రీమియంలపై జీఎస్టీ

**గతేడాది ఆరోగ్యబీమాపై రూ.8,263కోట్ల వసూళ్లు**
**లోక్‌సభకు వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం**

న్యూఢిల్లీ,ఆగస్ట్5(సూర్య వాస్తవం): జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై వస్తు, సేవల పన్ను జీఎస్‌టి తొలగించాలన్న డిమాండ్ల వేళ ఆసక్తికర గణాంకాలను కేంద్రం పార్లమెంట్ ముందుంచింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఒక్క ఆరోగ్య బీమా ప్రీమియంలపైనే రూ.8,263 కోట్ల జీఎస్టీ రూపంలో వసూలైనట్లు కేంద్రం పార్లమెంట్‌కు తెలిపింది. ఈ మేరకు లోక్‌సభ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి సోమవారం లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలపై జీఎస్టీని తొలగించాలని ఇటీవల కేంద్రమంత్రి గడ్కరీ.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశారు. తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ సైతం ఇదే తరహా విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో వీటిని తొలగించా లంటూ పలు విజ్ఞప్తులు వచ్చినట్లు పంకజ్ చౌధరి వెల్లడించారు. ఈ రెండు రకాల బీమా ప్రీమియంలపై ప్రస్తుతం 18 శాతం చొప్పున జీఎస్టీ వసూలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, పేదలు, దివ్యాంగుల కోసం ఉద్దేశించిన రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన, యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్, జన ఆరోగ్య బీమా పాలసీ, నిర్మయ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ వంటి కొన్ని రకాల బీమా పాలసీ ప్రీమియంలను జీఎస్టీ నుంచి మినహాయించినట్లు చౌధరి చెప్పారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ?8,262.94 కోట్లు, 2022-23 ఆర్థిక సంవత్సరంలో 7,638 కోట్లు, 2021-22 ఆర్థిక సంవత్సరంలో 5,354 కోట్లు ఆరోగ్య బీమాపై జీఎస్టీ రూపంలో వచ్చినట్లు మంత్రి చెప్పారు. జీఎస్టీ తొలగింపుపై కేంద్రం, రాష్ట్రాలతో కూడిన జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.




## శ్రీశైలంలో శ్రావణశోభ..భారీగా తరలివచ్చిన భక్తులు

### ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు: ఇవో

శ్రీశైలం,ఆగస్ట్5(సూర్య వాస్తవం): శ్రీశైలం ఆలయానికి వచ్చే ఇబ్బందులు లేకుండా చూడాలని శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ సిబ్బందిని ఈవో పెద్దిరాజు ఆదేశించారు. క్షేత్రంలో శ్రావణమాసం ప్రారంభోత్సవాల సందర్భంగా క్షేత్ర పరిధిలో పర్యటించి.. ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాల సిబ్బంది పరస్పర సమన్వయం ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా భక్తులకు వసతి సౌకర్యం, సులభ దర్శనం, అన్నప్రసాద వితరణతో పాటు క్షేత్ర పరిధిలో పారిశుధ్యం, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ క్రమబద్ధీకరణను ఆయా విభాగాల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. దర్శన ఏర్పాట్లకు సంబంధించిన సమాచారాన్ని ప్రసార వ్యవస్థ ద్వారా భక్తులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు. క్యూలైన్లలో భక్తులకు మంచినీరు, బిస్కెట్స్, అల్పహారం అందించాలని చెప్పారు. దర్శనం క్యూ కాంప్లెక్స్, క్యూలైన్లు, లడ్డూ ప్రసాద విక్రయ కేంద్రాలు తదితర చోట్ల తొక్కిసలాట జరుగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్న ప్రసాదం కోసం వచ్చే భక్తులు ఎక్కువ సమయం నిరీక్షించకుండా ఉండేందుకు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు అన్నదాన భవనంలోని భోజనశాలలో తగు ముందస్తు ఏర్పాట్లు ఉండేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. భవనంలో వండిన ప్రతి వంటకం భక్తులందరికీ చేరేలా నిత్యం పర్యవేక్షించాలన్నారు. క్షేత్ర పరిధిలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని భద్రతా విభాగం పర్యవేక్షకులను ఆదేశించారు.

ఈ విషయంలో పోలీసుశాఖ సహాయ సహకారాలను తీసుకోవాలని చెప్పారు. ప్రముఖ ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం, అష్టాదశ శక్తిపీఠమైన శ్రీశైలం దేవస్థానంలో శ్రావణమాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం 3 గంటలకు మల్లికార్జున స్వామి, భ్రమరాంబ అమ్మవార్ల ఆలయ ద్వారాలు తెరిచి.. ప్రాతఃకాల పూజలు నిర్వహించారు. 4.30 గంటల నుంచి భక్తులకు దర్శనాలకు అనుమతించారు. భక్తులు వేకువజాము నుంచే భక్తులు పాతాళగంగలో స్నానాలు చేసి స్వామి, అమ్మవార్ల దర్శనం కోసం బారులు తీరారు. సాయంత్రం కాలం వరకు భక్తులు దర్శనాలు చేసుకున్నారు. నాలుగు వరుసల క్యూలైన్లలో భక్తులకు దర్శనాలు కల్పించారు. క్యూలైన్లలో భక్తులకు మంచినీరు, బిస్కెట్స్, అల్పహారం అందించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని గర్భాలయ అభిషేకాలు, సామూహిక అభిషేకాలు, ఆర్జిత కుంకుమార్చలను నిలిపివేశారు. భక్తుల రద్దీకి అనుగుణంగా సిబ్బంది ఏర్పాట్లు చేశారు. మరో వైపు ఉదయం 10.30 గంటల నుంచి భక్తులకు అన్నప్రసాద వితరణ భవనంలో అన్నదానం చేశారు. అలాగే, రాత్రి 7 గంటల నుంచి అల్పహారం ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆలయానికి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలన్నీ కిక్కిరిసిపోయాయి. శ్రావణ మాసం సందర్భంగా ఆలయంలో శివచతుస్సప్తాహ భజనలు ప్రారంభమయ్యాయి. సోమవారం ప్రారంభమైన ఈ భజన కార్యక్రమాలు రేయింబవళ్లు నిరంతరాయంగా కొనసాగనున్నాయి. పవిత్ర అఖండ భజనలు శ్రావణమాస ప్రారంభం సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని వీరశిరోమండపంలో ప్రారంభించగా.. ఈవో పెద్దిరాజు, అర్చకులు పాల్గొన్నారు. ముందుగా వేదపండితులు లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పం పఠించారు. అనంతరం కార్యక్రమం విజయవంతంగా సాగాలని మహాగణపతిపూజ జరిపించారు. అనంతరం శాస్త్రోక్తంగా చండీశ్వరస్వామివారికి విశేషపూజలు నిర్వహించి.. శివప్రణవ పంచాక్షరీనామ భజనను మొదలుపెట్టారు. ఏపీలోని కర్నూలుకు చెందిన అయిదు భజన బృందాలు, కర్ణాటకకు చెందిన మూడు భజన బృందాలకు ఈ శ్రావణమాస శివభజనలు చేసేందుకు అవకాశం కల్పించారు. ఎనిమిది బృందాలు విడతలవారీగా భజన కార్యక్రమాలు కొనసాగించనున్నారు.

Truth of News సూర్య వాస్తవం http://www.suryavastavam.in

# సంపాదకీయం

## జిఎస్టీపై ఎన్‌డిఎ నేతలు నిలదీయలేరా ?

తుమ్మినా...దగ్గినా జిఎస్టీ.. ఇప్పుడు జిఎస్టీతో దేశ ప్రజలు కుదేలవుతున్నారు. ఏది కొన్నా..తిన్నా జిఎస్టీ వదలడం లేదు. ఫెవికాల్ లాగా అతుకక్కు పోతున్నది. జిఎస్టీ కారణంగా అనేక రంగాలు కుదేలవుతున్నా పట్టించుకోవడం లేదు. విప్లవాత్మక నిర్ణయమని చెప్పుకుంటూ...తీసుకుని వచ్చి..ప్రజలపై రుద్దిన జిఎస్టీ వారి మెడకు గుదిబండగా మారింది. సామాన్యులు, మధ్య తరగతి వారు జలగల్లా పీల్చబడుతున్నారు. జిఎస్టీని విప్లవాత్మకమైన నిర్ణయంగా, ఆర్థిక చోదకశక్తిగా అభివర్ణించుకుంటున్న మోడీ ప్రభుత్వం ప్రజల జీవితాలను ఇది ఎలా నాశనం చేస్తుందో తెలుసుకోవడం లేదు. దీనిపై కనీసం సమీక్షించడం లేదు. బిజెపి నేతలు క్షేత్రస్థాయిలో దీని ప్రభావంతో చితికిపోతున్న ప్రజల ఆర్థిక పరిస్థితిని కేంద్రం దృష్టికి తీసుకుని రావడం లేదు. ఇది కేవలం ఉన్నతవర్గాలకు అన్న ప్రచారంతో మోడీ ప్రభుత్వం, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తప్పించుకుంటున్నారు. ప్రధానంగా, ఇన్సూరెన్స్ రంగం, నిర్మాణ రంగం, రియల్ రంగాలను ఇది పూర్తిగా దెబ్బతీస్తోంది. ఈ ప్రభావం మధ్యతరగతి జీవితాలను ఛిద్దరం చేస్తోంది. ఈ తరుణంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, పశ్చిమ బెంగాల్ సిఎం మమత ఆ బెనర్జీలు తొలిసారి జిఎస్టీ వాతలపై స్పందించారు. నిజానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అనుసరిస్తోన్న ఆర్థిక విధానాలు, పన్నుల శ్లాబ్, గూడ్స్ సర్వీస్ టాక్స్ (జిఎస్‌టి) వసూలు చేస్తున్న తీరు అత్యధిక శాతం ప్రజలకే కాదు, సహచర కేంద్ర మంత్రులకు కూడా సంతృప్తి కలిగించడం లేదు. ఇప్పుడు తాజాగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తన అభిప్రాయాన్ని నిర్మొహ మాటంగా చెప్పారు. తరవాత మమతా బెనర్జీ గళమెత్తారు. జీవితబీమా, ఆరోగ్యబీమా ప్రీమియం చెల్లింపుల పై 18శాతం జిఎస్‌టిని వసూలు చేస్తుండటాన్ని వీరు వ్యతిరేకించారు. దీన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని కోరుతూ సీతారామన్‌కు గడ్కరీ లేఖ రాశారు.వెంటనే మమతా బెనర్జీ కూడా ఇదే విషయాన్ని బహిరంగంగా ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పుడు ఎన్‌డిఎ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు నాయుడు, నితీశ్ కుమార్ తదితరులంతా లేవనెత్తాలి. జిఎస్టీ వల్ల ఏయే రంగాలు, ప్రజలు ఎంతగా దెబ్బ తింటున్నారో చెప్పాలి. ప్రధాని మోడీతో చర్చించాలి. తెలుగు రాష్ట్రాలనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, వర్మ, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు కూడా కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లాలి. బిజెపి ఎంపిలు ముందు వరసలో నిలవాలి. అలాగే నిర్మాణరంగంపైనా జిఎస్టీ వసూళ్లు దారుణంగా ఉన్నాయి. దీంతో మధ్యతరగతి ప్రజలు ఇల్లు కొనుక్కోలేని దుస్థితిలో ఉన్నారు. నిర్మాణరంగంపై జిఎస్టీని తగ్గిస్తే తప్ప మధ్య తరగతి ప్రజలు సొంతింటి కలను సాకారం చేసుకోలేరు. ఇనుము, సిమెంట్, ప్లైవుడ్, పెయింట్స్ లాంటి వాటిపై విపరీతంగా జిఎస్టీ వసూళ్లు చేస్తున్నారు. జిఎస్టీ భారాలపై గడ్కరీ, మమతా బెనర్జీలు వెలిబుచ్చిన అంశం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. సాక్షాత్తు కేంద్ర మంత్రే జిఎస్‌టిని ఉపసంహరించుకోవాలని సూచించడం ప్రభుత్వాన్ని ఒక విధంగా హెచ్చరించ డమే. జీవిత బీమా, ఆరోగ్య బీమా ఈ రెండిటిపైనా జిఎస్‌టిని విధించడం ముఖ్యంగా సీనియర్ సిటిజన్లకు ఇబ్బందికరంగా పరిణమించిందని పేర్కొన్నారు. మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియంపై ఏకంగా 18 శాతం జిఎస్‌టి విధించడం దేశప్రజల ఆరోగ్యభద్రతను ప్రభావితం చేస్తున్నట్టు గడ్కరీ అభిప్రాయపడ్డారు. ప్రతి కుటుంబానికి అత్యంత అవసరమైన మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లింపులపై జిఎస్‌టి వసూలు చేయడం ప్రతిబంధకంగా మారిందని లేఖలో స్పష్టం చేశారు. ప్రీమియం చెల్లింపులపై జిఎస్‌టిని విధించడం తో బీమారంగం తీవ్రంగా దెబ్బతింటోందని, నాగపూర్ డివిజనల్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్(ఎల్‌ఐసి) ఎంప్లాయిస్ యూనియన్ నితిన్ గడ్కరీకి ఇటీవలనే ఓ వినతి పత్రాన్ని సమర్పించింది. అది గడ్కరీని తీవ్రంగా ప్రభావితం చేసింది. నాగ్‌పూర్ నుంచే నితిన్ గడ్కరీ లోక్‌సభకు ఎన్నికైన సంగతి తెలిసిందే. జీవిత బీమా ప్రీమియంపై జిఎస్‌టి విధించడం అంటే ప్రజలను అనిశ్చిత వాతావరణంలోకి నెట్టేసినట్టయిందని, కుటుంబానికి ఎంతో కొంత రక్షణ కల్పించాలనుకునే ప్రతి మధ్యతరగతి కుటుంబీకుడు దీనివల్ల తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకుంటున్నాడని,నాగ్‌పూర్ డివిజనల్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ స్పష్టం చేసింది. ప్రీమియంపై జిఎస్‌టి ఎత్తివేస్తే వారిని మళ్లీ జీవిత బీమా, ఆరోగ్య బీమా కవరేజీల వైపు ఆకర్షితులను చేయవచ్చని తేల్చిచెప్పింది. ఇదే విషయాన్ని నితిన్ గడ్కరీ.. నిర్మలా సీతారామన్‌కు రాసిన లేఖలో వివరించారు. గడ్కరీ లేక రాసిన ఒకటి రెండు రోజుల్లోనే మమతా బెనర్జీ కూడా తీవ్రంగా స్పందించారు. ముందుగా ఈ రెండు విషయాల్లో జిఎస్టీ తొలగించాలని గళం వినిపంచారు. ఈ క్రమంలో ఇప్పుడు కేంద్రమంత్రులు కూడా దీనిపై గళం విప్పాలి. విపక్షనేత రాహుల్ జిఎస్టీ గురించి మాట్లాడుతుంటే అధికార పక్షం ఎదురుదాడి చేసింది. దీనిగురంచి నిర్మలా సీతారామన్ కనీసం ప్రస్తావన కూడా చేయలేదు. నెలక లక్షా 60 వేల కోట్ల కనీస రాబడి రావడంతో జిఎస్టీ గురించి చంకలు గుద్దుకుంటున్న పాలకులు , దీనివల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోవడం లేదు. ఎసి గదుల్లో కూర్చుని, విమానాల్లో తిరుగుతూ.. ప్రజల సొమ్ములతో జీతాలు పెన్షన్లు తీసుకుంటున్న ఎంపిలకు, మంత్రులకు జిఎస్టీ బాధలు పట్టడం లేదు. చేనేతపై జిఎస్టీ తొలగించాలని గతంలో అనేక విన్నాపాలు వచ్చినా పట్టించుకోలేదు. పాలు,పెరుగులను కూడా వదలకుండా పన్నులు వేయడం జుల్లు పన్నును జ్ఞప్తికి తెస్తున్నది. ఈ విషయం లో పాలకులు జిఎస్టీపై చర్చించాలి. ఇదిలా ఉండగా బీమా ఉత్పత్తులపై, ముఖ్యంగా ఆరోగ్యం, టర్మ్ ఇన్సూరెన్స్‌పై జిఎస్‌టిని హేతుబద్ధీకరించాల్సిన అవసరం ఉందని మాజీ ఆర్థికసహాయ మంత్రి జయంత్ సిన్హా నేతృత్వంలోని పార్లమెంటరీ కమిటీ సిఫార్సు చేసింది. రూ. 40 వేల కోట్ల నుంచి 50 వేల కోట్లగా నిర్ణయించిన బీమా పరిశ్రమ మూలధన అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం తరఫున రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా 'ఆన్ ట్యాప్ ' బాండ్లను జారీ చేయవచ్చని కూడా సూచించింది. జిఎస్‌టి అధిక రేట్ల వలన ప్రీమియం భారం అధికమవుతుందని, ఇది బీమా పాలసీలను పొందడంలో ఆటంకానికి దారి తీస్తున్నదని కమిటీ సూచించింది. ఆరోగ్యబీమా ప్రీమియంలపై జిఎస్‌టి ఉపసంహరణ సూచనను పరిశీలించాలని ఆర్థికమంత్రి సీతారామన్‌ను అభ్యర్థించడం ఇదే మొదటిసారి కాదు. వ్యక్తిగత ఆరోగ్య బీమా పాలసీలపై జిఎస్‌టిని 18శాతం నుంచి 5 శాతానికి తగ్గించాలని ఈ ఏడాది జూన్‌లో కాన్ఫెడరేషన్ ఆఫ్ జనరల్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అయితే ఇలాంటి రంగాలపై అసలు జిఎస్టీ విధించడమే అన్యాయం. అలాగే నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు కూడా జిఎస్టీని హేతుబద్ధీకరించాల్సి ఉంది. లేకుంటే ప్రజలు ఇళ్లు కొనుక్కోవడం దుర్లభం కాగలదు.జిఎస్టీతో ఆదాయం పెరిగిందని చంకలు గుద్దుకుంటున్న కేంద్రం దుబారా ఖర్చులు మాత్రం తగ్గించుకోవడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకం వల్ల పన్నులు కట్టలేక మధ్యతరగతి ప్రజల నడ్డి విరుగుతోంది. పన్నులు కట్టే ప్రజలకు జవాబుదారీ లేకుండా పోతోంది.

## రెండు నెలలుగా రెడ్‌బుక్ రాజ్యాంగం

### ప్రభుత్వంపై మాజీమంత్రిపేర్ని నాని విమర్శలు

అమరావతి,ఆగస్ట్5(సూర్య వాస్తవం): ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన రెండు నెలలుగా రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. ఉమ్మడి ఏపీలో కూడా ఏ రోజు చూడని పోలీసు పోకడలను చూస్తున్నామని విమర్శించారు. బీహార్, యూపీ రాష్ట్రాల్లో ప్రభుత్వ ప్రేరేపిత హింస గతంలో చూశామని అన్నారు. ఏపీలో ఇప్పుడు అదే రాజకీయ ప్రేరేపిత హింస మళ్లీ చూస్తున్నామని చెప్పారు. తెలుగుదేశం, బీజేపీ, జనసేన నేతల చేతిలో పోలీసులు అగౌరవం పొందుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ హింసకు సాక్షులుగా నిలుస్తున్నారని అన్నారు. పోలీసుల ముందే హత్యలు జరుగుతున్నాయని అయినా వాళ్లు ఎక్కడా సాక్ష్యం చెప్పరన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సిగ్గు పడాల్సిన విషయం నంద్యాలలో జరిగిన హత్య అని చెప్పారు. రిటైర్డ్ డీజీపీ,రిటైర్డ్ ఐజీ చేతిలో పోలీసు వ్యవస్థ నడుస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రస్తుతం లా అండ్ ఆర్డర్ లేదని, శాంతి భద్రతలు లేవని విమర్శించారు. 60 రోజులు నిండినా ఇంకా రక్త దాహం తీరలేదని పేర్ని నాని విమర్శలు చేశారు.

## పార్లమెంటులో వక్ఫ్ ఆస్తుల సవరణ బిల్లుకు తెలుగుదేశం, జనసేన, వైసీపీ పార్టీలు వ్యతిరేకించాలి

### ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు కే.సి బాదుల్లా

కడప బ్యూరో సూర్యవాస్తవం

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ముస్లింల భూ యాజమాన్య హక్కులను హరించేందుకు, ద్వితీయ శ్రేణి పౌరులు మార్చే కుట్రలో భాగంగా వక్ఫ్ బోర్డు ఆస్తులను సైతం కాజేయడానికే ఏకంగా 40 సవరణలు సవరణ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెడుతున్నారని దీనిని వ్యతిరేకించాలని తెలుగుదేశం, జనసేన, వైఎస్ఆర్సీపీ పార్లమెంటు నాయకులకు ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు కే.సి బాదుల్లా విజ్ఞప్తి చేశారు. దేశంలో సాయిధ బలగాలు, రైల్వే ఆస్తులు తర్వాత సుమారు 9 లక్షల ఎకరాలు లక్షల కోట్ల విలువ చేసే మూడో అతిపెద్ద భూ యజమాని వక్ఫ్




బోర్డు అని గుర్తు చేశారు. రాజులు మత పరమైనటువంటి కార్యక్రమాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేయుట కొరకు ఇనాములుగా భూములు ఇచ్చారని, స్వాతంత్రం వచ్చిన తర్వాత ముస్లింల ఆస్తులను కాపాడటం కోసం 1954 వక్ఫ్ చట్టం తీసుకొచ్చారని, అప్పట్లో సర్వే చేసి గెజిట్ లో నమోదు చేసి ఎవరి పేరు మీద ఆస్తులు ఉన్నాయో వారికి టైటిల్ ఇవ్వటం జరిగిందన్నారు. ప్రస్తుతం వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతమవుతున్నాయని కాపాడటానికి మరిన్ని ఎండోమెంట్ తరహాలో అధికారాలు ఇవ్వాల్సింది పోయి వక్ఫ్ బోర్డుకు ఉన్న అధికారాలను కుదించే విధంగా బిల్లు ప్రవేశ పెట్టడం వక్ఫ్ ఆస్తులను కాజెయాలనే దురుద్దేశంతోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తీసుకువస్తున్నారని ఆరోపించారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు బిల్లుకు మద్దతును నిరాకరించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఇన్సాఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ గౌస్, నాయకులు యన్. దస్తగిరి లు పాల్గొన్నారు.

## డెత్‌సెంటర్లుగా ఢిల్లీ కోచింగ్ సెంటర్లు

మొదటిపేజీ తరువాయి..

కోచింగ్ సెంటర్లను నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారని మండిపడింది. ఐఏఎస్ కావాలనే లక్ష్యంతో ఢిల్లీకి వచ్చిన విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు. నగరంలోని కోచింగ్ సెంటర్లు డెత్ ఛాంబర్‌లుగా మారాయి. వాటిని సక్రమంగా నిర్వహించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారు. ఈ ఘటన అందరి కళ్లు తెరిపించింది‘ అంటూ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇనిస్టిట్యూట్‌లో భద్రతా ప్రమాణాలు అందించే వరకూ ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహించుకోవచ్చని సూచించింది. కోచింగ్ సెంటర్లను ఎలాంటి నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నారో న్యాయస్థానానికి వివరించాలంటూ కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. కాగా.. సెంట్రల్ ఢిల్లీలోని ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని ఐఏఎస్ స్టడీ సెంటర్‌లోకి వరదనీరు పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. దీనిపై విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. నగరంలో విద్యార్థులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల అధికారుల తీరును ఢిల్లీ హైకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఉచితాలను ప్రోత్సహిస్తూ.. పన్నులు వసూలు చేయకుండా బహుళ అంతస్తుల నిర్మాణాలకు అనుమతించి డ్రైనేజీ వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తే ఇలాంటి అనర్థాలకు దారితీస్తుందని పేర్కొంది. ఈ కేసును సీబీఐకి బదిలీ చేసింది. ఈ క్రమంలోనే ఈ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది.

## స్కిల్‌కేసులో బాబు బెయిల్ పిటిషన్ రద్దు కేసు..

మొదటిపేజీ తరువాయి..

ఉన్నందున వాయిదా వేయాలని లాయర్స్ కోరారు. దీంతో నాలుగు వారాల్లో చెప్పాలని జస్టిస్ బేలా ఎం త్రివేది ఆదేశించారు. రెండు వారాలు వాయిదా వేయాలని.. తర్వాత విచారణ చేపట్టాలని చంద్రబాబు తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా సుప్రీం ధర్మాసనాన్ని కోరారు. లూథ్రా విజ్ఞప్తితో తదుపరి విచారణను జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం రెండు వారాలు వాయిదా వేసింది. చంద్రబాబు కుటుంబం అధికారులను బెదిరిస్తోందని, వెంటనే బెయిల్ రద్దు చేయాలని గత వాదనల సందర్భంగా ప్రభుత్వం తరపు న్యాయవాదులు కోరారు. అధికారంలోకి వచ్చాక దర్యాప్తు అధికారుల సంగతి చూస్తామని చంద్రబాబు కొడుకు లోకేష్ బెదిరిస్తున్నారని.. ఆ అంశంపై ఐఏ దాఖలు చేశామని కోర్టుకు న్యాయవాది వెల్లడించారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెడ్ డైరీలో ఉన్న అధికారులను సస్పెండ్ చేయడం, లేదా చర్యలు తీసుకుంటామని లోకేష్ ప్రసంగాలు చేస్తున్నారని కోర్టుకు తెలియజేశారు. చంద్రబాబు బెయిల్ షరతులు ఉల్లంఘిస్తున్నారని ప్రభుత్వ న్యాయవాది పేర్కొన్నారు. అయితే చంద్రబాబు బెయిల్ షరతులు ఉల్లంఘించడం లేదని బాబు తరపు న్యాయవాది సిద్ధార్థ లుథ్రా సుప్రీంకోర్టుకు తెలిపారు. లోకేష్ మాట్లాడితే బెయిల్ షరతుల ఉల్లంఘన ఎలా అవుతుందని ప్రశ్నించారు. దీనికి సంబంధించిన వివరాలతో ఇంటర్‌లోకేటరీ అప్లికేషన్ దాఖలు చేసినట్లు ప్రభుత్వ తరపు లాయ చెప్పగా.. ప్రభుత్వం దాఖలు చేసిన ఐఏ ఎక్కడుందని న్యాయమూర్తి బేలా ఎం త్రివేదీ ప్రశ్నించారు. చంద్రబాబు కుటుంబం ఒక డైరీ పెట్టి... అందులో అధికారుల పేర్లు నమోదు చేస్తున్నట్లు చెపుతోందని, తాము అధికారంలోకి వస్తే... అందరిపై చర్యలు తీసుకుంటామని బెదిరిస్తోందని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ పిటిషన్ ప్రధాన ఉద్దేశం ఏమిటని ప్రభుత్వ న్యాయవాదులను జస్టిస్ బేలా త్రివేది ప్రశ్నించారు. బెయిల్ రద్దు చేయాలని కోరుతున్నట్లు ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. స్కిల్ కేసులో బెయిల్ మంజూరు తర్వాత... చాలా పరిణామాలు చోటు చేసుకున్నాయని, నిందితుడి కుటుంబ సభ్యులు అధికారులను, దర్యాప్తు సంస్థను బెదిరిస్తున్నారన్న ప్రభుత్వ లాయర్ అన్నారు. వెంటనే బెయిల్ రద్దు చేయడానికి అనేక కారణాలు ఉన్నాయని, తక్షణం విచారణ చేపట్టాలని ప్రభుత్వ తరపు న్యాయవాది కోరారు. ప్రభుత్వ ఐఏ కనిపించకపోవడంతో విచారణను సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది. ఈరోజు మరోసారి విచారణకు రాగా... ప్రభుత్వం తరపు న్యాయవాది మారినట్లు కోర్టుకు న్యాయవాదులు తెలపడంతో మరోసారి విచారణ రెండు వారాలకు సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది.



# ఐదేళ్ల విధ్వంస పాలన

మొదటిపేజీ తరువాయి..

పార్టీ ఆఫీస్‌కి వెళ్లేటపుడు పెద్ద ఎత్తున ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని.. 5వేల ఫిర్యాదుల్లో సగం భూ సమస్యలే ఉన్నాయని చెప్పారు. జగన్ పాలనలో పెద్ద ఎత్తున భూ కబ్జాలు, అవకతవకలు జరిగాయన్నారు. సర్వే రాళ్లు, పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫొటో వేసుకోవాలన్న దుర్మార్గపు ఆలోచన గతంలో చూశామని వివరించారు. ఇసుక, మైనింగ్ వ్యవహారాల్లో ఇబ్బందులు తొలగించాలని అధికారులకు సీఎం సూచించారు. ఉచిత ఇసుక విధానం అమల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. కేవలం ఇసుక తవ్వకం, రవాణాకే ఛార్జీలు వసూలు చేయాలి. రవాణా ఛార్జీలు పెరగకుండా అతి దగ్గరగా ఇసుక రీచ్ పెట్టాలి. ఎప్పటికప్పుడు రవాణా ధర ప్రజలకు తెలియాలి. అధికారులెవరైనా సరైన నిర్ణయం తీసుకోకపోతే వారిని అక్కణ్నుంచి తప్పిస్తా.సచివాలయంలో ఇసుక బుకింగ్ చేస్తే రవాణా ఛార్జీలే చెల్లించేలా ఉండాలి. ఇసుక రీచ్ నుంచి ఇంటి వరకు తక్కువ ఛార్జీతో ఇసుక వచ్చేలా ఉండాలి. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరించవద్దు. సహజ వనరుగా వచ్చిన ఇసుకను ఇష్టానుసారంగా దోపిడీ చేశారు. సుప్రీం కోర్టు చెప్పినా మభ్యపెట్టే ప్రయత్నం చేశారు. ఇసుక విషయంలో చాలా అక్రమాలు జరిగాయి. వాటిపై సీఐడీ విచారణ చేస్తున్నాం. నిందితులను శిక్షిస్తాం. భూగర్భ జలాలను పెంచుకునేలా మనం ప్రయత్నం చేయాలి. చెక్ డ్యామ్‌లకు మరమ్మతులు చేయాలి. ముందుగా అన్ని రిజర్వాయర్లు, చెరువులను పూర్తిగా నింపండి. గత ప్రభుత్వం గేట్ల మరమ్మతులకు డబ్బులివ్వకుండా నిర్లక్ష్యం చేసిందని చంద్రబాబు అన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి భేటీ ఇదే కావడం గమనార్హం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కలెక్టర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఏపీ విజన్ డాక్యుమెంట్‌ను అక్టోబర్ 2న విడుదల చేస్తామని, కలెక్టర్లు ఆఫీసులో మాత్రమే కాకుండా ఫీల్డ్ విజిట్ కూడా చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఏం జరుగుతుందో అందరూ తెలుసుకోవాలన్నారు. గ్రామంలోకి వెళితే పెద్దపెద్ద సభలు వద్దని, తాను కూడా త్వరలో ఆకస్మిక తనిఖీలు చేస్తానని చెప్పారు. హైదరాబాద్‌ను అభివృద్ధిని చేసింది ఆఫీసర్లేనని.. ప్రజలు మమ్మల్ని ఎన్నుకున్నారు కాబట్టి మేము మీతో పనిచేయించాలి.. మేమే పనిచేయాలి అంటే కుదరదని సీఎం చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు డ్రైన్‌లలో ఐఏఎస్ ఆఫీసర్లను దించిన రోజులు కూడా ఉన్నాయన్నారు. తరువాత అంత కఠినంగా తాము పోలేదు... హైదరాబాద్‌ను కూడా మీరే బిల్డ్ చేశారని.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పినట్టు కనీస అవసరాలు అందరికి అందించే విషయంలో ఓ క్లారిటీ రావాలన్నారు. వేస్ట్ ఎనర్జీ ప్లాంటులు తెస్తే రెండు అందుబాటులోకి వచ్చాయని అయితే వాటిని డిస్మాంటిల్ చేశారన్నారు. హెడ్ క్వార్టర్‌కు రోడ్లు, కనెక్టివిటీ, పోర్టుల వృద్ధి చేయాలని, వాటితోపాటు టూరిజానికి కూడా ప్రయారిటీ ఇవ్వాలని సూచించారు. ఎంత పెట్టుబడి పెట్టామనేదానికంటే ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయన్నదే ముఖ్యమని, డెమొగ్రాఫిక్స్ మేనేజ్‌మెంట్ చేయడం ఎంతో అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. లింకింగ్ ఆఫ్ రివర్స్ అనేది మన రాష్ట్రంలో అయినా చేయగలగాలని.. అప్పుడు కరవు రహిత రాష్ట్రాన్ని చూడగలుగుతామని అన్నారు. స్కిల్ సెన్సెస్ ఇదికోర్ ప్రోగ్రాం లాస్ట్‌కు వచ్చేసరికి జిల్లా, మండల లెవల్ జీఎస్‌డీపీ కూడా తీస్తామని, వర్క్ హార్డ్, వర్క్ స్మార్ట్ , థింక్ గ్లోబల్లీ ఉండాలని, కలెక్టర్లు అందరికి చెపుతున్నామని, వారి కేరియర్ బాగుండాలి.. వారు ఎంత చేస్తే అంత ఎంకరేజ్ చేస్తాం... ఆల్ ది బెస్ట్ టూ కలెక్టర్స్ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. ఇవాళ జరుగుతున్న కాన్ఫరెన్స్ చరిత్రాత్మకమైన కాన్ఫరెన్స్ అని, చరిత్ర తిరగరాయబోతోందని అన్నారు. అయిదేళ్లకు ముందు ఇదే కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో అప్పటి ముఖ్యమంత్రి ప్రజావేదికను కూలగొడతానని అన్నారని, గతంలో తాను సీఎం అయినప్పుడు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని... అయితే ఇప్పుడు మాత్రం ఆఫీసర్లలో మోరల్ దెబ్బతిన్నదని అన్నారు. ఈ రాష్ట్రానికి బ్రాండ్ ఏపీ దెబ్బతిన్నదని... అధికారుల మనోభావాలను దెబ్బతీసారన్నారు. ఢిల్లీకి ఇక్కడి నుంచి వెళ్లిన వారు కేంద్రంలో, ఆర్‌బీఐలో చాలా కీలకం అయ్యారని.. వరల్డ్ బ్యాంకులో కూడా పనిచేశారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. చిన్న తప్పు జరిగితే దాన్ని సరిచేయొచ్చు... అయితే విధ్వంసం జరిగిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే ఎంతో ప్రయత్నం చేయక తప్పదన్నారు. తాను మొదటి సారి ముఖ్యమంత్రి అయినప్పుడు కరెంటులేని గ్రామాలు ఉన్నాయని... ఇప్పుడు డ్రైవర్ లెస్ కార్లు వచ్చేశాయన్నారు. గతంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాక కాంపిటేటివ్ ఎకానిమీగా పోటీ పడ్డామని.. 2029కి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గట్టిగా పనిచేస్తే 2047 నాటికి మొదటి స్థానంలోకి వెళ తామని పేర్కొన్నారు. మనం గణితంలో ఎంతో ముందున్నామని... బ్రిటిష్ వారు ఇంగ్లీష్‌ను వదిలి పెట్టిపోయారని, ఈ రెండు ఐటికి డెడ్లీ కాంబినేషన్ దాన్ని అందిపుచ్చుకున్నామన్నారు. 1995 హైదరాబాద్‌లో బెస్ట్ ఎకోసిస్టమ్ క్రియేట్ చేయగా.. దాన్ని తరువాత వచ్చిన వారు కొనసాగించారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపంచంలో అతి ఎక్కువ పెర్ కెపిటా ఇన్ కం సాధించిన వారు ఇండియన్స్ అని.. అందులో 30 శాతం తెలుగువారు ఉన్నారన్నారు. ఈ అయిదేళ్లలో ఎన్నివిధాల ఇబ్బందులు పడ్డామో.. అన్ని విధాలా భాదింపబడ్డామన్నారు. ఎన్నికల్లో పునర్‌నిర్మాణం చేస్తామని పవన్ కళ్యాణ్, తాను హామీ ఇచ్చామని... ఇంకా ఎన్నో సమస్యలు వచ్చాయని తెలిపారు. ఈ రాష్ట్రం దశ దిశను సూచించేదిగా ఈ కలెక్టర్ కాన్ఫరెన్స్ ఉంటుందన్నారు. ప్రజా వేదిక ఉంటే అక్కడ పెట్టేవాళ్లమని, బటయపెట్టడం ఇష్టం లేక ఇక్కడే పెట్టామని చెప్పారు. గత ప్రభుత్వం అయిదేళ్లలో ఒక్కసారి కూడా కలెక్టర్ కాన్ఫరెన్స్ పెట్టలేదంటే ఎంతదారుణమో అర్థం చేసుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజల నుంచి వస్తున్న సమస్యల్లో 80 శాతం రెవెన్యూ సంబంధిత అంశాలేనని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఆ శాఖను ప్రక్షాళన చేయాల్సిన అవసరముందని చెప్పారు. స్వార్థం కోసం గత పాలకులు ఎన్నో అరాచకాలు చేశారన్నారు. అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయని తెలిపారు. నిర్వీర్యమైన వ్యవస్థలను చక్కదిద్దాల్సిన అవసరముందన్నారు. ప్రజల హక్కులన్నీ నిర్వీర్యం చేసేలా తెచ్చిన ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేసిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ఈనెలలోనే అన్న క్యాంటీన్లను పునరుద్ధరించబోతున్నట్లు చెప్పారు. ప్రభుత్వంపై చేస్తోన్న ఫేక్ ప్రచారాలను కౌంటర్ చేయాలని కలెక్టర్లు, అధికారులకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. అసత్య ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మంచిని చెప్పి.. ప్రజలను ఎడ్యుకేట్ చేయాలి. చెడు జరిగినపుడు అది వాస్తవమని తెలిస్తే సాక్ష్యాధారాలతో సహా చెప్పాల్సిన బాధ్యత జిల్లా అధికార యంత్రాంగానిదేని అన్నారు. భట్టిప్రోలులో రెండు గ్రూపులకు మధ్య చిన్న గొడవ జరిగితే.. పోలీసుల చొక్కా పట్టుకున్నట్లు చిత్రీకరించారు. కొందరు నకిలీ వ్యక్తులు సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తూ ఇష్టానుసారంగా దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. మేం ఎవరినీ రాజకీయ బాధితులను చేయం. తప్పు చేసినవాళ్లను మాత్రం వదిలిపెట్టం. ప్రజాస్వామ్యంలో మళ్లీ తప్పులు చేయాలంటేనే భయపడాలి. 36 మందిని చంపేశారంటూ వైకాపా నేతలు ఢిల్లీకి వెళ్లి ధర్నా చేశారు. మృతి చెందినవారి పేర్లు ఇవ్వండి.. ఎఫ్‌ఐఆర్ కాపీలు ఇవ్వండి.. చర్యలు తీసుకుంటామంటే ఇప్పటివరకు ఇవ్వలేదు. రాజకీయాలు కూడా మారాయి. రాజకీయ నేతలు పేపరు, టీవీలు పెట్టుకొని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసే పరిస్థితికి వచ్చారు. ఇలాంటివి సహించరానివని చంద్రబాబు హెచ్చరించారు. రోడ్లు భవనాల శాఖపై ఐఏఎస్ అధికారి కాంతిలాల్ దండే ఇచ్చిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌పై చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. దండే ఇచ్చిన ప్రెజెంటేషన్‌లో కొన్ని అంశాలు ప్రస్తావించలేదన్నారు. ఏపీలో మొత్తం 12వేల మేర రాష్ట్ర రహదారులు ఉంటే.. వెయ్యి కి.మీల పీపీపీ ప్రాతిపదికన రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు దండే పేర్కొనగా.. 1000 కి.మీలు ఏమూలకూ సరిపోవని చంద్రబాబు అన్నారు. అధికారులు ఇంకా మూస పద్ధతుల్లోనే వెళ్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు, సీఎస్ నీరభ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రేషన్ బియ్యం డోర్ డెలివరీ పేరుతో అక్రమాలకు పాల్పడ్డారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. వైసీపీ నేత ద్వారంపూడి కుటుంబం రేషన్ బియ్యం అక్రమాలపై కలెక్టర్ల కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. రూ.1800 కోట్లు ప్రభుత్వంతో ఖర్చు పెట్టించి మరీ అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. రేషన్ బియ్యం డోర్ డెలివరీ వాహనాల్లోనే బియ్యం రీ-సైక్లింగ్ చేశారని చెప్పారు. ఒకే కుటుంబంలోని ముగ్గురు పదవులు తెచ్చుకుని.. రేషన్ బియ్యం మాఫియాకు పాల్పడ్డారని ఆరోపించారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేయాల్సి ఉంటుందని చెప్పారు. సోమవారం నాడు ఏపీ సచివాలయంలో కలెక్టర్ల సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు పలు కీలక విషయాలపై కలెక్టర్లను ప్రశ్నించారు. రేషన్ డిపోల్లో గతంలో రకరకాల నిత్యావసరాలు అందించామని తెలిపారు. వివిధ శాఖలపై ఏ విధంగా వ్యవహరించాలనే అంశంపై చంద్రబాబు కీలక సూచనలు ఇచ్చారు. ధరల నియంత్రణ కోసం ప్రత్యేక జేసీని నియమించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ధాన్యం సేకరణ విషయంలో చాలా కాలంగా ఉన్న విధానం మంచిదేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత 48 గంటల్లో డబ్బులు ఇచ్చేలా చూడాలని ఆదేశించారు. గోనె సంచులు కూడా ఇవ్వలేని దుస్థితి ఉండకూడదన్నారు. రైతు సంక్షేమే ధ్యేయంగా పని చేయాలని సూచించారు. మిల్లెట్లను ప్రమోట్ చేయాలన్నారు. ప్రతి జిల్లా కలెక్టర్ ద్రవ్యోల్బణం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధరలు పెరగకూడదనే గతంలో రైతు బజార్లు ఏర్పాటు చేశారని చెప్పారు. రైతు బజార్లు ధరల నియంత్రణ వంటి అంశాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు మరో జేసీని పెట్టాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపామని అన్నారు. రజక వర్గాన్ని తొలిసారిగా అసెంబ్లీకి తెచ్చామని వివరించారు. అరకు కాఫీ బ్రాండ్‌ను మరింతగా వర్కవుట్ చేయాలని తెలిపారు. అరకు కాఫీ బ్రాండ్‌ను మరింతగా ప్రమోట్ చేస్తే.. ఎస్టీలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. కుల వృత్తులు చేసుకునే వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉందని.. వీరికి స్కిల్ డెవలప్మెంట్ అందించాలని ఆదేశించారు. కుల వృత్తుల్లోకి వేర్వేరు కులాలు వారు వచ్చేస్తున్నారని తెలిపారు. బీసీలకు ఎకనామిక్ యాక్టివిటీని లింక్ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ నిధులను జగన్ ప్రభుత్వం రూ.3183 కోట్లు దారి మళ్లించిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. రాష్ట్రం ఇవ్వాల్సిన గ్రాంట్ రూ.1603కోట్లు ఇవ్వలేదని, దీనిపై కేంద్రం రూ. 28 కోట్లు ఫైన్ వేసిందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా గృహనిర్మాణ డబ్బులు మరో రూ.500 కోట్లు డైవర్ట్ చేసిందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో కేంద్రం నుంచి రూ. 8 వేలకోట్లు రాకుండా చేసిందని విమర్శించారు. కార్పొరేషన్లు రూ.5వేలు కోట్లు, ఉద్యోగులకు ఇవ్వాల్సింది రూ. 3వేల500 కోట్లు రాకుండా మాజీ సీఎం జగన్ చేశారని ఆరోపించారు. మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వకపోవడం, డబ్బులు డైవర్ట్ చేయడం, ÷–లక్లైమ్ చేయకపోవడం వల్ల ప్రజలు చాలా నష్టపోయారని సీఎం చంద్రబాబు అన్నారు. పుట్టపర్తి సత్యసాయి ట్రస్ట్ విషయంలో కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. సత్యసాయిబాబా దగ్గర డబ్బులు లేవు అయితే అనంతకు తాగునీరు అందించాలనే తపన ఉందని చెప్పారు. అందుకే రూ.200 కోట్లు వచ్చాయని గుర్తుచేశారు. ఆ వాటర్ ప్రాజెక్టులను తన డివోటీస్ అయిన ఎల్ అండ్ టీని పెట్టి మెయింటెయిన్ చేయమని ఆయన కోరారు. వైసీపీ ప్రభుత్వంలో అక్కడ తాగునీరు ఇచ్చేందుకు చేయాల్సిన మెయింటెనెన్స్‌కు డబ్బులు ఇవ్వకుండా మూసేశారన్నారు. సత్యసాయి ఓ మంచి ఉద్దేశంతో అప్పగించిన ప్రాజెక్టును ఆయన చనిపోతే మెయింటెనెన్స్ చేయకుండా జీతాలు ఇవ్వకుంగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టుకు తమ ప్రభుత్వం టేకప్ చేసి ముందుకు తీసుకెవెళుతుందన్నారు.

## ప్రకృతి విపత్తు వరద బాధితులను అదుకోవడం అందరి బాధ్యత: సిపిఐ

పత్తికొండ టౌన్ (సూర్య వాస్తవం):
కేరళ రాష్ట్రంలో అత్యంత దయానియా స్థితిలో ఉన్న వాయనాడు జిల్లాలో జరిగిన ప్రకృతి వరదల్లో సర్వం కోల్పోయిన బాధితులని ఆదుకోవడం సమిష్టి బాధిత అని సిపిఐ పత్తికొండ మండల కార్యదర్శి డి రాజా సాహెబ్ అన్నారు.ఆకస్మికంగా సంభవించిన ఘోరమైన వరదలు విరిగి పడిన కొండ చరియలు కారణంగా వందలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోవడం



హృదయ విచారకరమైన ఘటన అని ఆవేద వ్యక్తం చేశారు. పత్తికొండలో సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ నుండి నాలుగు స్తంభాలు గుత్తి సర్కిల్ స్టేట్ బ్యాంక్ సర్కిల్ కొత్త బస్టాండ్ వరకు వాయినాడు బాధితుల సహాయార్థం విరాళాల సేకరించారు. ప్రకృతి విపత్తుతో నిర్వాసితులుగా మారి ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు అండగా నిలవడం దేశ ప్రజల బాధ్యత అని వారికి తక్షణ సహాయం పునరావాసం అందించడానికి ప్రజలు ఉదారంగా విరాళాలు అందజేయాలని డి రాజా సాహెబ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి మండల సిపిఐ కార్యదర్శి సుల్తాన్, ఎఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు నెట్టికంటయ్య, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు, కే పెద్ద ఈరన్న, పందికొన్న ,కొత్తపల్లి ,పెద్దహుల్తి సిపిఐ శాఖ కార్యదర్శి జె కాశి, ఈ .గిడ్డయ్య గౌడు, ఎం రాజప్ప ,సిపిఐ. ఎఐటియుసి. మద్దిలేటి, మాదన్న ,ఓబులేసు శ్రీరాములు, అశోక్ ,ఉరుకుందు, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు

## 10 లక్షల చెక్కును అందజేసిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

నంద్యాల (సూర్య వాస్తవం):
నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ చిన్న వంగలిలో మట్టి మిద్దె కూలి మరణించిన కుటుంబానికి రూ.10 లక్షల చెక్కును ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



సోమవారం అందజేశారు.చాగలమర్రి మండలం చిన్న వంగలిలో మట్టి మిద్దె కూలి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతిచెందిన బాధిత కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పరామర్శించారు. ప్రొద్దుటూరులో చదువుకుంటున్న అదే కుటుంబంలోని 2వ కుమార్తె ప్రసన్నను అక్కున చేర్చుకుని నీకు నేనొక అక్కలా ఉంటానంటూ ధైర్యమిచ్చారు ఎమ్మెల్యే.

## శైలం మల్లన్నని దర్శించుకున్న తెలంగాణ మంత్రులు

నంద్యాల (సూర్య వాస్తవం):
శైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. కుటుంబ సభ్యులతో కలిసి ఇవాళ ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించకున్నారు.ఆలయ అధికారులు మంత్రి పొన్నంకు ఘన



స్వాగతం పలికారు. స్వామివారికి రుద్రాభిషేకం.. అమ్మవారికి కుంకుమార్చన పూజలు చేశారు పొన్నం ప్రభాకర్......హైదరాబాద్ నుంచి శ్రీశైలం దేవస్థానానికి ప్రతి రోజూ ఒక ఏసీ బస్సును నడిపించేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ పేర్కొన్నారు.
సందర్భంగా తెలుగు రాష్ట్రాల ప్రజలు బాగుండాలని స్వామి, అమ్మవార్లను వేడుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని ప్రతి మండలం నుంచి జిల్లాకేంద్రానికి ఓ ఏసీ బస్సును నడిపించేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు.

## పత్తికొండ అర్బన్ నూతన సిఐ ఏ.జయన్నను కలిసిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు

పత్తికొండ టౌన్ (సూర్య వాస్తవం):
పత్తికొ%శీ%డ అర్బన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జయన్న సోమవారం





నాడు బాధ్యతలు స్వీకరించారు. గతంలో కర్నూలు పట్టణంలో ఫ్యాక్షన్ జోన్లో పనిచేశారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే పత్తికొండ నియోజకవర్గ అధ్యక్షులు బి.ఎం.సాల్ రంగడు , యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో సీఐని మర్యాదపూర్వంగా కలిసి పూలదండలు వేసి శాలవలతో ఘనంగా సత్కరించారు.అనంతరం సిఐ మాట్లాడుతూ ....మీడియా మిత్రులు మాకు అని విధాలుగా సహకరించాలని ఏదైనా తెలిసిన సమాచారాన్ని మాకు వెంటనే తెలియచేయాలని కోరారు.అదేవిధంగా అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని సూచించారు.నగదు లావాదేవీలలో బాగంగా సైబర్ నేరగల చేతుల్లో మోసపోతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 నెంబర్ కు తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే గౌరవ అధ్యక్షులు ఎం. రంగన్న,సహకార దర్శి, వి,హనుమంతు, లక్ష్మీనారాయణ, గోపాల్, శిక్షావలి,తాజ్ మహమ్మద్,జాఫర్,హరీఫ్.బద్రీనాథ్, నాగేశ్వరరావు, భాస్కర్,పాండురంగడు, తదితరులు పాల్గొన్నారు

# తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానం

నార్పల సూర్య వాస్తవం:
పుట్టిన శిశువుకు తల్లిపాలు అమృతంతో సమానం నార్పల సిడిపిఓ భారతి తెలిపారు.సోమవారం మండలంలోని దుర్గం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల నిర్వహించారు.ఈసందర్భంగా సిడిపిఓ భారతి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లి యొక్క పసుపు రంగులోని చిక్కటి పాలు (ముర్రుపాలు) అమృతం లాంటిదని వీటి ద్వారా బిడ్డకు అతి ముఖ్యమైన పోషకాలు లభిస్తాయియన్నారు. బిడ్డను అనేక రోగాల నుండి సురక్షితంగా ఉంచుతుందన్నారు. తల్లిపాలు బిడ్డ శరీరానికే కాదు తన మెదడుకు కూడా పోషణను ఇస్తుందన్నారు. ఇంకామెదడును చురుగ్గా చేస్తుందన్నారు.నవజాత శిశువు యొక్క మొదటి ఆహారమైన తల్లిపాలలో ఉన్న పోషక గుణాలు మరి ఏ ఇతర పాలల్లోనూ ఉండవు తల్లిపాలు శిశువును నిమోనియా, అతిసార వ్యాధి వంటి ప్రమాదకరమైన వ్యాధులనుండి కాపాడుతుందన్నారు. తల్లిపాలు ఇవ్వడం వలన అదనపు బరువు తగ్గడానికి సహాయపడుతుంది తల్లి ము ర్రు పాలు బిడ్డకు మొదటి టీకా తల్లిపాలు ఇచ్చే వారిలో రొమ్ము గర్భాశయం, అండాశయం అంటువ్యాధులు రాకుండా ఉండేందుకు



క్యాన్సర్ ప్రమాదం తక్కువగా ఉంటుందన్నారు. అదేవిధంగా గర్భిణీలకు బాలింతలకు తల్లిపాల వలన బిడ్డకు తల్లికి కలిగే లాభాల గురించి అవగాహన కలిగించారు. ప్రతితల్లి కాన్పు అయిన గంటలోపు ముర్రుపాలు త్రాగించినట్లయితే బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పొంది ఎటువంటి తోడ్పడుతాయన్నారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుటలో మా వంతు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలోఅంగన్వాడీ సూపర్వైజర్ మధుమాలిని, అంగన్వాడి కార్యకర్థలు ఏఎన్ఎం , ఆశా వర్కర్లు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## విలువైన భారతీయ విల్లువిద్యలో రాణించాలి: విసి జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి
విలువైన భారతీయ విల్లువిద్యలో విద్యార్థులు రాణించాలని సంస్కృతి విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి తెలియజేశారు. సోమవారం జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఫిజికల్



ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో ఆర్చరీ కోచింగ్ క్యాంపును నైమిషి అరణ్యం దగ్గర నిర్వహించారు. ఈ శిబిరంలో భాగంగా విద్యార్థులకు ఆర్చరీ ప్రదర్శన చేశారు.
ఈ కార్యక్రమానికి వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి విలువిద్య విశిష్టతను వివరించారు. విద్యార్థులందరూ ఈ శిక్షణలో పాల్గొని విలువైన మన భారతీయ విలువిద్యను నేర్చుకోవాలన్నారు. అనంతరం అకడమిక్ డీన్ ఆఫ్ అఫైర్స్ ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్లా విలువిద్యను నేర్చుకునేలా విద్యార్థులను ప్రేరేపించారు, దాని ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. చీఫ్ వార్డెన్ ప్రొఫెసర్ పి.వెంకట్ రావు, నిర్ణీత వ్యవధిలో మనస్సు శరీరాన్ని అభివృద్ధి చేయడంలో క్రీడలు ఆటల ఎంతో దోహందం చేస్తాయన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్‌కు అనుబంధంగా ఉన్న ఆర్చరీ శిక్షణా కేంద్రం నుండి బాహ్య కోచ్ ధనంజయ విచ్చేసి, విలువిద్య ప్రాముఖ్యతను నొక్కిచెప్పడానికి వేదాలు శాస్త్రాల నుండి అనేక ఉదాహరణలను పంచుకున్నారు. ఈ శిక్షణ శిబిరంలో ప్రతిభ కనబరిచిన వారికి 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రతిభ కనబర్చే అవకాశం ఉంటుందని క్రీడా కార్యదర్శి వి.సేతురాం పేర్కొన్నారు. అదనంగా వారు ఎన్.ఎస్.యు నిర్వహించే ఇంటర్-యూనివర్సిటీ టోర్నమెంట్‌లు ఇతర స్పోర్ట్స్ మీట్‌లలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఎ.ఆర్.యు.సాంబశివరావు, ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్ డాక్టర్ సి.గిరికుమార్, విశ్వవిద్యాలయంలోని ఇతర అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంస్కృత భాష అభివృద్ధి విస్తృత ప్రచారంపై చర్చ

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి
జాతీయ సంస్కృతం విశ్వవిద్యాలయం ప్రముఖ సిద్ధాంత నాలెడ్జ్ ఫౌండేషన్ వారితో సోమవారం విశ్వవిద్యాలయంలో కాన్ఫరెన్స్ హాలులో సంస్కృత భాష ప్రచారం సంస్కృత జ్ఞానాన్ని ఆధునిక టెక్నాలజీ మాధ్యమంలో ఏ విధంగా పంపాలనే అంశంపై విస్తృత ప్రచారంతోపాటు చర్చించారు. ఈ



సందర్భంగా పౌండేషన్ చైర్మన్ జయకృష్ణ, శాస్త్రవేత్తలు సుదర్శన్, లక్ష్మీ, ఆత్రేయ సత్యనారాయణ, ఫౌండేషన్ మేనేజర్ రాంబాబు, వైస్-ఛాన్సర్ కృష్ణమూర్తి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్జే రమాశ్రీ విశ్వవిద్యాలయం ఇతర అధ్యాపకులు, అధికారుల సమక్షంలో పరస్పర చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకించి ఫౌండేషన్ వారు ఐదు అంశాలలో వైదిక కృషి విజ్ఞానం ప్రాచీన పాక శాస్త్రం, గణితం, సంస్కృత వినోదం, ప్రశ్న శాస్త్రం, సిద్ధాంత జ్యోతిష్యం విషయాలను పరిశీలించారు. వాటిపైన త్వరలోనే ఎంవోయూ చేసుకొని ముందుకి వెళ్ళాలనే నిర్ణయం తీసుకున్నారు. అలాగే న్యాయ శాస్త్రంలో ఉన్న క్రోడపత్ర గ్రంధాలు ఉన్నాయో వాటిని ప్రాచీన విధ్వంసుల చేత రికార్డింగ్ చేసిన విషయాలకు, చక్కగా టెక్స్ట్ రాసి, రికార్డ్ చేసి, వాటన్నిటిని ఇంటర్నెట్లో అందుబాటులోకి తెచ్చి, ప్రజలకు అదేవిధంగా పరిశోధకులకు అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు.
విశ్వవిద్యాలయంలో గురుకుల పద్ధతిలో మిషన్ దశరథ అనే పథకం ద్వారా పది శాస్త్రాలలో, పది సంవత్సరాల పాటు, పదిమంది విద్యార్థులకు నెలకు 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సాయం చేయాలని నిర్వహించినట్లు తెలిపారు. ఈ విషయాలన్నిటి పైన చర్చించి అనతి కాలంలోనే విశ్వవిద్యాలయం సిద్ధాంత నాలెడ్జ్ ఫౌండేషన్ మధ్య పరస్పర అవగాహన ఒప్పందం చేసుకొనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులు ప్రొ. సతీశ కె.ఎస్, ప్రొ.గణపతి భట్, ప్రొ.జి.శంకర్ నారాయణ, ప్రొ.కె.సూర్యనారాయణ, ప్రొ.బి. చంద్రశేఖరం, డా.ఓ.పి.జి కళ్యాణ శాస్త్రి, ఏపీఆర్ఓ డా.కె కుమార్ పాల్గొన్నారు.

## సేవా దృక్పథం ఉన్న వారిని స్కూల్ కమిటీ చైర్మన్ గా నియమించండి

### ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపు

సత్యవేడు,సూర్య వాస్తవం ప్రతినిధి.



ఈనెల 8న కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్కూల్ కమిటీ ఎన్నికలలో సేవా దృక్పథం ఉన్న వారిని కమిటీ చైర్మన్ గా ఎన్నుకోవాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు.సోమవారం సాయంత్రం పిచ్చాటూరులో ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య,కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించెందుకు నాంది పలికారన్నారు.ఇందులో భాగంగా పాఠశాల కమిటీలు నియమించడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.సత్యవేడు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పరిధిలోని స్థానిక తెలుగుదేశం,బిజెపి,జనసేన శ్రేణులు ఐకమత్యంతో ఈ ఎన్నికలను దిగ్విజయం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఆయా పాఠశాల పరిధిలోని హెచ్ఎం,ఎంఈఓ లతో సమన్వయం చేసుకొని సేవా దృక్పథం కలిగిన,పాఠశాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే వారిని స్కూల్ కమిటీ చైర్మన్ గా,వైస్ చైర్మన్ గా, సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

## వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

తడ,సూర్య వాస్తవం ప్రతినిధి.
తిరుపతి జిల్లా, సూళ్లూరుపేట నియోజకవర్గం,తడ మండలంలో వర్షానికి దెబ్బతిన్న పంట పొలాలను తడ మండల వ్యవసాయ అధికారి కాంచన,చిన్న



మాంబట్టు రైతు భరోసా కేంద్రం పరిధిలోని గ్రామాల్లో,నేలకు ఒరిగిన వరి పైర్లను పరిశీలించారు.ధాన్యం మొలకెత్తకుండా పంట పొలాల్లో నీరు లేకుండా చూసుకోవాలని పొలాల్లో నీరు బయటకు తీసేయాలని అదేవిధంగా పంట నేలకు ఒరిగిన ప్రదేశాల్లో ఉప్పునీరు పిచికారి చేస్తే ధాన్యం మొలకెత్తి అవకాశం ఉండదని రైతులకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి తెలియజేశారు.పంట నష్టపరిహారాన్ని పై అధికారులకు తెలియజేస్తామని నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి కాంచన రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విఏఏ శివ,సరోజ్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నలుగురు స్మగ్లర్లు అరెస్టు

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి
నలుగురు స్మగ్లర్లను అరెస్టు చేసి 12 ఎర్రచందనం దుంగలతో పాటు, రెండు



మోటారు సైకిళ్లను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన సోమవారం చోటుచేసుకుంది. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ చెంచుబాబు సూచనల మేరకు ఆర్ఐ చిరంజీవులుకు చెందిన ఆర్ఎస్ఐ పి. నరేష్ టీమ్ స్థానిక అటవీ అధికారుల సహాయంతో సోమవారం ఉదయం వెంకటగిరి ఫారెస్ట్ రేంజి చేరి, దక్కిలి అటవీ ప్రాంతం వైపు, సీసీ కండ్రిగ వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేసుకుంటూ వెళ్లారు. తెల్లవారు జామున వెంకటగిరి హిల్స్ చేరుకోగా, అక్కడ రెండు మోటారు సైకిళ్లతో కొంత మంది వ్యక్తులు కనిపించారు. వారిని సమీపించే సరికి వారు పారిపోయే ప్రయత్నం చేశారు. పోలీసులు వెంబడించి నలుగురిని పట్టుకోగలిగారు. వారిని వెంకటగిరి మండలానికి చెందిన దండు సురేంద్ర (24), పారవోలు పెంచలయ్య (42), త్రిపురాంతపల్లి వెంకటేష్ (44), రేణిగుంట మండలానికి చెందిన కొల్లంగుంట సురేష్ బాబు (39)లుగా గుర్తించారు. వారి నుంచి దాచి ఉంచిన 12 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పారిపోయిన వారి కోసం గాలిస్తున్నారు. వీరిని అరెస్టు చేసి, తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో సిఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రీరామ రక్ష ....

### - సూపర్వైజర్ రజిత

గోరంట్ల సూర్య వాస్తవం
గోరంట్ల మండలంలోని రాజీవ్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ పిడి నాగ మల్లేశ్వరి, సిడిపివో అనురాధమ్మ ఆదేశాల మేరకు సూపర్వైజర్ రజిత తల్లిపాల వారోత్సవాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి మండల మైనారిటీ నాయకుడు అజంతుల్లా, మండల నాయకులు పచ్చా



అశోక్, కక్కల రఘునాథ్ రెడ్డి, సురేష్ కుమార్,బిజెపి మండలం అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి , బొట్టు శ్రీనివాసులు, లక్ష్మినారాయణ,సంతోష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ......తల్లిపాలు బిడ్డకు శ్రీరామ రక్ష అని ప్రతి ఒక్క తల్లి కేవలం తల్లిపాలు తాగించాలన్నారు. పచ్చా అశోక్ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు మొదటి వ్యాక్సిన్ ఆరు నెలల పాటు వ్యాధి నిరోధక శక్తి ని కలిగిస్తుందని అపోహలు మాని తల్లిపాలు తాగించాలన్నారు. అనంతరం ఎ ఎన్ ఎమ్ శాంతి,చరిత తల్లిపాల ప్రాముఖ్యతను గురించి వివరించారు. తల్లిబిడ్డల ఆరోగ్యం కోసం పాలిచ్చే తల్లులకు మద్దతు ఇద్దామని తల్లిపాల వారోత్సవాలు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించే తల్లిపాల ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూపర్వైజర్ రజిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రాజీవ్ కాలనీ ప్రజలు గోరంట్ల సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలే శ్రేష్టం

నల్లచెరువు ఆగస్ట్ 05 సూర్య వాస్తవం
ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు అందించడం శ్రేష్ఠమని జోగన్నపేట పంచాయతీ బొమ్మిరెడ్డి పల్లి అంగన్వాడి కార్యకర్తలు పేర్కొన్నారు.తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సోమవారం మండల పరిధిలోని బొమ్మిరెడ్డి పల్లి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ



సందర్భంగా గ్రామంలోని గర్భవతులకు బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. బిడ్డ జన్మించిన ఒక గంటలోపు తల్లిపాలు ముర్రిపాలు బిడ్డకు పట్టించాలని సూచించారు. శిశువుకు సంపూర్ణ ఆహారం తల్లిపాలతోనే అందుతుందన్నారు. తల్లిపాలలో శిశువుకు నిమోనియా అతిసారం వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడుతుందని పేర్కొన్నారు. తల్లిపాలు బిడ్డకు అందివ్వడం వల్ల తల్లి బరువు తగ్గడానికి సహాయపడుతుందని తల్లి బిడ్డల మధ్య ప్రేమానుబంధాలు పెరుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పి.లలిత, రాణమ్మ, జీ.లలితమ్మ, ఎన్.సరోజమ్మ,పల్లవి, హంసవాణి, భాగ్యమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాస మహోత్సవాలకు ఆహ్వానం

నల్లచెరువు ఆగస్ట్ 05 సూర్య వాస్తవం
మండల పరిధిలో వెలసిన ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి శ్రావణమాస మహోత్సవాలకు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి సభ్యులు వాదలపల్లి అబ్దుల్ ఖాదర్ ను



ఆలయ ఈవో,ఆలయ అర్చకులు సోమవారం మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేసి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో సి.రవీంద్ర రాజు,అర్చకులు దాసు ఆయనకు స్వామివారి కండువా వేసి మహోత్సవాలకు రావాలని కోరారు.మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు.మంగళవారం మొదటిరోజు శ్రావణమాస ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అనంతరం అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ శనివారం జరుగు ప్రత్యేక పూజలు స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.

## ఏపీ తెలుగు నాడు మెడికల్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ చిత్తూర్ జిల్లా అధ్యక్షులు గా ఎన్.శరత్ కుమార్.

బంగారుపాళ్యం సూర్య వాస్తవం:ఆగస్టు.



చిత్తూరు జిల్లా, ఏపీ తెలుగు నాడు మెడికల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా బంగారుపాళ్యం కు చెందిన ఎన్. శరత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గా బి.బానుప్రకాష్, ను ఎన్నుకున్నారు. స్టేట్ ఏపీ తెలుగునాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు స్టేట్ ప్రధానకార్యదర్శి వారి ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొనందున వారికి మరియు తెలుగు నాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ వారందరికీ పేరుపేరునా శరత్ కుమార్ ధన్యవాదములు తెలియజేశారు.

## అర్జీదారులకు న్యాయమైన పరిష్కారం చూపాలి..! -తహసిల్దార్ జి.వి. మధురవాణి

దువ్వూరు, సూర్య వాస్తవం : మండల ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించే అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని తహసిల్దార్ జీవి మధురవాణి మండల అధికారులను ఆదేశించారు. సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ మధురవాణి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ





ప్రజలు ఇచ్చిన అర్జీలకు అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ జరిపి వారికి న్యాయం చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు వివిధ రకాల అర్జీలు అందించారు .వీటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని మండల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు వరలక్ష్మి, సౌజన్య, డిప్యూటీ తహసిల్దార్ అలీ ఖాన్ ,వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## పెనుకొండ డీఎస్పీగా ఆర్ల శ్రీనివాసులు

అనంతపురం (సూర్య వాస్తవం):
శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ డీఎస్పీగా ఆర్ల శ్రీనివాసులు నియమితులయ్యారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ శాఖలో చేరినప్పటి నుంచి ఆయన ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎస్.ఐగా, సీఐగా, డీఎస్పీగా సమర్థవంతంగా పని చేశారు. అనంతపురం దిశ దీస్పీగా పని చేస్తూ.. ఎన్నికలకు ముందు ఆయన కర్నూలు జిల్లాకు బదిలీ అయిన సంగతి తెలిసిందే. ఇప్పుడు తిరిగి పెనుకొండ డీఎస్పీగా రావడం విశేషం. ఉమ్మడి జిల్లాపై మంచి అవగాహన, పట్టు కలిగిన డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులు రావడం అసాంఘిక శక్తుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.



## కరాటేలో సత్తా చాటిన హిందూపురం విద్యార్థులు

హిందూపురం టౌన్ ఆగస్టు 5. (సూర్య వాస్తవం)
కర్ణాటకలో జరిగిన 11వ షోటో కన్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో హిందూపురం విద్యార్థులు ప్రతిభ చాటినట్లు సీనియర్ కరాటే మాస్టర్ రఫీక్ ఆహ్మద్, జనార్ధన్ రెడ్డి. రియాజ్ బాషా సోమవారం తెలిపారు



హిందూపురం ఎల్ ఆర్టీజీ పబ్లిక్ స్కూల్, డీవీడీ బీఎస్ చిన్మయ విద్యాలయ, లోటస్ పబ్లిక్ స్కూల్, శాసనకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ విద్యార్థులులోని 38 మంది పాల్గొని బహు మతులు అందుకున్నట్లు మాస్టర్ రఫీక్ తెలిపారు.

## నార్పల నూతన తహసీల్దార్ అరుణ కుమారి బాధ్యతలు స్వీకరణ

నార్పల సూర్య వాస్తవం: మండల నూతన తహశీల్దారుగా అరుణకుమారి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సమక్షంలో బాధ్యతలు చేపట్టారు.ఈసందర్భంగా నూతన తహసీల్దార్ మాట్లాడుతూ అందరి సహకారంతో మండల అభివఅద్ధికి కృషి చేస్తానని గతంలో నార్పల మండలంలో ఉపాధ్యాయనీగా, తహశీసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన అనుభవం ఉందన్నారు. నార్పల మండలం పైన పూర్తిస్థాయిలో తనకు పట్టు ఉందని మండల రైతులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు అందరికి అందుబాటులో ఉంటూ అందరి సహకారంతో మండలాభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానన్నారు.నూతన తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన అరుణ కుమారుని డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మీ నర్సింహులు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది వీఆర్వోలు స్వాగతం పలికారు. అనంతరం పలువురు మండలాధికారులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ,ప్రజా ప్రతినిధులు తదితరులు తహసిల్దార్ అరుణకుమారిని మర్యాదపూర్వకంగా కలిశారు.అభినందనలు తెలిపారు.



## బాల్య వివాహాలు ప్రాణాంతకం

అనంతపురం (సూర్య వాస్తవం):
శారీరకంగా ఎదిగీ ఎదగని వయస్సులో పెళ్లి చేయడమంటే అమ్మాయిల జీవితాలను ప్రమాదంలోకి నెట్టినట్లేనని ఐసీడీఎస్ అనుబంధం ఐసీపీఎస్ సోషల్ కౌన్సెలర్ వెంకట్ కుమార్ హెచ్చరించారు. ఐసీడీఎస్ పీడీ డాక్టర్ బీఎన్ శ్రీదేవి ఆదేశాల మేరకు డీసీపీఓ మంజునాథ నేతృత్వంలో అనంతపురం అరవింద నగర్ లోని శ్రీకృష్ణదేవరాయ హైస్కూల్ లో



సోమవారం ఏర్పాటు చేసిన సదస్సులో బాల్య వివాహాలతో కలిగే అనర్థాలు పై అవగాహన కల్పించారు. అమ్మాయిలకు 21, అబ్బాలకు 23 ఏళ్లు వచ్చాకే పెళ్లిళ్లు చేయాలని సూచించారు. లేదంటే ప్రాణాంతకమేనని హెచ్చరించారు. బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించిన నేరమేనని, అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. పిల్లలు మంచిగా చదువుకొని జీవితంలో స్థిరపడ్డాకే పెళ్లిళ్లు చేయాలని సఖి – వన్ స్టాప్ సెంటర్ మేనేజర్ శాంతామణి అన్నారు. హెచ్.ఎం శాంసంగ్ కుమార్, మహిళా పోలీస్ రేష్మా, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నల్లచెరువు ఆగస్ట్ 05 సూర్య వాస్తవం :
మండల కేంద్రం నల్లచెరువు అంబేద్కర్ కాలనీ వాసి తెలుగుదేశం పార్టీ వీరాభిమాని పెద్ద రెడ్డప్ప ఆదివారం ఉదయం అనారోగ్య కారణంగా మృతి చెందారు. పెద్దరెడ్డప్ప కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు.పెద్ద రెడ్డప్ప మృతి విషయం తెలుసుకున్న మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ జెడ్పిటిసి వాదలపల్లి అబ్దుల్ ఖాదర్ పెద్ద రెడ్డప్ప మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పెద్ద రెడ్డప్ప కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు.తెలుగుదేశం పార్టీ తరఫున పెద్ద రెడ్డప్ప కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుమారుడు షరీఫ్,టీచర్ షఫీ,తదితరు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతులు పంటలను నమోదు చేయించుకోండి

నార్పల సూర్య వాస్తవం:
మండలంలో పంటలు సాగుచేసిన రైతాంగం వ్యవసాయాధికారులను సంప్రదించి రైతుసేవ కేంద్రాల వద్ద నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి సి. చన్న వీరాస్వామి తెలిపారు. ఈయేడాది ఖరీఫ్ కాలానికి ఈ-పంట నమోదు ప్రక్రియ ఈనెల01 నుంచిప్రారంభ మైందన్నరు.సెప్టెంబర్30వరకు ఈకార్యక్రం నిర్వహిస్తారు. నార్పల మండలంలో 2024 ఖరీఫ్ కాలానికి సంబంధించి వ్యవసాయ పంటలు సరాసరి మొత్తము 15,382 ఎకరాలు సాగు చేస్తారన్నారు. ఇప్పటివరకు 2024 ఖరీఫ్ కాలానికి సంబంధించి వ్యవసాయ పంటలు 3,525 ఎకరాలు మాత్రమే సాగు చేయడం జరిగిదన్నారు. ఇందులో వేరుశనగ పంట 2,250 ఎకరాలు, కంది పంట 545 ఎకరాలు, మొక్కజొన్న పంట 680 ఎకరాలు, మిగతా వ్యవసాయ పంటలు 50 ఎకరాల వరకు సాగు చేయడం జరిగిదన్నారు. వ్యవసాయ పంటలు సాగు చేసిన రైతులు తమ సంబంధిత రైతు సేవా కేంద్రంలో వారిని సంప్రదించి ఖరీఫ్ 2024 కు సంబంధించి ఈ పంట నమోదు చేసుకోవాలన్నారు. ఈ- పంట నమోదు చేసుకోవడం వల్ల ఏదైన ప్రకృతి విపత్తులు జరిగినప్పుడు పంటలు దెబ్బతిన్న యెడల ప్రభుత్వం మంజూరు చేయు పెట్టుబడి రాయితీ, పంటల బీమా సొమ్ము ,పంట మీద తీసుకున్న రుణాల మీద వడ్డీ మాఫీ పథకము వల్ల రైతులకు సాయం అందుతుందన్నారు. అందువల్ల పంటలు సాగు చేసిన ప్రతి రైతు తమ



సంబంధిత రైతు సేవ కేంద్రాల వారిని సంప్రదించి పంట నమోదు చేసుకోవాలని, ఈ పంట నమోదుకు చివరి గడువు ఈ యేడాది సెప్టెంబర్ 30 ముగుస్తుందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

# ఏ.టి.ఎం దొంగతనాల ఘటన పై జిల్లా ఎస్పీ సీరియస్

-రాత్రి వేళ గస్తీలు పెంపు. జిల్లాలోని ఏటిఎం సెంటర్లు, బ్యాంకుల వద్ద పటిష్ట భద్రత
-ఏటిఎం దొంగతనాల కేసుల ఛేదింపునకై రంగంలోకి ప్రత్యేక పోలీసు బృందాలు
-జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఎస్సైలు, సి.ఐ లే కాకుండా రాత్రివేళ భద్రత పర్యవేక్షిస్తున్న డీఎస్పీలు

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):
జిల్లాలో రెండు మూడ్రోజుల కిందట జరిగిన గార్లదిన్నె, అనంతపురం ఏ.టి.ఎం కేంద్రాల దొంగతనాల ఘటనల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఈ ఘటనలను సీరియస్



గా తీసుకున్నారు. ఒకవైపు జరిగిన చోరీలను ఛేదింపు కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపుతూనే మరోవైపు ఈతరహా చోరీలు జరుగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా ఎన్ని ఏటిఎం సెంటర్లు ఉన్నాయి, వాటి భద్రతపై సమీక్ష చేశారు. ఏటిఎం ల వద్ద సెక్యూరిటీ గార్డులు, సిసి కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు సంబంధిత పోలీసుల పర్యవేక్షణ తథ్యంగా భావించి ఆదిశగా చర్యలు చేపట్టారు. ఎస్సైలు, సి.ఐ లే కాకుండా డీఎస్పీలు సైతం రంగంలోకి దిగి అర్ధరాత్రి వేళ తనిఖీ చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా రాత్రివేళ గస్తీలు పెంచారు. ఏటిఎం సెంటర్లు, బ్యాంకుల వద్ద భద్రతను పటిష్టం చేశారు. ఆయా పోలీసు అధికారులు, సిబ్బంది తమ పరిధుల్లో ఉన్న ఏటిఎం కేంద్రాలు, బ్యాంకులను సందర్శించి కాపాలాగా ఉన్న సెక్యూరిటీ గార్డులు,



బందోబస్తులో ఉన్న పోలీసులు అప్రమత్తంగా ఉన్నారో లేదో సరి చూసుకుంటున్నారు. దీంతోపాటు జిల్లా వ్యాప్తంగా రాత్రి వేళ వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. ప్రతీ వాహనాన్ని చెక్ చేసి ఎక్కడి నుంచీ వస్తోంది, ఎక్కడికి వెళ్తోంది, ఏమి రవాణా/సరఫరా చేస్తున్నారో ఆరా తీస్తున్నారు. ఇతర రాష్ట్రాలానుండీ జిల్లా మీదుగా వచ్చి వెళ్లే వాహనాలను మరింత లోతుగా చెక్ చేస్తున్నారు.

# పులమతి సడ్లపల్లి గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ సంబరాలు

హిందూపురం రూరల్ ఆగస్టు 5(సూర్య వాస్తవం)
సుప్రీంకోర్టు తీర్పు తో ఎమ్మార్పీఎస్ పోరాటం ఫలించిందని హర్షం వ్యక్తం చేస్తూ లేపాక్షి మండలంలోని పులమతి,సడ్లపల్లి గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు,ఈ సందర్భంగా లేపాక్షి మండల ఎమ్మార్పీఎస్ కన్వీనర్ నారాయణప్ప ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు ఎంతో ఆనందంతో ప్రధాని మోడీ,సీఎం చంద్రబాబు నాయుడు ఎమ్మార్పీఎస్ పోరాటయోధుడుమందకృష్ణ మాదిగల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు మాదిగల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ బాణసంచారాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు ,గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగల చేస్తున్న పోరాటాన్ని అర్థం చేసు కొన్న భారత అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మాదిగల జీవితాంతం న్యాయస్థానానికిరుణపడి ఉ ంటారని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు,ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లలోమాదిగులకు న్యాయం చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా మంద కృష్ణ మాదిగ సారథ్యంలో తెలుగు రాష్ట్రాలలో అనేక పోరాటాలు చేయడం జరిగిందని ఈ పోరాటాల్లో కొంతమంది మంది ఇబ్బందులు పడగా మరి కొంతమంది అసువులు బాసారని వారి పోరాటలఫలితంగా నేడు ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు



ఎస్సీ వర్గీకరణతో విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో మాదిగలకు న్యాయం జరిగే అవకాశం ఉందని వారు తెలిపారు ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నరేంద్ర, నాని సాయి కృష్ణ మోహన్, ప్రశాంత్ బాబు, గంగాధర్ నంజుండప్ప .బాలచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 8న 48 పాఠశాలల్లో విద్య కమిటీ ఎన్నికలు

నార్పల సూర్య వాస్తవం:
ఈనెల08న మండలంలోని 48 పాఠశాలల్లో విద్య కమిటీ ఎన్నకలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారులు కృ ష్ణయ్య ప్రకటించారు. సార్వత్రిక ఎన్నికలు ముగిసిన రెండు నెలల్లోనే పల్లెల్లో మరో ఎన్నికలకు విద్యార్థుల తల్లి దండ్రులతోపాటురాజకీయ పార్టీల నాయకులు సిద్ధమయ్యారు. నార్పల మండలంలో 34 ప్రాథమిక పాఠశాలలు, నాలుగు ప్రాథమికోన్నత పాఠశాలలు, ఆరు ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా గాంధీ పాఠశాల,బిపప్పురు అంబేద్కర్ గురుకుల పాఠశాల ఒకటి. మొత్తం 48 పాఠశాలలకు ఈనెల 8న ఎన్నికలు జరగనున్నాయని ఎన్నికల



విధివిధానాలపై స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం మధ్యాహ్నం మండలంలోని అందరూ ప్రధానోపాధ్యాయు లతో సమావేశం నిర్వహించామని మండల విద్యాధికారులు కృష్ణయ్య,పి. నారపరెడ్డిలు తెలిపారు. పాఠశాల యాజమాన్యం సంఘం(ఎస్ ఎం సి) ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. 8న ఎన్నికలు జరుగనున్నాయి. అయితే ఎన్నికలకు కేవలం మూడు రోజులే గడువు ఉండటంతో అధికార పార్టీలో పలు గ్రామాల్లో ఎస్ఎంసీ చైర్మన్ కోసం తీవ్ర పోటీ నెలకొన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే పదవి ఆశిస్తున్న నాయకులు అధికార పార్టీ ముఖ్య నాయకులను ప్రసన్నం చేసుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో పాఠశాల ఎన్నికలలో గట్టిపోటీ తప్పేలా లేదు. అయితే అధికార పార్టీ నాయకుల మధ్య తీవ్ర పోటీ ఉన్నట్లు తెలుస్తుంది. ఈ ఎన్నికల్లో చైర్మన, వైస్ చైర్మనతోపాటు సభ్యులు ఉంటారు. ఇప్పటికే ఆశావహులు విద్యార్థుల తల్లిదండ్రుల ఇండ్ల వద్దకు వెళ్లి మరి మద్దతు ఆశిస్తున్నట్లు సంచారం. చైర్మన్ పదవికి పోటీ పెరిగింది. గత ప్రభుత్వ హయాంలో పాఠశాల అభివృద్ధి పేరుతో నాడు నేడు పనులను అమలు చేశారు.అందులో చాలా పనులు అసంపూర్తిగా ఉన్నాయి.నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం పనులు మిగిలిపోయిన పనులకు నిధులు మంజూరు చేస్తారని, వాటితో పనులు పూర్తి చేయవచ్చని పలువురు ఆశిస్తున్నారు. దీంతో చైర్మన్ పదవికి పోటీ మరింత పెరిగింది. ఉన్నత పాఠశాలల్లో పోటీ మరీ తీవ్రంగా ఉంటుంది. చైర్మన పదవికి కొన్నిచోట్ల పదుల సంఖ్యలో బరిలో దిగుతున్నట్లు సమాచారం.ఇదిలా ఉంటే ఇటీవల కాలంలో విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేస్తామని కార్పొరేట్ విద్యను అందిస్తామని వెల్లడి చేయడంతో ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు అధికం కావడంతో పేద, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వ పాఠశాలలపై మొగ్గు చూపుతున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలో , కస్తూరిబా పాఠశాలల్లో అయితే సీటు దొరకాలంటే మంత్రుల సిఫార్సు లేఖలు ఇచ్చినా లభ్యం కాలేదనేది జగమెరిగిన సత్యం. ఇలాంటి పాఠశాలలకు చైర్మన్ గా ఉంటే ఎంతో కొంత పేదలకు సాయం చేయవచ్చన్న ఆలోచన కూడా కొంతమందిలో బలంగా ఉంది. కొన్నిచోట్ల అయితే అధికార పార్టీకి చెందిన నాయకులు, మండల స్థాయి నాయకులు సైతం పోటీ పడుతున్నారు.
బిఎన్నికలు ప్రక్రియ జరిగేది ఇలా%ా%ప్రభుత్వం జారీచేసిన నిబంధనల ప్రకారం ప్రతి తరగతి నుంచి ముగ్గురు విద్యార్థుల తల్లిదండ్రులను ఎన్నుకుంటారు. ఇందులో ఎస్సీ, బీసీ, ఓసీ, రిజర్వేషనతోపాటు ఖచ్చితంగా ఇద్దరు మహిళలకు ప్రాధాన్యం ఉంటుంది. ఈ ప్రక్రియకు ముందే విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలలో సమావేశపరిచి అభిప్రాయాన్ని సేకరిస్తారు. ఆ తరువాత విద్యార్థుల తల్లిదండ్రుల ఓటరు జాబితాను పాఠశాలలో బోర్డుపై ప్రకటించుతారు. ఏవైనా అభ్యంతరాలుంటే వాటిని తొలగిస్తారు.ఈనెల 8న ఉదయం ప్రతి తరగతినుంచి ఎన్నుకున్న సభ్యులతో మధ్యాహ్నం 2 గంటలకు చైర్మన, వైస్చైర్మన్ ఎన్నిక ప్రక్రియ జరుగుతుంది. అనంతరం వారిచేత ప్రమాణస్వీకారం చేయిస్తారు. వీరి పదవికాలం రెండేళ్లపాటు ఉంటుంది. ఎన్నుకోబడిన వారు పాఠశాల అభివృద్ధి నిర్వహణ, విద్యాప్రమాణాలు పెంచి, నగదుకు సంబంధించిన లావాదేవీలు ఎస్ఎంసి చైర్మన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుల సంతకాలతో జరుగుతాయి. ప్రతి పాఠశాలలో ఎస్ఎంసి చైర్మన్ వైస్ చైర్మన్ కమిటీ సభ్యులతోపాటు ఆ పాఠశాలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయుడు, సీనియర్ ఉపాధ్యాయుడు, స్థానిక అంగన్వాడి కార్యకర్త ఏఎన్ఎం, వార్డు మెంబర్ ఎక్స్అఫిషియో సభ్యులుగా ఉంటారు.

## రాష్ట్ర డిజిపిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన అనంతపురం జిల్లా ఎస్పీ

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ద్వారకా తిరుమలరావు ని



సోమవారం నాడు మంగళగిరి రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు అనంతపురం జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ .

## సూపర్-6 హామీలకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది... పరిటాల సునీత

-వైసీపీ దీనిపై అనవసర రాద్ధాంతం చేస్తోంది
-ఐఏఎస్ లకు గౌరవం తెచ్చేలా తొలి సమావేశం జరిగింది
-పేదరిక నిర్మూలనకు చంద్రబాబు తీసుకున్న నిర్ణయంపై హర్షం
-అధికారులు, అనధికారుల రాకతో బిజీ బిజీగా గడిపిన సునీత

అనంతపురం (సూర్య వాస్తవం):
గత ఐదేళ్లలో ఐఏఎస్ లు, ఐపీఎస్ ల గౌరవం తగ్గించేలా పాలన సాగిందని.. కానీ మా ప్రభుత్వం వచ్చాక చంద్రబాబు గారి తొలి సమావేశంలోనే వారికి గౌరవం తెచ్చేలా నిర్ణయాలు తీసుకున్నారన్నారు. అధికారులంటే పాలకులకు సేవకులు కాదు.. ప్రజలకు సేవకులు అన్న విషయాన్ని ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారన్నారు. సోమవారం అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయానికి అధికారులు, అనధికారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో ఆమె బిజీ బిజీగా గడిపారు. అధికారులతో పలు అంశాల పై రివ్యూ నిర్వహించారు. అలాగే ప్రజలు,





కార్యకర్తలతో సమస్యలు అడిగి తెలుసుకుని.. వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక జరిగిన తొలి కలెక్టర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మీద ఆమె హర్షం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాల పై వైసీపీ చేస్తున్న విమర్శలకు ముఖ్యమంత్రి చంద్రబాబు క్లారిటీ ఇచ్చారన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. వంద రోజుల ప్రణాళికతో ముందుకెళు న్నారన్నారు. ముఖ్యంగా పేదరిక నిర్మూలనలో భాగంగా ప్రతి నెల ఒకటవ తేదిన పేదల సేవలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం తీసుకుని రావడం హర్షనీయమన్నారు. మనం ఎంతో అభివృద్ధి చెందుతున్నామని భావిస్తున్నప్పటికీ.. ఇంకా చాలా మంది నిరుపేదలు కడు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. మేము గ్రామాలకు వెళ్లినప్పుడు ఇలాంటి వారిని చాలా మందిని చూశామన్నారు. అందుకే వారి జీవితాల్లో మార్పు తేవాలంటే వ్యక్తిగతంగా వారి కుటుంబాన్ని పైకి తీసుకుని రావాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి పేదల సేవలో కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. కచ్చితంగా తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంతో పాటు అన్ని వర్గాలను ఉన్నత స్థితికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు.

## పోలీస్ పరిష్కార వేదిక కు 113 వినతులు

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):
జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించిన " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు ప్రజల నుండీ 113 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా ఎస్పీ





కె.వి.వి మురళీకృష్ణ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ మరియు అనంతపురం డీఎస్పీ టివివి ప్రతాప్ లు ప్రజల నుండీ పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ వచ్చిన ప్రజలు స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. అదనపు ఎస్పీలు, డీఎస్పీ పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈకార్యక్రమంలో ఎస్బి సి.ఐ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# డిసిఓను సస్పెండ్ చేయాలి

అనంతపురం ఆగస్టు 5 టౌన్ (సూర్య వాస్తవం)
డిసిఓను వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ దళిత సంఘాల ఆధ్వర్యంలో సోమవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతపురం జిల్లాలో ఖాళీగా ఉన్న సీట్లను వెంటనే భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించిన డిసిఓ నిర్లక్ష్య వైఖరితో పేద ప్రజలకు పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా వ్యవహరిస్తున్న డిసిఓను వెంటనే సస్పెండ్ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నిర్లక్ష్య వైఖరి కారణంగా వేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని ఈ అంశానికి సంబంధించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నగరంలోని జిల్లా కలెక్టరేట్ ఎదుట రోడ్డుపై బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు.



## ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైన శ్రీ హైత్రీయ సిల్క్స్ శారీస్ షోరూమ్

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



చేతుల మీదుగా సోమవారం స్థానిక శివాలయం సెంటర్ నందు బిసి నాయకులు పట్టుపోగుల పుల్లయ్య ఏర్పాటు చేసిన శ్రీ హైత్రియ సిల్క్స్ శారీస్ షోరూమ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు అనువైన ధరలకు మంచి వస్త్రాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ప్రొద్దుటూరు క్రీడాకారులు ఎంపికయ్యారని మాస్టర్ సలీం తెలిపారు. ఈనెల అనంతపురం జిల్లా తాడిపత్రి లో న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో 12వ సబ్ జూనియర్, 7 వ కేడేట్ రాష్ట్ర స్థాయి పోటీలకు మన ప్రొద్దుటూరు పట్టణం నుండి మైస్పేస్ తైక్వాండో క్లబ్ క్రీడాకారులు సుమారు 9 మంది పాల్గొనగా, సబ్ జూనియర్ అండర్ 20



కేజీ ల విభాగంలో వి.ఫాతిమా బంగారు పతకం, బాలుర విభాగంలో లో హుస్సేన్ కాంస్య పతకం, అలాగే కాడెట్ బాలికల అండర్ 41 విభాగంలో ఖాన్సా రూహుల్లా బంగారు పతకం, బాలుర విభాగంలో లో షణ్ముఖ రజత పతకం, ఖిజర్, మూస లు కాంస్య పతకాలు సాధించారని వివరించారు. బంగారు పతకాలు సాధించిన ఫాతిమా, ఖాన్స రుహుల్లలు వచ్చే నెల జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని తెలిపారు. మంచి ప్రాక్టీసు ఇచ్చిన ఇన్స్ట్రక్టర్ ఇస్మాయిల్, తస్లీమా, సాయి కళ్యాణ్ లను ఆయన, మాస్టర్ భాష లు అభినందించారు.

## శివోహం అధ్యక్షుడు రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): శివోహం అన్నప్రసాద సేవా సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, ఆయన ధర్మపత్ని కవిత, కుటుంబ



సభ్యుల సహకారంతో సోమవారం స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ప్రతి సోమవారం నిర్వహించే అన్నప్రసాద సేవలో భాగంగా ఆయన సహకారంతో దాదాపు 800 మందికి అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఉపాధ్యక్షులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, విజయకుమార్, లింగారెడ్డి, కల్లూరు ప్రభాకర్ రెడ్డి, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎంసీ ఎన్నికలు ప్రశాంతగా జరిగేలా చూడాలి

### ఎస్ఎంసీ ఎన్నికలపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన ఎంఈఓ విలియం రాజు

సిద్దవటం సూర్యవాస్తవం

ఎస్ఎంసీ ఎన్నికలు ప్రశాంతగా జరిగేలా ప్రధానోపాధ్యాయులు చూడాలని ఎంఈఓ విలియం రాజు తెలిపారు. సిద్దవటం ఎంఈఓ కార్యాలయంలో సోమవారం ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ సిద్దవటం మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు సంబంధించిన ఎస్ఎంసీ ఎన్నికలపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు భయభ్రాంతులకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా వ్యవహరించాలన్నారు. ఒక్కో తరగతి నుంచి ముగ్గురిని ఎన్నుకోవాలని ముగ్గురిలో ఇద్దరు మహిళలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గం నుంచి ఒకరు, బీసీ, మైనారిటీ వర్గాల నుంచి ఒకరు, జనరల్ నుంచి ఒకరిని ఎన్నుకోవాలని వారిలో ఇద్దరు మహిళలను సభ్యులుగా ఎన్నుకోవాలన్నారు. ఎన్నికైన సభ్యులు ఎస్ఎంసీ ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్ పదవుల్లో ఒక మహిళ తప్పనిసరిగా ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 అరుణ, జిల్లా నోడల్ అధికారి ప్రసాద్ రెడ్డి, సిద్దవటం, బెటాలియన్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, నాగ మునిరెడ్డి, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.




## ముఖ్య మంత్రి గారూ! రాయల సీమ సమస్యలపై దృష్టి పెట్టండి

### కాంగ్రెస్ నేత, డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

వేంపల్లి.సూర్య వాస్తవం:

ఒకనాడు రతనాల సీమగా పేరుగాంచిన రాయల సీమ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా రాళ్ళ సీమగా మారిపోయిందని. రాయలసీమకు నవమోసాలు జరిగాయని. కనీసం ఇప్పుడైనా సీమ వాసి అయిన ముఖ్యమంత్రి సీమ సమస్యలపై దృష్టి సారించాలి.



అమరావతిపై చూపుతున్న శ్రద్ధ లో కనీసం పదవ వంతైనా సీమపై పెట్టాలని పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా మీడియా ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి కొన్ని ముఖ్యమైన విషయాలు తీసుకెళ్ళన్నారు. 1.విభజన చట్టం లో సెక్షన్ 46 ప్రకారం రాయలసీమకు ,ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ క్రింద కేంద్రం రు 24,350 కోట్ల నిధులు ఇవ్వాలి.ఇప్పటివరకు కేవలం రు 1050 కోట్లు ఇచ్చింది.మిగిలిన నిధులు తెప్పించి సీమను అభివృద్ధి చెయ్యాలి

2.విభజన చట్టం లో 13వ షెడ్యూల్ ప్రకారం కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం నిర్మించాలి. అన్ని హంగులు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నిర్మాణం కాలేదు. దీనిపై ముఖ్యమంత్రి దృష్టి సారించాలి.

3.శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాజధాని, హైకోర్టు ల్లో ఒకదానిని రాయలసీమలో ఏర్పాటు చేయాలి. కానీ ఒక్కటి కూడా ఏర్పాటు కాలేదు. హై కోర్టును గానీ, కనీసం హైకోర్టు బెంచి ని గానీ సీమలో ఏర్పాటు చేయాలి.

4.విభజన చట్టం లో సెక్షన్ 85 ప్రకారం కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఆంధ్ర ప్రదేశ్ లో ఏర్పాటు చెయ్యాలి. ఇప్పటికీ తెలంగాణాలోనే ఉంది. సీమకు తరలించే ఏర్పాటు చేయాలి.

5.జగనన్న ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వని కారణంగా కడప - రాయచోటి - బెంగుళూరు నూతన బ్రాడ్ గేజ్ లైన్ పనులు నిలిచిపోయాయి. మ్యాచింగ్ గ్రాంట్ నిధులు వెంటనే విడుదల చేసి పనులు పునః ప్రారంభించాలి.

6.రాయలసీమలోనే వ్యవసాయ మోటార్లు ఎక్కువ.వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించాలని జగన్ ప్రభుత్వం జీవో 22 జారీ చేసింది.ఈ జీవో ను వెంటనే రద్దు చేయాలి.

7.రాయలసీమకు ప్రాణాధారమైన తెలుగు గంగ,గాలేరు నగరి,హంద్రీ నీవా ప్రాజెక్టులకు నిధులు విడుదల చేసి త్వరగా పూర్తి చేయాలి.

8.ఎగువ రాష్ట్రాలైన కర్నాటక అక్రమంగానిర్మిస్తున్న ఆల్మట్టి పెంపు,ఎగువ భద్ర,తెలంగాణా లో అక్రమంగా నిర్మిస్తున్న పాలమూరు రంగా రెడ్డి, డిండి ఎత్తి పోతల ప్రాజెక్టులను అడ్డుకోవాలి. భారత్ మాల పథకం లో భాగంగా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన కృష్ణా నదిపై సిద్దేశ్వరం వద్ద తీగల వంతెన బదులు బ్యారేజితో కూడిన వంతేన నిర్మించెటట్లు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలి. వీటన్నింటిపై ప్రత్యేక దృష్టి పెట్టి సాధించాలని కోరారు

## మురుపాలు బిడ్డకు మొట్ట మొదటి టీకా - సిడిపిఓ హైమావతి

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):

మురుపాలు బిడ్డకు మొట్ట మొదటి టీకా అని సిడిపిఓ హైమావతి తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలోని స్త్రీ శక్తి భవన్ లో ఐసిడియస్ ప్రాజెక్టు ప్రొద్దుటూరు అర్బన్ పరిధి లోని సి.డి.పి.ఓ హైమవతి ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సిడిపిఓ హైమావతి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే 1 గంటలోపు బిడ్డకు ఇచ్చే ముర్రుపాలు ఎంతో పోషకాలు విలువలు కలిగిన ముర్రుపాలు బిడ్డకు మొట్ట మొదటి టీకా అని తెలయజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రొద్దుటూరు మునిసిపల్ కమీషనర్ రఘునాథరెడ్డి గర్భవతులకు, తల్లులకు సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం నుండి లభించే పథకాలను గురించి వివరించారు. తల్లిపాలు బిడ్డకు అందించటం వలన బిడ్డకు ఆప్యాయత, అనుబంధం ఏర్పడుతుందని తెలిపారు. తల్లి పాల ద్వారా బిడ్డకు సరైన పోషణ లభిస్తుందన్నారు. తల్లి పాలలో, తల్లి నుండి బిడ్డకు కావలసిన పోషక విలువలు అందుతాయని తల్లిపాలు త్రాగించడం వలన బిడ్డకు డయేరియా రాదని, అంటువ్యాధులు రావని వివరించారు. పోతపాల వలన కలుగు నష్టాలను గురించి తెలిపారు. పోతపాలలో కలుషితం ఎక్కువగా ఉండడం వలన తల్లిపాలు మాత్రమే బిడ్డకు సరైన ఆహారమని సూచించారు. హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిల్లలకు వయస్సుకు తగిన టీకాలు ఇప్పించవలెనని తెలియజేశారు. హెల్త్ ఎడ్యుకేటర్ శివ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగష్టు 1 వ తేదీ నుండి 7వ తేదీ



వరకు తల్లిపాల వారోత్సవాలు జరుపుచున్నామని, పిల్లలకు 6 నెలల లోపు కేవలం తల్లిపాలు ఇప్పించటం వలన తల్లిపాలలో ఇమ్యునోగ్లోబిన్ ఉంటుందని, కావున పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని తెలిపారు. తల్లిపాలు బాగా జీర్ణమవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

### జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్

కడప బ్యూరో సూర్యవాస్తవం

జిల్లాలోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వస్తారని అర్జీదారుల సమస్యలను



అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను డిఆర్వో గంగాధర్ గౌడ్ ఆదేశించారు. కలెక్టరేట్ లోని స్పందన హాల్లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ, రీ ఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్క రించాలన్నారు. ఎర్రగుంట్ల మండలం ఇందిరానగర్ కు చెందిన చంద్రగిరి మున్నమ్మ కోడూరు గ్రామం నందు భూమి కలగని సర్వే నెంబరు 595/1 లో 1.06 సెంట్ల భూమి కలదని భూమిని ఆన్లైన్ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బద్వేల్ మండలం కొంగలపాడు గ్రామానికి చెందిన బి సుబ్బారెడ్డి కోర్టు ధిక్కరణ కింద ఉ ందని జిల్లా కలెక్టర్ వారు పర్యవేక్షణ జరిపించాలని విన్నవించారు. మైదుకూరు మండల కేంద్రానికి చెందిన జి వెంకటసుబ్బయ్య వృద్ధాప్య పెంచను మంజూరు చేయించాలని జిల్లా రెవిన్యూ అధికారికి వారికి అర్జీ ద్వారా విన్నవించారు. సిద్ధవటం మండలం జంగాలపల్లికి చెందిన నంద్యాల చిన్న వెంకటసుబ్బన్న తన ఇంటికి కరెంటు పది రోజులుగా లేదని న్యాయం చేసి వెంటనే కరెంటు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు పంట పండించడం కోసం పడరాని కష్టాలు

### - ఉల్లి పంటకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్న రైతు

దువ్వూరు, సూర్య వాస్తవం :

రైతు తన పంటను కాపాడడం కోసం ఎన్నో కష్టాలు పడుతున్నారని ఉల్లి పంటకు ట్యాంకర్ల ద్వారా నీరును పారగాడుతున్న రైతు కష్టాలు. దువ్వూరు మండలంలోని మీర్జా ఖాన్ పల్లె గ్రామంలో సారుకోళ్ల రాజా అనే రైతు రెండు ఎకరాలు పెద్ద బళ్లారి ఉల్లి పంటను సాగు చేశారు. పంటకు రెండు తల్లు బోరు ద్వారా నీటిని పారగట్టాడు. గత వారం రోజుల నుంచి బోరుకు నీరు రావడం లేదు. వర్షం పై ఆధారపడి వర్షం వస్తే బోర్ కు నీళ్లు వస్తాయని పంటలు సాగు చేశారు. ఉల్లి పంట బాగా మొలకెత్తడం చూసి పంటను చెడగొట్టుకోలేక పది కిలోమీటర్ల దూరం నుంచి మైదుకూరు మండలం శ్రీనగర్ గ్రామంలోని బోరుబావి నుంచి ట్యాంకర్ల ద్వారా



ఉల్లి పంటకు నీరు పారగోడుతున్నారు. ఒక తడి పారగడితే తర్వాత వర్షాలు కురిస్తే, తన బోరుకు నీళ్లు వస్తాయి అని ఆశతో ట్యాంకర్ల ద్వారా ఖర్చు అయినా పంటను నిలుపుదల కోసం కడుతున్నామని రైతు ఆవేదన చెందారు. ఒక ట్యాంకర్ నీటికి 150 రూపాయలు చెల్లిస్తున్నామని, పది కిలోమీటర్ల ట్రాక్టర్ డీజిల్ ఖర్చు ట్యాంకర్ బాడీగ మొత్తం కలిపి 250 రూపాయలు అవుతున్నదని రైతు తెలిపారు. ఇలా రెండు ఎకరాలు నీటిని పారకట్టేందుకు 30 ట్యాంకర్లు పడుతున్నాయని రైతు తెలిపారు. వర్షం రాకపోవడంతో రైతన్న చాలా బాధలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా గ్రామంలో మరో రైతు సారుకోళ్ల కొండయ్య కూడా పెద్ద బళ్ళారి రకం ఉల్లి పంటను సాగు చేశారని, ఇతను కూడా ట్యాంకర్ల ద్వారా నీటిని కడుతున్నారని తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి నిరాశ

అమరావతి,ఆగస్ట్5(సూర్య వాస్తవం):

నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డికి హైకోర్టులో మరోసారి నిరాశే మిగిలింది. ఆయన దరఖాస్తు చేసుకున్న బెయిల్ పిటిషన్లపై ఇవాళ విచారణ చేపట్టిన హైకోర్టు.. ఎలాంటి నిర్ణయం చెప్పకుండానే వాయిదా వేసింది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. కాగా, గన్నవరం టీడీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేసిన కేసులో వైసీపీ నేతల బెయిల్ పిటిషన్లపై కూడా హైకోర్టు విచారణ చేపట్టింది. తదుపరి విచారణను ఈ నెల 8వ తేదీకి వాయిదా వేసింది. పోలింగ్ రోజు రెంటచింతల మండలం పాల్వాయి గేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసం చేయడం, అడ్డుకోబోయిన టీడీపీ పోలింగ్ ఏజెంట్పై దాడి చేయడంతో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై పల్నాడు జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు. పోలింగ్ మరుసటి రోజు కారంపూడిలో అరాచకం సృష్టించడం, అడ్డుకోబోయిన సీఐపై దాడి చేసి కేసుల్లో పిన్నెల్లితో పాటు ఆయన తమ్ముడు, అనుచరులపై కేసులు పెట్టారు. ఈ నాలుగింటిలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ కేసుల్లో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని జూన్ 26న అరెస్టు చేశారు. కోర్టు రిమాండ్ విధించడంతో అప్పటి నుంచి నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్నారు. ఈ కేసుల్లో దిగువ కోర్టులో రెండు సార్లు బెయిల్ కోసం ప్రయత్నించగా న్యాయస్థానం వాటిని కొట్టివేసింది. ఈ క్రమంలో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు విధించే ఏ షరతులకు కట్టుబడి ఉంటానని తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. మరి వచ్చే వారం పిన్నెల్లి బెయిల్ విషయంలో న్యాయస్థానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.



## కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

కడప బ్యూరో సూర్యవాస్తవం :

రాష్ట్ర రాజధాని అమరావతి సచివాలయం 5వ భవనంలో సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి తోపాటు ఉప



ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా, సిసిఎల్ఎ జి.జయలక్ష్మి, పలువురు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, శాఖాధిపతులు, జిల్లా కలెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## నీటి సమస్య పరిష్కరించాలని నిరసన

సిద్దవటం సూర్యవాస్తవం :

మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీలోని మహబూబ్ నగర్లో తాగునీటి సమస్య పరిష్కరించాలని మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలలుగా నీరు సరఫరా కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ట్యాంకర్ల ద్వారా నీరు తోలుతున్నా ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. అధికారులు స్పందించి శాశ్వత నీటి సమస్య పరిష్కరించాలని కోరారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు ఉండే రూల్స్ మాకూ కావాలి: సచివాలయ ఉద్యోగులు

కడప బ్యూరో సూర్యవాస్తవం :




ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు వర్తిస్తున్న రూల్స్ అన్నీ తమకూ వర్తింపజేయాలని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు కోటేశ్వరరావు అన్నారు. 'రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి. రావాల్సిన బకాయిలను మంజూరు చేయాలి. ప్రొబేషన్ డిక్లరేషన్ అయిన నాటి నుంచి జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ కల్పించాలి. ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలి. యూనిఫామ్ విధానాన్ని రద్దు చేయాలి' అని ప్రభుత్వాన్ని కోరారు.

## మోపూరి మునిరెడ్డి మృతికి సంతాపం వ్యక్త పరిచిన రెడ్యం

### వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రెడ్యం

మైదుకూరు సూర్య వాస్తవం:

రాచిన్నాయపల్లెకు చెంది ప్రస్తుతం కడప నగరంలో స్థిరనివాసం ఏర్పరచుకొన్న తమ సమీప బంధువు మోపూరి భాస్కర్ రెడ్డి, మోపూరి రామకృష్ణా రెడ్డి ల తండ్రి మోపూరి మునిరెడ్డి (96) సోమవారం తెల్లవారు జామున అక్షస్మిక%శీ% గా మృతి చెందారని,



వైసీపీ నేత ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్య%శీ% వెంకట సుబ్బారెడ్డి, దువ్వూరు మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు తుమ్మల మస్తాన్ రెడ్డి లు సోమవారం సాయంత్రం చెన్నూరు మండలం రాచిన్నాయపల్లెలోని వారి స్వగృహంలో మోపూరి మునిరెడ్డి మృత దేహం పై పూల మాల వేసి నివాళులు అర్పించి సంతాపం వ్యక్త పరిచారు. ఆయన కుమారులను, కుటుంబ సభ్యుల ను పరామర్శించి జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ధైర్యం, స్థైర్యం, మనో నిబ్బరాన్ని ఇవ్వాలని ప్రార్థించినట్లు రెడ్య%శీ% పేర్కొన్నారు.

## జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

అమరావతి సూర్య వాస్తవం...

ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్. జైనుల్లాఆబెద్దీన్ భాష, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు 50సంవత్సరాలు పూర్తిగా నిండిన ప్రతి ఒక్కరికి పదివేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలని అమరావతి ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్. జైనుల్లా ఆబెద్దీన్ భాష అలియాస్ అభినయ్ కూటమి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర ఎనలేనిదని, వారి సంక్షేమ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడాలని చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే ఇతర రాష్ట్రాలలో జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం అమలు అవుతుందని ఈ విధంగా పరిశీలనకు మన రాష్ట్రానికి చెందిన అధికారులకు ఆదేశాలు పంపాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి కోరారు. అవసరమైతే అధికారులతో పాటు జర్నలిస్టు సంఘాల నాయకులను జత చేసి పంపాలన్నారు. జర్నలిస్టుల విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పులు కూటమి ప్రభుత్వం చేయకుండా అక్రిడేషన్ కమిటీల్లో సభ్యులుగా ఉన్న ప్రభుత్వ అధికారులను తొలగించి వారి స్థానంలో జర్నలిస్ట్ సంఘాల సభ్యులను, కనీసం 50 సంవత్సరాలు నిండి అక్రిడేషన్లు ఉన్న జర్నలిస్టులను ఆ స్థానం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



## బుచ్చినాయుడు కండ్రిగ తహశీల్దార్ గా ఐ. సుబ్రహ్మణ్యం

బి.ఎన్ కండ్రిగ,సూర్య వాస్తవం ప్రతినిధి.



తిరుపతిజిల్లా,బుచ్చినాయుడు కండ్రిగ తహశీల్దార్ గా ఐ. సుబ్రహ్మణ్యం సోమ వారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల విధులు నిర్వహించిన పిదప, బదిలీపై బుచ్చినాయుడు కండ్రిగకు వచ్చారు.ఈ సందర్భంగా తహసీల్దార్ ఐ సుబ్రహ్మణ్యం,రెవిన్యూ సిబ్బందితో, పరిచయ కార్యక్రమంలో సిబ్బందికి, సూచనలు, సలహాలు అందజేశారు. తహశీల్దార్ కు రెవిన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## వరదయ్యపాలెం తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన పి.రాజశేఖర్

వరదయ్యపాలెం,సూర్య వాస్తవం ప్రతినిధి.



వరదయ్యపాలెం తహశీల్దార్ గా పి రాజశేఖర్ సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించారు.అనంతపురం జిల్లా ఎన్నికల విధులు నిర్వహించిన పిదప,బదిలీపై వరదయ్యపాలెం వచ్చారు.ఈ సందర్భంగా తహసీల్దార్ రాజశేఖర్,రెవిన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.తాను రీసర్వే కార్యక్రమంలో ఇదే మండలంలో పని చేయడం వలన మండలంపై కొంత మేర అవగాహన ఉందని ఉన్నారు.పరిచయ కార్యక్రమంలో సిబ్బందికి, సూచనలు,సలహాలు అందజేశారు.

## వ్యక్తి ఆత్మహత్య ..

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి



ఓ వ్యక్తి విషం సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. అలిపిరి పోలీసులు కథనం మేరకు వ్యక్తిగత అవసరాల నిమిత్తం చేసిన సుమారు 5 కోట్ల రూపాయల అప్పులు తీర్చలేక తమిళనాడు రాష్ట్రం కాంచీపురం కడియం పూడికి చెందిన సంపత్ కుమార్ (52) తమిళనాడు నుండి తిరుపతికి వచ్చి 20 రోజులుగా తలదాచుకుంటూ ఆదివారం విషం తీసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి ఆలిపిరి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అలిపిరి ఎస్సై రామస్వామి మృతదేహాన్ని పరిశీలించి తగిన ఆధారాలను గుర్తించారు. మృతి చెందిన సంపత్ కుమార్ బంధువులకు సమాచారం ఇచ్చారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రూయా మార్చురీకి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## దేవరాజన్‌కు సన్మానం

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ కార్యదర్శి జి.దేవరాజన్ ను ఆ పార్టీ రాష్ట్ర నాయకులు సన్మానించారు. రాజకీయాల చర్చిలపై సోమవారం



రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన ఆయనకు ఏపీ రాష్ట్ర ఫార్వర్డ్ బ్లాక్ ప్రధాన కార్యదర్శి పివి సుందర రామరాజ్, ఆంధ్ర తమిళ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామ్ కుమార్ నాడార్, రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్ దేవర్ ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం రాష్ట్ర నాయకులతో భేటీ అయి రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించారు.

## పేద విద్యార్థులకు చేయూత

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ చేతులు అందించారు. ఈ మేరకు సోమవారం ఓటేరు గంగిరెడ్డు కాలనీలో ఆ ట్రస్టు వ్యవస్థాపకురాలు తహసునిసా బేగం పిల్లలకు




అవసరమైన పౌష్టికాహారంతో పాటు నోట్ బుక్స్, ప్యాడ్స్ స్టేషనరీ వితరణ చేశారు. నిరంతరం తమల్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా పిల్లల ఉన్నత ఆశయాలకు ఆకాంక్షిస్తూ వారి విద్యకు అవసరమైన సామగ్రిని అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ ఆర్టీఐ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎన్ చంద్రకళా రెడ్డి, భవ్యశ్రీ, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## సత్యవేడు తహశీల్దారుగా టీవీ సుబ్రమణ్యం

సత్యవేడు,సూర్య వాస్తవం ప్రతినిధి.

తిరుపతి జిల్లా సత్యవేడు తహశీల్దార్ గా టీవీ సుబ్రహ్మణ్యం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో వేరే జిల్లా నుంచి ఎన్నికల విధులు నిర్వర్తించిన తహశీల్దార్ లను వారి వారి జిల్లాలకు ఇటీవల బదిలీ అయ్యారు.ఈ క్రమంలో సత్యవేడు తహశీల్దారుగా టీవీ సుబ్రహ్మణ్యంను నియమిస్తూ జిల్లా కలెక్టర్ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.దీంతో తహశీల్దార్గా టీవీ సుబ్రమణ్యం బాధ్యతలు స్వీకరించడం జరిగింది.



# పరిసరాల పరిశుభ్రతను కాపాడదాం.

### నారాయణవనంలో ప్రజలకు డస్ట్ బిన్ లు పంపిణీ చేసిన కోనేటి సుమన్.

నారాయణవనం,సూర్య వాస్తవం ప్రతినిధి

మన చుట్టూ ఉన్న పరిసరాల పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ పిలుపునిచ్చారు.సోమవారం నారాయణవనం గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు డస్ట్ బిన్ లను పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరు సంపూర్ణ ఆరోగ్య ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి అన్నారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమల ఉత్పత్తి ఉండదని,తద్వారా రోగాలు దరిచేరదన్నారు.ప్రజలందరూ పారిశుధ్యంపై అవగాహన పెంచుకొని ఎక్కడపడితే అక్కడ చెత్తకుప్పలను వేయకుండా ప్రభుత్వం అందించే డస్ట్ బిన్ లోనే వెయాలని కోరారు.ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నేత భాస్కరన్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ ను గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణమూర్తి,డిప్యూటీ డిఇఓ ప్రభాకర్ రాజు,నారాయణవనం సర్పంచ్ గణేష్,పంచాయతీ ఈవో షణ్ముగం,ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ సుకన్య,వెలుగు ఏపీఎం మమత, తెలుగుదేశం పార్టీ నాయకులు ఊరప్ప,కే శివకుమార్, మొయిద్దీన్,పీకే గణేష్,



బాబుచిన్న,దొరైమునిబాబు,పురుషోత్తం,సురేష్,గాండ్ల నాగరాజు,సుధా బాబు,మురుగేశం,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 201 అర్జీలు

### అర్జీలను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలి : డి.ఆర్. ఓ పెంచలకిషోర్

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన అర్జీలను నిర్దేశించిన సమయం



లోపు పరిష్కారం చూపాలని, అలసత్వం వహించరాదని జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ అధికారులను ఆదేశించారు.

సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిఆర్ఓ పెంచల కిషోర్, డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, రామ్మోహన్, నరసింహులు, కోదండ రామిరెడ్డి తో కలిసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సోమవారం పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసల్ సిస్టం ను జిల్లా స్థాయిలో కలెక్టరేట్లో నిర్వహిస్తున్నామని, డివిజనల్, మండల స్థాయిలో ఆయా మండల, డివిజనల్ కార్యాలయాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

శాఖల వారీగా అర్జీల వివరాలు...

రెవెన్యూ శాఖ - 130, ఏ.పి.ఎస్.ఆర్. టి.సి -2, పి.డి.డి.ఆర్.డి.ఏ - 12, డి.ఈ. ఓ -3, పోలీస్ శాఖ- 12, డి.పి. ఓ -4, ఎస్ ఈ ఇరిగేషన్ - 4, ఏ.డి.డిసెబిలిటి - 1, ఏ.డి.సర్వే - 2, డి.ఎం.హెచ్. ఓ -1, ఎం.పి.డి. ఓ -3, ఐ.సి.డి.ఎస్- 2, హ్యాండ్లూమ్ - 4, పశు సంవర్ధక శాఖ - 2, మున్సిపల్ కమిషనర్ - 4, డి.సి. ఓ - 3, ఏఈ ఆర్.డబ్ల్యూ.ఎస్ -1, టి టి డి ఈ. ఓ - 1, అగ్రికల్చర్ - 2, వాటర్ రిసోర్సెస్ - 1, ఎండోమెంట్ - 1, ఆధార్ -1, సోషల్ వెల్ఫేర్ - 1, టూరిజం -1, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ - 1, ఎస్ సి కార్పొరేషన్ -1, డ్వామా -1 వెరసి మొత్తం 201 వినతులు అందయని, అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా నాణ్యతగా, అర్థవంతంగా పరిష్కరించాలని వివిధ శాఖలకు సంబందించిన అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి ఆదేశించారు.

## ఇంటర్ మోడల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభించండి : ఎంపీ మద్దిల గురుమూర్తి డిమాండ్

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

ఇంటర్ మోడల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులు సత్వరమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి సోమవారం పార్లమెంటులో డిమాండ్ చేశారు. శ్రీవారి దర్శనార్థం కోసం ప్రపంచ నలుమూలల నుంచి ప్రతిరోజూ తిరుపతికి లక్షలాది మంది భక్తులు వస్తుంటారని సభ దృష్టికి తీసుకెళ్లారు. తిరుపతి ఆధ్యాత్మికంగానే కాకుండా విద్య, వైద్యానికి నిలయం ఉందని, వ్యాపార నిమిత్తం వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో వస్తుంటారటని, అధిక మొత్తంలో భక్తులు ప్రజలు రావడంతో తిరుపతి నగరం లో ప్రజలు తాకిడి అధికంగా ఉంటుందని తెలియజేశారు. ఈ నేపథ్యంలో అత్యంత రద్దీగా ఉండే తిరుపతి బస్ టెర్మినల్ ని నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ అత్యాధునిక ఇంటర్-మోడల్ బస్సు స్టేషన్ గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను ప్రారంభించిందన్నారు.

కొత్తగా నిర్మించబోయే ఈ బస్ టెర్మినల్ ముప్పై ఏండ్ల ప్రయాణికులు రద్దీ, ట్రాఫిక్ ఒత్తిడిని పరిష్కరించడం లక్ష్యంగా ఏర్పాటు కానుందని, ఈ కీలకమైన ప్రాజెక్ట్‌ను పనులను త్వరితగతిన మొదలుపెట్టి పూర్తి చేయడానికి గతంలో పలు ప్రతిపాదనలు ఇవ్వబడ్డాయని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఈ బస్ టెర్మినల్ నిర్మాణాలను ఈ.పి.సి మోడల్ లో చేయాలనీ ఎంపీ కోరారు. కావున, ఈ దీర్ఘకాల సమస్యను పరిగణలోకి తీసుకుని మోడల్ బస్ స్టేషన్‌ను




సత్వరమే ప్రారంభించి, పనులు పూర్తి చేసేలా సహాయాన్ని అందించాలని ఎంపీ గురుమూర్తి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# తల్లిపాలతో బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

తల్లిపాలతోనే బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, పుట్టిన వెంటనే ఇచ్చే పసుపు రంగు పాలలో బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని పెంచడమే కాకుండా, వారి మెదడు వికసించేందుకు ఎంతగానో తోడ్పడుతుందని రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి రవి ప్రభు, తెలిపారు. ఎస్ వి వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి చిన్న పిల్లల విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వార్షికోత్సవాల సందర్భంగా రుయా ఆసుపత్రిలో రుయా ఆసుపత్రి అదనపు వైద్య విద్య సంచాలకులు, సూపరిటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు ఆదేశాలతో చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ మనోహర్, ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన వెంటనే ఇచ్చే పసుపు రంగు పాలలో బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని పెంచడమే కాకుండా, వారి మెదడు వికసించేందుకు ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. చిన్న పిల్లల విభాగాధిపతి డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ బిడ్డ ఆరోగ్యానికి తల్లి పాలు ఎంతో శ్రేష్ఠ మని, పుట్టిన గంట లోపు బిడ్డకు తల్లి మురిపాలు పట్టిస్తే వ్యాధి నిరోధక శక్తి పెంపొందించడంతోపాటు అమృతంలా పని పనిచేస్తుందన్నారు. బాలింతలు తమ బిడ్డకు ఆరు నెలలు వరకు తల్లిపాలును కొనసాగించాలని తెలిపారు. డాక్టర్ అంజన్ కుమార్ చిన్నపిల్లల విభాగ ప్రొఫెసర్ మాట్లాడుతూ ఈ తల్లిపాలు వారోత్సవాల్లో ప్రతి ఒక్క తల్లికి ప్రజలకు అవగాహన ఎంతైనా అవసరమని, ఈ ర్యాలీతో ప్రతి తల్లి తనపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం అందించవచ్చునని తల్లి బిడ్డకు కలిగే ప్రయోజనాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల విభాగ ప్రొఫెసర్ డాక్టర్ కిరీటి, వైద్యాధికారులు, వైద్యులు, నర్సింగ్ కళాశాల సిబ్బంది, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు ఎస్.వి వైద్య కళాశాల పి.ఆర్ఓ. వీరకిరణ్ పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణతో మానవ మనుగడ సాధ్యం

### పరివర్తన్ ప్రభావ్‌లో వక్తలు ఉద్ఘాటన

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

పర్యావరణ పరిరక్షణ మానవ మనుగడ సాధ్యమని, మారుతున్న వాతావరణాన్ని మనమే మార్చుకోవాలని పలువురు వక్తలు ఉద్ఘటించారు. కరకంబాడి అమర రాజా విద్యాలయం ఆధ్వర్యంలో వాతావరణంలో జరిగే మార్పుల వలన భూగ్రహం మీద కలిగే దుష్ప్రభావాలు గురించి పరివర్తన్ ప్రభావ్ అనే పేరుతో సోమవారం ఆడిటోరియంలో ఇంటర్ స్కూల్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా నారాయణ కాలేజ్ కెమిస్ట్రీ ఉపాధ్యాయులు చిట్టిబాబు విచ్చేసి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణతోనే ప్రజల మనుగడ సాధ్యమని పేర్కొన్నారు. మారుతున్న వాతావరణాన్ని మనమే మార్చుకోవాలని, మన సౌకర్యాల కోసం ప్రకృతిని నాశనం చేయకూడదని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆకాంక్షించారు. అమర రాజా సంస్థల ఐటీ హెడ్ కె.కృష్ణ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రానున్న తరాలకు మనం మంచి వాతావరణం అందించాలని, ఇతరులకు ఇబ్బంది కలిగించే పనులు చేయరాదని తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ విద్యా భవన్, లిటిల్‌ఏంజెల్స్, బిజిఎస్ విజ్ఞతం, మంగళ్ విద్యాలయం, అమర రాజా విద్యాలయం దిగువమాఘం, వెరిటాస్ సైనిక్ స్కూల్ మొత్తం 11 పాఠశాలలకు చెందిన విద్యార్థులు మనం నివసించే భూమిని మనం ఎలా కాపాడుకోవాలి.. వాతావరణంలో ఎలాంటి మార్పులు జరుగుతున్నాయి అనే విషయాల గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ పోటీలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలిచిన విజేతలకు న్యాయ నిర్ణేతలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమర రాజా మొబిలిటీ సీనియర్ మేనేజర్ బాలసుబ్రమణ్యం, ప్రధానోపాధ్యాయురాలు గ్లోరీ దేవప్రియ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎస్వీయూలో ఆర్ట్స్ బ్లాక్ విసి తనిఖీ

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి :

శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం లోని ఆర్ట్స్ బ్లాక్ లో తరగతులను ఇంచార్జి ఉపకులపతి ఆచార్య అప్పారావు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు . అలాగే ఆర్ట్స్ బ్లాక్ లోని తెలుగు, సంస్కృతం, ఇంగ్లీషు తదితర శాఖలను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థుల గైర్హాజరుపై ఆచార్యులను వివరణ కోరారు. క్లాసులు, విద్యార్థుల హాజరుపై వి.సి. ఉదాసీనత వహించబోనని, విద్యార్థులను సంబంధిత సబ్జెక్టులో లోతైన అధ్యయనం చేయించి జ్ఞానం పెంపొందించే బాధ్యత అధ్యాపకులపై వుందని శాఖాధ్యక్షులకు తెలియజేశారు.



## 9 నుంచి వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

ఈనెల 9 నుంచి నారాయణవనం శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామివారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. ఆగస్టు 9వ తేదీ ఉదయం అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు ధ్వజారోహణం, రాత్రి 7.30 నుండి 10 గంటల వరకు చంద్రప్రభ వాహనంపై స్వామి భక్తులకు దర్శనమిస్తారు. బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజూ ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు స్నపనతిరుమంజనం, రాత్రి 7 నుండి 9.30 గంటల వరకు వాహనసేవలు జరుగుతాయి. ఇందులో భాగంగా ఆగస్టు 10వ తేదీ రాత్రి సింహవాహనం, ఆగస్టు 11న రాత్రి భూత వాహనం, ఆగస్టు 12న రాత్రి శేష వాహనం, ఆగస్టు 13న రాత్రి 7 గంటలకు అగ్నిగుండం ప్రవేశం అనంతరం పులి వాహనంపై స్వామివారు విహరిస్తారు. అదేవిధంగా ఆగస్టు 14న రాత్రి గజవాహనం, ఆగస్టు 15న మధ్యాహ్నం 3 గంటలకు రథోత్సవం, అనంతరం రాత్రి 7.30 నుండి 9 గంటల వరకు కల్యాణోత్సవం వైభవంగా నిర్వహిస్తారు. గృహస్తులు (ఇద్దరు) రూ.500/- చెల్లించి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, లడ్డూ, అప్పం ప్రసాదాలను బహుమానంగా అందజేస్తారు. ఆగస్టు 16న సాయంత్రం 5 గంటలకు వసంతోత్సవం, రాత్రి 7 గంటలకు అశ్వవాహనం, ఆగస్టు 17న ఉదయం 10 గంటలకు వీరఖడ్గస్నానం, మధ్యాహ్నం 3 గంటలకు పల్లకీ ఉత్సవం, రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సాయంత్రం హరికథలు, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## తల్లిపాలే బిడ్డకి శ్రేయస్కరం : డాక్టర్ వంశీ కృష్ణ

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

పుట్టిన పురిటి శిశువులకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని, తద్వారా శిశువుల ఎదుగుదలకు, ఆరోగ్యానికి దోహదపడుతుందని శిశు వైద్య నిపుణులు, అంకుర హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. సోమవారం రేణిగుంట రోడ్డులోని అంకుర హాస్పిటల్ లో ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా ఓపి క్లినిక్ ద్వారా గర్భిణీ తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాల ముఖ్యత్వం గురించి ప్రసూతిలో తల్లులందరికీ జన్మనిచ్చిన బిడ్డకు పుట్టిన వెంటనే పాలు ఇవ్వడం అందులోని ఔషధ గుణాలు గురించి తల్లులకు క్లుప్తంగా విశదీకరించినారు. తల్లిపాలను ఇచ్చే తల్లులకు కుటుంబ మద్దతు కీలక పాత్రను ఎత్తిచూపారు. ప్రసూతి గైనకాలజిస్ట్ డాక్టర్ రేష్మా రెడ్డి తల్లి బిడ్డ ఇద్దరికీ తల్లిపాలు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి చర్చించారు. సైశ్రీ రెడ్డి చనుబాలివ్వడం కన్సల్టెంట్, వివిధ తల్లిపాలను స్థానాలను ప్రదర్శించారు. పుట్టిన తరువాత మొదటి కొన్ని రోజులలో ఉత్పత్తి చేయబడిన కొలస్ట్రమ్ ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.

తల్లిపాలు ఇవ్వడం అనేది తల్లి తన బిడ్డకు ఇవ్వగల అత్యంత విలువైన బహుమతి, ఇది పిల్లల ఆరోగ్యం శ్రేయస్సులో కీలకమన్నారు. కన్నబిడ్డ పుట్టినప్పుడు నుంచి చనుపాలు ఇవ్వడం ఎంత ముఖ్యమో తల్లి ఆరోగ్యం కూడా అదేలాగా ముఖ్యమన్నారు.

## కాలువల్లో చెత్త వేయకుండా చూడండి : కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

మురుగు కాలువల్లో ఎక్కడా చెత్త వేయకుండా చూడాలని, అలాగే మురుగునీరు నిలవకుండా తగు చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశించారు. సోమవారం తెల్లవారుజాము నుండి నగరంలోని పలు ప్రాంతాల్లో డ్రెయినేజీ కాలువలను ఇంజినీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. నగరంలోని న్యూ మారుతీ నగర్, మూత్యాలరెడ్డి పల్లి పంచాయతీ కార్యాలయం, ఈ ఎస్ ఐ ఆసుపత్రి, స్విమ్స్ కూడలి వద్ద పునః ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్న అన్నా క్యాంటీన్లను పరిశీలించారు. పెండింగ్లో ఉన్న చిన్నచిన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే నగరంలో మరమ్మత్తులు పూర్తి చేసిన బోర్లను పరిశీలించి, ప్రజలకు నీటి కొరత రాకుండా నీరు పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే పలు చోట్ల ఉన్న పెద్ద, చిన్న డ్రెయినేజీ కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ



నగరంలోని చిన్న, పెద్ద మురుగు కాలువల్లో నిరంతరం చెత్త లేకుండా తొలగించాలని, మురుగునీరు నిలవకుండా సిల్ట్ తొలగించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే భావన నిర్మాణ వ్యర్థాలు నగరంలో ఎక్కడ వేయనివ్వకుండా చర్యలు తీసుకోవాలన్నారు. హెల్త్, టౌన్ ప్లానింగ్ అధికారులు సమన్వయం చేసుకుని నగరంలో వ్యర్థాలు చేపట్టాలన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డి.ఈ.లు విజయకుమార్ రెడ్డి, సంజయ్ కుమార్, నరేంద్ర, మహేష్, శ్రావణి, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, మేస్త్రీలు, సెక్రటరీ లు ఉన్నారు.

## ఆగస్టు 7న నగిరిలో ప్రత్యేక విద్యుత్ ఆదాలత్

సత్యవేడు,సూర్య వాస్తవం ప్రతినిధి.



విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 7వ తేదీన నగిరిలో ప్రత్యేక విద్యుత్ అదాలత్ జరుగుతుందని నాగలాపురం విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రనాయక్ పేర్కొన్నారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పుత్తూరు ఆపరేషన్ డివిజన్ పరిధికి సంబంధించి నగరి పీవీకే ఫంక్షన్ హాల్లో ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహించనున్నట్లు చెప్పారు.ఇందులో భాగంగానే ఆగస్టు ఏడో తేదీ బుధవారం ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ అదాలత్ జరుగుతుందన్నారు.ఈ నేపథ్యంలో చైర్ పర్సన్,రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయమూర్తి,ఆర్థిక సభ్యులు కె రామమోహన్ రావు,సాంకేతిక సభ్యులు ఎస్ఎల్ అంజనీకుమార్,స్వతంత్ర సభ్యులు ఈశ్వరమ్మ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు.ప్రధానంగా పుత్తూరు ఆపరేషన్ డివిజన్ పరిధిలోని పుత్తూరు,వడమాల పేట,రామచంద్రాపురం,నారాయణవనం,నగిరి, విజయపురం,నింద్ర,కార్వేటి నగరం,వెదురుకుప్పం, శ్రీరంగరాజాపురం, పిచ్చాటూరు, నాగలాపురం, సత్యవేడు,వరదయ్యపాలెం మండలాలకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులు వారి సమస్యలను వ్రాతపూర్వకంగా సమర్పించి ప్రత్యేక విద్యుత్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు.ఈ విద్యుత్ అదాలత్ కార్యక్రమానికి దక్షిణ ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థకు చెందిన అధికారులు,సిబ్బంది హాజరవుతారని ఆయన వివరించారు.అందువల్ల ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకొని వారి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

### నాగ చైతన్యను లైన్లో పెట్టిన

# మెగా డాటర్

విడాకులు తర్వాత మెగా డాటర్ నిహారిక కొంత గ్యాప్ తీసుకుని తిరిగి సినిమాల్లో నటిస్తున్నారు. తొలుత టీవీ షోల్లో హోస్ట్‌గా కనిపించిన నిహారిక తర్వాత వెండితెర మీద హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఒక మనస్సు, సూర్యకాంతం, హ్యాపీ వెడ్డింగ్ వంటి సినిమాల్లో నటించినప్పటికీ నిహారికకు తగిన గుర్తింపు రాలేదు. ఆమె కెరీర్‌లో ఇప్పటి వరకు ఒక్క హిట్ కూడా లేదు. దీంతో పెళ్లి పీటలెక్కింది. చైతన్యను ప్రేమించి పెళ్లి చేసుకుంది నిహారిక. అయితే మెగా డాటర్ భర్త చైతన్యతో కాపురాన్ని ఎక్కువ కాలం కొనసాగించలేకపోయింది. అతనితో విడాకులు తీసుకుని మెగా అభిమానులకు గట్టి షాకే ఇచ్చింది. విడాకులు అనంతరం నిహారిక తిరిగి సినిమాల్లో నటిస్తోంది. మంచు మనోజ్ పక్కన హీరోయిన్‌గా నటించేందుకు మెగా డాటర్ నిహారిక గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మనోజ్ నటించే "వాట్ ది ఫిష్" అనే సినిమాలో నిహారిక హీరోయిన్‌గా ఎంపికైంది. ఓ పక్క హీరోయిన్‌గా నటిస్తూనే కొన్ని షోలకు హోస్ట్‌గా వ్యవహరిస్తోంది. మరోవైపు నిర్మాతగా కూడా నిహారిక ఎంట్రీ ఇవ్వబోతోంది. నిహారిక సమర్పణలో పింక్ పిక్చర్స్ దామోదర్ బ్యానర్‌పై "కమిటీ కుర్రాళ్లు" పేరుతో ఓ సినిమాను తెరకెక్కిస్తున్నారు నిహారిక. ఇటీవలే సిద్దు జొన్నలగడ్డ చేతుల మీదుగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేయించారు. ఆగస్టు 9న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆగస్టు 5న మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్ హైదరబాద్‌లోని ఓ ప్రముఖ స్టార్ హోటల్‌లో జరపనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ఈవెంట్‌కు గెస్ట్‌గా నాగచైతన్య వస్తున్నాడని సమాచారం. మెగా హీరోలు అంతమంది ఉండగా ఈవెంట్‌కు అక్కినేని హీరో నాగచైతన్య ఆహ్వానించడంపై అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. అసలు నాగచైతన్యను నిహారిక ఎందుకు పిలిచింది అంటూ మెగా అభిమానులు షాక్ అవుతున్నారు. సినిమా ట్రైలర్‌ను సైతం మెగా హీరోలను కాదని సిద్దు జొన్నలగడ్డ చేత రిలీజ్ చేయించారు. దీంతో మెగా బ్రాండ్ నుంచి నిహారిక బయటపడాలనే ఇదింతా చేస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. మరోవైపు నిర్మాతగా మారిన నిహారిక తన తర్వాత సినిమాను నాగ చైతన్యతో ప్లాన్ చేసి ఉండవచ్చని , అందుకే అతన్ని గెస్ట్‌గా ఆహ్వానించి ఉండవచ్చనే మాటలు వినిపిస్తున్నాయి. మరి నిహారిక కోసం చైతన్య ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వస్తారో లేదో చూడాలి.



## 'కల్కి'లో కమల్‌హాసన్ పాత్రను వదులుకున్న హీరో?

పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా వచ్చిన తాజా చిత్రం కల్కి. బాక్సాఫీస్ దగ్గర సంచలన



విజయాన్ని నమోదు చేయడమే కాదు.. ఇటీవలకాలంలో రూ.వెయ్యి కోట్లు రాబట్టిన చిత్రంగా నిలిచింది. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొనే లాంటి భారీ తారాగణం ఈ చిత్రంలో నటించింది. వైజయంతీ మూవీస్ పతాకంపై అశ్వనీదత్ రూ.600 కోట్ల బడ్జెట్ తో నిర్మించారు. ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ పాత్రలు అందరినీ ఆకట్టుకున్నాయి. కమల్ పాత్ర నిడివి తక్కువే అయినప్పటికీ రెండో భాగంలో చాలా కీలకం కాబోతోంది. సైన్స్ ఫిక్షన్ కు పురాణాలను ముడిపెట్టిన దర్శకుడి ఆలోచన అందరికీ నచ్చింది. దీంతో రెండో భాగం ఎప్పుడు వస్తుందా? అని అందరూ ఎదురుచూస్తున్నారు. కమల్ హాసన్ తన విలనిజాన్ని ఎలా పండించాడు అనేది తెలుసుకోవాలంటే రెండో భాగం విడుదలయ్యేంతవరకు ఎదురుచూడాల్సిందే. ఈ సినిమాలో విలన్ పాత్ర కోసం దర్శకుడు నాగ్ అశ్విన్ ముందుగా కమల్ ను సంప్రదించగా తర్వాత చెబుతాను అన్నారుకానీ నటిస్తాను అని కచ్చితంగా చెప్పలేదు. దీంతో దర్శకుడు కమల్ నటించనంటే ఎవరిని తీసుకోవాలా అనే ఆలోచనలో పడ్డారు. చివరకు ఆయన మళయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ వైపు మొగ్గుచూపారు. కమల్ చేయనంటే ఆ పాత్రకు ఆయన బాగా న్యాయం చేస్తాడని భావించారు. అయితే ఈలోగానే కమల్ కబురు పంపారు. తాను ఈ సినిమాలో నటిస్తున్నట్లు చెప్పారు. ఈ సినిమాలో నటించినందుకు ఆయనకు భారీగా పారితోషికం ఇచ్చారు. ఒకరకంగా మోహన్ లాల్ చేసినా ఈ సినిమాకు బాగా కలిసివచ్చేదని, కమల్ నటిస్తానని చెప్పడంతో మోహన్ లాల్ కు మిస్సయిందంటున్నారు. రెండో భాగంలో పురాణ కథలతో కమల్ పాత్రను ముడిపెట్టాల్సి ఉంటుంది. ఈ రెండు అంశాలకు లింకు ఏమిటా అని ప్రేక్షకులు ఆలోచనలో పడ్డారు. మొదటిభాగం కన్నారెండో భాగం బాగా ఆడుతుందనే అంచనాలు కూడా ఉన్నాయి.

## డైలమాలో డబుల్ ఇస్మార్ట్ రిలీజ్

పూరి జగన్నాథ్ తాజా చిత్రం డబుల్ ఇస్మార్ట్. రామ్, కావ్య థాపర్ హీరో, హీరోయిన్లుగా నటించిన ఈ చిత్ర ట్రైలర్ లాంఛ్ కార్యక్రమం విశాఖలో ఘనంగా జరిగింది. విడుదలకు కేవలం కొన్ని రోజులు మాత్రమే సమయం ఉన్న ఈ చిత్రం నైజాం పంచాయితీ ఇంకా ఎటూ తేలలేదు. కారణం పూరి గత చిత్రం లైగర్. విజయ్ దేవర కొండా హీరోగా పూరి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ఇండస్ట్రీ డిజాస్టర్ లలో ఒకటిగా నిలిచింది. ఈ సినిమాను భారీ ధర వెచ్చించి నైజాం రైట్స్ కొనుగోలు చేసాడు వరంగల్ శ్రీను. లైగర్ ఫ్లాప్ తో డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు భారీగా నష్టపోయారు. తమకు నష్ట పరిహారం చెల్లించకుండా నైజాంలో డబుల్ ఇస్మార్ట్ విడుదలను నిలిపివేయాలని డిస్ట్రిబ్యూటర్లు మరియు ఎగ్జిబిటర్లు ఫిల్మ్ ఛాంబర్‌ను ఆశ్రయించారు. కొందరు ఈ విడుదలను బహిష్కరించాలని కూడా నిర్ణయించుకున్నారు. దీంతో డబుల్ ఇస్మార్ట్ రిలీజ్ డైలమాలో పడింది. ఇటీవల ఈ వివాదాన్ని పరిష్కరించడం కోసం భేటీల మీద భేటీలు జరిగాయి కానీ ఎటు తేలలేదు. ఫైనల్ గా ఈ వ్యవ్యరంలోకి నైజాం టాప్ డిస్ట్రిబ్యూటర్, ఫైనాన్షియర్ మరియు నిర్మాత ఏషియన్ సునీల్ రంగంలోకి దిగారు.



## ప్రభాస్‌తో పెళ్లి నిజమైతే బాగుండు అనుకున్నా

గత కొన్నేళ్లుగా పాన్ ఇండియా స్టార్ 'ప్రభాస్' పెళ్లి పెద్ద చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. పలువురు హీరోయిన్స్‌తో పెళ్లంటూ సోషల్ మీడియాలో న్యూస్ చక్కర్లు కొట్టాయి. ఈ జాబితాలో అనుష్క శెట్టి, కృతి సనన్ సహా పాయల్ రాజ్‌పుత్ కూడా ఉన్నారు. ప్రభాస్‌తో పాయల్ పెళ్లైందంటూ అప్పట్లో వార్తలు వచ్చాయి. ఈ రూమర్‌పై తాజాగా పాయల్ పాప స్పందించారు. ప్రభాస్‌తో పెళ్లైందంటూ వచ్చిన వార్త నిజమైతే బాగుండు అని సరదాగా అన్నారు. తాజాగా హైదరాబాద్‌లో ఫిలింఫేర్ అవార్డ్స్ సౌత్ 2024 వేడుకలు జరగగా.. అవార్డుల ప్రదానోత్సవంలో పాయల్ రాజ్‌పుత్ సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఇప్పటివరకూ మీ గురించి వచ్చిన ఫన్నీ రూమర్ ఏంటి?అనే ప్రశ్నకు పాయల్ బదులిచ్చారు. 'ప్రభాస్‌తో నా పెళ్లైందంటూ అప్పట్లో వార్తలు వచ్చాయి. వాటిని చూసి నేను బాగా నవ్వుకున్నా. ఆ వార్తలు నిజమైతే బాగుండు అని కూడా అనుకున్నా' అని సరదాగా అన్నారు. ప్రభాస్ అంటే తనకు ఎంతో ఇష్టమని పాయల్ పలు సందర్భాల్లో చెప్పారు. అవకాశం వస్తే ఆయనతో యాక్ట్ చేస్తానని కూడా చెప్పారు.'ఆర్‌ఎక్స్ 100' చిత్రంతో పాయల్ రాజ్‌పుత్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. తొలి చిత్రంతోనే తెలుగు యువత హృదయాలు దోచుకున్నారు. వెంకీమామ, ఆర్‌డీఎక్స్ లవ్, డిస్కో రాజా, జిన్నా, తీస్ మార్ ఖాన్, మాయాపేటిక, మంగళవారం వంటి చిత్రాల్లో నటించి మెప్పించారు. ఇటీవల రక్షణ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ సినిమాలో పాయల్ నటనకు మంచి మార్కులే పడ్డాయి. ప్రస్తుతం గోల్‌మాల్, ఏంజెల్, కిరాతక సినిమాల్లో నటిస్తున్నారు.



## గంభీర్ అనాలోచిత నిర్ణయాలే టీమిండియా కొంపముంచాయి!

శ్రీలంక పర్యటనలో టీమిండియాకు వరుసగా ఊహించని ఫలితాలు ఎదురయ్యాయి. అసాధారణ ప్రదర్శనతో టీ20 సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన టీమిండియా.. వన్డే సిరీస్‌లో మాత్రం తడబడుతోంది. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించలేకపోయింది. ఈ రెండు మ్యాచ్‌ల్లో మిడిలార్డర్ వైఫల్యమే టీమిండియా కొంపముంచింది. సునాయసంగా గెలవాల్సిన తొలి వన్డేను చేజేతులా టై చేసుకున్న భారత్.. రెండో వన్డేలో 32 పరుగుల తేడాతో చిత్తయ్యింది. రోహిత్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో తొలి వికెట్‌కు 97 పరుగులు చేసిన భారత్.. మరో 50 పరుగుల వ్యవధిలోనే 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. రోహిత్ శర్మ ఔటైన అనంతరం భారత ఇన్నింగ్స్ పేకమేడలా కుప్ప కూలింది. విరాట్ కోహ్లీ(14), శివమ్ దూబే(0), శ్రేయస్ అయ్యర్(7), కేఎల్ రాహుల్(0) దారుణంగా



విఫలమయ్యారు. స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్(44) ఒంటరి పోరాటం చేసినా అతనికి మరో ఎండ్‌లో సహకారం లభించలేదు. అయితే లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం గౌతమ్ గంభీర్ చేసిన ప్రయోగాలే టీమిండియా కొంపముంచాయి. నాలుగో స్థానంలో శ్రేయస్ అయ్యర్‌ను పంపించకుండా లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం గంభీర్.. శివమ్ దూబేను అప్‌ది ఆర్డర్ పంపించాడు. స్పిన్‌ను సమర్థవంతంగా ఆడగలడని బ్యాటింగ్ ఆర్డర్‌లో ప్రమోషన్ ఇస్తే.. సరైన ఫుట్‌వర్క్ లేక వికెట్ల ముందు దొరికిపోయాడు. డకౌట్‌గా పెవిలియన్ చేరి భారత బ్యాటర్లపై అనవసరం ఒత్తిడిని పెంచాడు. ఐదో స్థానంలో కేఎల్ రాహుల్‌ను పంపించకుండా గంభీర్.. లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం అక్షర్ పటేల్‌ను బరిలోకి దించగా.. మరో ఎండ్‌లో కోహ్లీ ఔటయ్యాడు. ఆరు, ఏడో స్థానాల్లో బరిలోకి దిగిన శ్రేయస్ అయ్యర్, రాహుల్ కూడా తీవ్రంగా నిరాశపరిచారు. లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం కాకుండా భారత బ్యాటర్లను వారి వారి స్థానాల్లో ఆడించి ఉంటే ఒత్తిడికి తగ్గట్లు బ్యాటింగ్ చేసేవారని, ఓ కీలక భాగస్వామ్యాన్ని అందించేవారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గంభీర్ చేసిన ప్రయోగాలే టీమిండియా ఓటమికి కారణమైందని నెటిజన్లు నెట్టింట విమర్శలు గుప్పిస్తున్నారు. మరో గ్రేగ్ చాపెల్‌లా టీమిండియాను గంభీర్ నాశనం చేస్తాడని హెచ్చరిస్తున్నారు.

## 'గోల్డ్' ఆశలు నీరజ్ చోప్రా పైనే!

పారిస్ ఒలింపిక్స్ 2024లో భారత్ ఇప్పటి వరకు మూడు పతకాలు మాత్రమే సాధించింది. షూటింగ్‌లోనే ఆ మూడు పతకాలు దక్కాయి. అయితే ఇప్పటి వరకు ఒక్క గోల్డ్ మెడల్ కూడా భారత్ ఖాతాలో చేరలేదు. దాంతో ఇప్పుడు అందరి ఆశలు టోక్యో ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత, జావెలిన్ త్రో స్టార్ నీరజ్ చోప్రాపైనే ఉన్నాయి. నీరజ్ ఈసారి కూడా గోల్డ్ మెడల్ తెస్తాడని భారత అభిమానులు ధీమాగా ఉన్నారు. ప్రస్తుతం దేశం మొత్తం నీరజ్ చోప్రా నామస్మరణతో ఊగిపోతోంది. పురుషుల జావెలిన్ త్రో క్వాలిఫికేషన్ ఈవెంట్ మంగళవారం ప్రారంభం కానుంది. జావెలిన్ త్రోలో అథ్లెట్లను రెండు గ్రూపులుగా విభజించారు. భారత్ నుంచి నీరజ్ చోప్రాతో పాటు 2022 ఆసియా క్రీడల రజత పతక విజేత కిషోర్ జెనా కూడా పోటీపడనున్నాడు. ఇద్దరు రెండు వేర్వేరు గ్రూపులలో ఉన్నారు. మధ్యాహ్నం 1.50, మధ్యాహ్నం 3.20కి జరిగే క్వాలిఫికేషన్ రౌండ్‌లలో మనోళ్లు బరిలోకి దిగనున్నారు. ఆగస్టు 6న జరిగే క్వాలిఫికేషన్ రౌండ్‌లో అర్హత సాధిస్తే.. ఆగస్టు 8న జరిగే ఫైనల్‌లో ఆడతారు. క్వాలిఫికేషన్ రౌండ్‌లలో స్టార్ అట్రాక్షన్‌గా నీరజ్ ఉన్నాడు. పారిస్ ఒలింపిక్స్ 2024లో నీరజ్ చోప్రా బంగారు పతకం సాధిస్తే.. చరిత్ర సృష్టిస్తాడు. భారత ఒలింపిక్ చరిత్రలో రెండు స్వర్ణ పతకాలు సాధించిన తొలి వ్యక్తిగత అథ్లెట్‌గా రికార్డుల్లో నిలుస్తాడు. ఒలింపిక్స్‌లో భారత్‌కు చెందిన ఏ అథ్లెట్ కూడా ఇప్పటి వరకు రెండుసార్లు బంగారు పతకం సాధించలేదు. జర్మనీకి చెందిన 19 ఏళ్ల మాక్స్ డెహ్నింగ్ నుంచి నీరజ్‌కు గట్టి పోటీ ఎదురుకానుంది. జర్మన్ వింటర్ త్రోయింగ్ ఛాంపియన్‌షిప్‌లో అతడు జావెలిన్‌ను ఏకంగా 90.20 మీటర్లు విసిరాడు.



## డీఆర్ఎస్ విషయంలో వాగ్వాదం

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, శ్రీలంక తాత్కలిక హెడ్ కోచ్ జయసూర్య మధ్య చిన్నపాటి వాగ్వాదం చోటు చేసుకుంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఆదివారం జరిగిన రెండో వన్డేలో శ్రీలంక 32 పరుగుల తేడాతో టీమిండియాను ఓడించింది ఈ గెలుపుతో ఈ సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 240 పరుగులు చేసింది. అవిష్కా ఫెర్నాండో(62 బంతుల్లో 5 ఫోర్లతో 40), కామిందు మెండీస్(44 బంతుల్లో 4 ఫోర్లతో 40) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్(3/30) మూడు వికెట్లు తీయగా.. కుల్దీప్ యాదవ్(2/33) రెండు వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ సిరాజ్, అక్షర్ పటేల్ చెరో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన భారత్ 42.2 ఓవర్లలో 208 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ రోహిత్ శర్మ(44 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 64) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. శుభ్‌మన్ గిల్(44 బంతుల్లో 3 ఫోర్లతో 35), అక్షర్ పటేల్(44 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 44)పర్వాలేదనిపించారు. శ్రీలంక బౌలర్లలో జెఫ్రీ వాండర్సే(6/33) ఆరు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించగా.. చరిత్ అసలంక(3/19) మూడు వికెట్లు పడగొట్టాడు. మ్యాచ్ అనంతరం ఇరు జట్ల ఆటగాళ్లు షేక్ హ్యాండ్ ఇచ్చుకునే క్రమంలో కోహ్లీతో జయసూర్య కాసేపు మాట్లాడాడు. ఈ ఇద్దరూ ఏ విషయంపై మాట్లాడుకున్నారనే విషయం క్లారిటీ లేనప్పటికీ.. డీఆర్ఎస్ గురించి మాట్లాడుకున్నారనే చర్చ జోరుగా సాగుతోంది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ డీఆర్ఎస్‌తో ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. అకిలా ధనుంజయ వేసిన 15వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ




ఓవర్‌లో కోహ్లీ వికెట్ల ముందు దొరికిపోగా.. అంపైర్ ఔటిచ్చాడు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేసిన కోహ్లీ సానుకూల ఫలితాన్ని అందుకున్నాడు. ప్యాడ్‌ను తాకే క్రమంలో బంతి బ్యాట్‌ను తాకినట్లు రీప్లేలో కనిపించింది. దాంతో టీవీ అంపైర్ నాటౌటిచ్చాడు. అయితే ఈ నిర్ణయంపై శ్రీలంక డ్రెస్సింగ్ రూమ్, ఆటగాళ్లు షాక్‌కు గురయ్యారు. బంతి కోహ్లీ బ్యాట్‌కు తాకలేదన్నట్లు సైగలు చేశారు. సనత్ జయసూర్య సైతం అంపైర్ల నిర్ణయాన్ని తప్పుబడుతూ ఆగ్రహం వ్యక్తం చేయడం కనిపించింది. మ్యాచ్ అనంతరం షేక్ హ్యాండ్ ఇచ్చే క్రమంలో కోహ్లీని ఆపిన జయసూర్య.. ఈ డీఆర్ఎస్ గురించి అడిగినట్లు వీడియోను చూస్తే అర్థమవుతోంది. జయసూర్య సందేహాలకు కోహ్లీ సమాధానం చెప్పుకోగా.. ఒకరి భుజాలను ఒకరు తట్టి ముందుకు సాగారు.

## ఒలింపిక్స్ లో పతకం గెలిచే వరకు రిటైర్మెంట్ తీసుకోను

పారిస్ ఒలింపిక్స్‌లో ఆకట్టుకోలేకపోయిన భారత మహిళా ఆర్చర్ దీపికా కుమారి భారీ ప్రకటన చేసింది.



వరుసగా నాలుగు ఒలింపిక్స్‌లో విఫలమైన దీపిక.. ఒలింపిక్స్‌లో పతకం సాధించే వరకు క్రీడలకు వీడ్కోలు చెప్పనని స్పష్టం చేసింది. 2028లో లాస్ ఏంజెల్స్‌లో జరిగే ఒలింపిక్స్‌లో పోడియంకు చేరుకోవడంలో విజయం సాధిస్తానని పలుసార్లు ప్రపంచకప్ విజేత, అనుభవజ్ఞుడైన ఆర్చర్ దీపిక అభిప్రాయపడింది. దీపికా వరుసగా నాల్గవ ఒలింపిక్స్‌లో పాల్గొంది.భారత్ అత్యంత అనుభవజ్ఞులైన ఆర్చర్‌లలో ఒకరైన దీపికా కుమారి, పారిస్‌లో తన వరుసగా నాల్గవ ఒలింపిక్స్‌లో ఆడటానికి ప్రవేశించింది. డిసెంబరు 2022లో తల్లి అయిన తర్వాత ఆమె గేమ్‌కి తిరిగి వచ్చింది. జాతీయ సెలక్షన్ ట్రయల్స్‌లో అగ్రస్థానంలో నిలిచిన తర్వాత ఏప్రిల్‌లో జరిగిన షాంఘై ప్రపంచ కప్‌లో ఆమె వ్యక్తిగత స్వర్ణ పతకాన్ని గెలుచుకుంది. అయితే పారిస్ ఒలింపిక్స్‌లో మాత్రం ఆకట్టుకోలేకపోయింది. మహిళల వ్యక్తిగత విభాగంలో దీపికను పోటీదారుగా పరిగణించారు. ఆమె శుభారంభం చేసి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. అయితే గత ఎనిమిది మ్యాచ్‌ల్లో ఆధిక్యం సాధించినా దీపిక ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. అదే సమయంలో మహిళల జోడీ దీపిక, భజన్ కౌర్, అంకితా భకత్ కూడా ఆకట్టుకోలేకపోయారు. భవిష్యత్తులో ఆటను కొనసాగిస్తానని దీపిక చెప్పింది. "కచ్చితంగా నేను భవిష్యత్తులో ఆటను కొనసాగిస్తాను. నేను ఒలింపిక్ పతకం గెలవాలనుకుంటున్నాను. నేను దానిని సాధించే వరకు నేను క్రీడను విడిచిపెట్టను. నేను కష్టపడి తిరిగి బలంగా వస్తాను. నేను మరింత బలంగా ప్రదర్శిస్తాను. వేగవంతమైన లక్ష్యం వంటి అనేక అంశాలు ఇందులో ఉన్నాయి. నేను దాని గురించి కొంచెం తెలుసుకోవాలి. దానికి అనుగుణంగా నన్ను నేను సిద్ధం చేసుకోవడం చాలా ముఖ్యం. ఒలింపిక్స్ నుంచి నేను చాలా

## భారత జట్టుకు ఒలింపిక్ కమిటీ షాక్..

### అమిత్ రోహిదాస్‌పై కమిటీ వేటు



పారిస్ ఒలింపిక్స్ 2024లో సెమీస్‌కు చేరిన ఆనందంలో ఉన్న భారత హాకీ జట్టుకు ఒలింపిక్ కమిటీ భారీ షాక్ ఇచ్చింది. కీలక ప్లేయర్ అమిత్ రోహిదాస్‌పై కమిటీ ఓ మ్యాచ్ వేటు వేసింది. దాంతో మంగళవారం జర్మనీతో జరిగే సెమీ ఫైనల్ మ్యాచ్‌కు అతడు దూరం అయ్యాడు. ఆదివారం జరిగిన క్వార్టర్స్‌లో ఉద్దేశపూర్వకంగానే బ్రిటన్ ఆటగాడికి స్టిక్ తగిలించాడని డిఫెండర్ రోహిదాస్‌పై ఓ మ్యాచ్ నిషేధం విధించింది. క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో గోల్ కోసం బ్రిటన్ ప్లేయర్ విల్ కాల్నాన్‌తో అమిత్ రోహిదాస్ పోటీ పడ్డాడు. ఈ క్రమంలో రోహిదాస్ హాకీ స్టిక్.. కల్నాన్ ముఖానికి తాకింది. ఆన్-ఫీల్డ్ రిఫరీ దీనిని తీవ్రమైన నేరంగా పరిగణించడంతో రోహిదాస్ ఎర్ర కార్డు అందుకుని బయటకు వెళ్లాల్సి వచ్చింది. భారత్ 10 మందితోనే బ్రిటన్‌ను ఎదుర్కొని అద్భుత విజయం సాధించింది.తాజాగా రోహిదాస్‌పై వేటు పడటంతో భారత హాకీ సంఘం తీవ్రంగా స్పందించింది. ఇలాంటి ఘటనలతో ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉందని పేర్కొంది. క్రీడ సమగ్రతను నిలబెట్టడానికి, భవిష్యత్‌లో జరగబోయే మ్యాచ్‌లనైనా సరిగ్గా జరిగేలా సమీక్షించాలని కోరింది.ఫుట్‌బాల్, హాకీలో నిబంధనలు వేరుగా ఉంటాయి. ఫుట్‌బాల్‌లో రెడ్ కార్డు అందుకున్న ఆటగాడు తర్వాతి మ్యాచ్ ఆడకుండా నిషేధం పడుతుంది. హాకీలో ముందుగా సాంకేతిక బృందానికి అంపైర్ సంఘటన గురించి నివేదిక అందిస్తాడు. వీడియోను పరిశీలించి.. ఆటగాడు ఉద్దేశపూర్వకంగా తప్పు చేశాడో లేదో అని సాంకేతిక బృందం పరిశీలిస్తుంది. ఆటగాడు ఉద్దేశపూర్వకంగానే ఫౌల్ చేశాడని భావిస్తే.. అతనిపై ఓ మ్యాచ్ నిషేధం పడుతుంది. ఇక సెమీస్‌లో భారత్, జర్మనీ మధ్య మంగళవారం రాత్రి 10.30 గంటలకు మ్యాచ్ ఆరంభం కానుంది.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).